నడి రోడ్లపై వ్యాపారస్తుల షాపుల బోర్డ్ లు ప్రమాదం అంచున మద్దిరాల చౌరస్తా
➤ మిగతా 4వ పేజిలో..

నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

11న ఢిల్లీలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి
➤ మిగతా 2వ పేజిలో..

సూర్యాపేట | బుధవారం | 11-09-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 198 | పేజీలు: 4 | వెల: రూ.1/-



# 13న ఎర్త్ టు స్పేస్ కాల్

**మాట్లాడనున్న సునీతా విలియమ్స్**

వాషింగ్టన్,సెప్టెంబర్10(( నిజం చెపుతాం

బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌక భూమిని చేరిన అనంతరం నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్ , బుచ్ విల్‌మోర్ మొదటిసారిగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారు. కాగా స్టార్‌లైనర్ స్పేస్‌క్రాఫ్ట్‌లో సమస్య తలెత్తడంతో వారు అంతరిక్షంలో చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 13న ఎర్త్ టు స్పేస్ కాల్‌లో సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ మాట్లాడనున్నట్లు నాసా వర్గాలు వెల్లడించాయి. వారు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచే ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని, ఇందు కోసం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో న్యూస్ కాన్ఫరెన్స్ ఏర్పాటుచేశారని పేర్కొన్నారు. ఈ మిషన్‌లో భాగంగా వారు ఎదుర్కొన్న సవాళ్లు, అనుభవాలను వ్యోమగాములు ప్రజలతో పంచుకుంటారని నాసా అధికారులు తెలిపారు. ఐఎస్‌ఎస్‌లో ఉన్న ప్రయోగశాలలో వారు చేస్తున్న శాస్త్రీయ పరిశోధనల గురించి వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బోయింగ్ క్రూ ఫ్లైట్ టెస్ట్‌లో భాగంగా నాసా ఈ ఏడాది జూన్‌లో ఈ ప్రయోగాత్మక పరీక్ష చేపట్టింది. 10 రోజుల మిషన్‌లో భాగంగా భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్‌మోర్ ఈ స్టార్‌లైనర్ వ్యోమనౌకలో జూన్ 5వ తేదీన అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న సంగతి తెలిసిందే. జూన్ 14న వీరిద్దరూ భూమికి తిరుగు పయనం కావాల్సిఉండగా.. స్టార్‌లైనర్ వ్యోమనౌకలోని థ్రస్టర్లలో లోపాలు తలెత్తటంతో పాటు హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. దీనిని సరిచేసే క్రమంలోనే వ్యోమగాముల తిరుగు ప్రయాణం ఆలస్యమవుతూ వచ్చింది. సాంకేతిక సమస్యను పరిష్కరించిన బోయింగ్.. వ్యోమగాములను తిరిగి భూమిపైకి తీసుకొచ్చేందుకు స్టార్‌లైనర్ సురక్షితమే అని చెప్పింది. కానీ, నాసా అందుకు అంగీకరించలేదు. దీంతో స్టార్‌లైనర్ న్యూ మెక్సికోలోని వైట్ శాండ్స్ స్పేస్ హార్బర్‌లో సురక్షితంగా కిందకు దిగింది.

# దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్




- ఫ్యూచర్ స్టేట్‌గా అభివృద్ధి చేస్తున్నాం
- వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం
- దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక భూమిక
- రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలి
- రాష్ట్రాల పన్నుల వాటాను 41 నుంచి 50శాతానికి పెంచాలి
- 16వ ఆర్థిక సంఘం భేటీలో సీఎం రేవంత్ సూచన

హైదరాబాద్,సెప్టెంబర్10( నిజం చెపుతాం

దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్‌అని.. మా రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని పేర్కొన్నారు. మన దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ... ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. భారీ రుణ భారం తెలంగాణకు సవాల్‌గా మారిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుందన్నారు. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్-బడ్జెట్ రుణాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పదేళ్లలో మౌలిక ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకుందని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు మాకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రుణాన్ని రీ స్టక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని.. లేదా మాకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలని రేవంత్ పేర్కొన్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41 శాతం నుంచి 50శాతానికి పెంచాలన్నారు. అన్ని రాష్ట్రాల తరపున ఈ డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నామన్నారు. ఈ డిమాండ్ ను మీరు నెరవేర్చితే.. దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఎంచుకున్న లక్ష్య సాధనకు తాము సంపూర్ణంగా సహకరిస్తామన్నారు. తెలంగాణను తాము ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని రేవంత్ అన్నారు. తెలంగాణకు తగినంత సహాయం అందించాలని.. దేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మా వంతు బాధ్యతను నేరవేరుస్తామన్నారు. ఫిస్కల్ ఫెడరలిజాన్ని బలోపేతం చేయడంలో మీ మద్దతు కోరుతున్నామని తెలిపారు. తెలంగాణ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు మీ సిఫారసులు ఉపయోగపడతాయని మేం నమ్ముతున్నామని రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి సహాయం అందించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 16వ ఆర్థిక సంఘాన్ని కోరారు. నేడు ప్రజా భవన్‌లో నిర్వహిస్తున్న 16వ ఫైనాన్స్ కమిషన్ సమావేశంలో భట్టి మాట్లాడుతూ.. పన్నుల నుంచి తెలంగాణకు వచ్చే ఆదాయం వాటాను 41శాతం నుంచి 50శాతానికి పెంచాలని కోరారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని.. ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయన్నారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ కఠినమైన నిబంధనలు విధిస్తున్నారన్నారు. ఫలితంగా కేంద్ర ప్రాయోజిక పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలు కనుగుణంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని అందించాలని భట్టి కోరారు. తెలంగాణ రాష్ట్రం కీలక దశలో ఉన్నదని... వేగంగా అడుగులు వేస్తోందన్నారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 6.85 లక్షల కోట్లకు పైగా రుణపాఠంతో సతమతం అవుతున్నదన్నారు. సెస్‌లు, సర్ చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలన్నారు. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉన్నదని పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేయడం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అంతరాలను పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. ఇది తెలంగాణ డిమాండ్ కాదని.. అన్ని రాష్ట్రాలకు సంబంధించినదని పేర్కొన్నారు.

# నిబంధనల మేరకే గాంధీ నియామకం

- స్పీకర్ నిర్ణయాన్ని తప్పు పట్టలేం
- బిఆర్‌ఎస్ నేతల్లో విభేదాలకు తాము స్పందించం
- శాసనసభా వ్యవహారాశాఖ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,సెప్టెంబర్10( నిజం చెపుతాం

పీఏసీ చైర్మన్‌గా అరికపూడి గాంధీ నియామకాన్ని శాసనసభా వ్యవహారాశాఖ మంత్రి శ్రీధర్ బాబు సమర్థించారు. శాసనసభ నియమాల ప్రకారమే పీఏసీ చైర్మన్‌ను స్పీకర్ నియమించారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సీఎల్పీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నేను భారాస ఎమ్మెల్యేను అని పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ చెప్పారు. భారాస నేతలతో పీఏసీ చైర్మన్‌కు అభిప్రాయభేదాలు ఉంటే మాకేం సంబంధం?. ప్రభుత్వాన్ని నడపాలని ప్రజలు మాకు తీర్పు ఇచ్చారని అన్నారు. ఫలితాల తర్వాత కూడా ఏదో జరుగుతుందని భారాస నేతలు కొన్ని రోజులు తిరిగారు. అంత తిరిగిన తర్వాత కూడా ప్రజలు మరోసారి తీర్పు ఇచ్చారు. భారాస వైఖరి మారలేదని చెప్పి.. లోక్‌సభ ఎన్నికల్లో జీరో తీర్పు ఇచ్చారు. జీరో ఎంపీ సీట్లు ఇచ్చినా కూడా ఆ పార్టీ వైఖరి మారలేదు. రాజ్యాంగ స్ఫూర్తి గురించి మాట్లాడే నైతిక హక్కు భారాసకు లేదు. ఇప్పటికైనా భారాస నేతలు వ్యవస్థలను గౌరవించాలని శ్రీధర్‌బాబు సూచించారు. ప్రతిపక్ష నాయకుడిని పీఏసీ చైర్మన్‌గా నియమించినట్లు అర్థం చేసుకుంటున్నామన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో, రూల్ బుక్ ప్రకారమే స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని భావిస్తున్నామన్నారు. స్పీకర్ నిర్ణయంలో తాము జోక్యం చేసుకోమన్నారు. స్పీకర్ విషయంలో కూడా అడ్డగోలుగా మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం కూల్చేసిందని వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం పీఏసీ చైర్మన్‌గా ఎవరిని నియమించిందో అందరికీ తెలుసన్నారు. తాను బీఆర్‌ఎస్ పార్టీ సభ్యుడిని అని గాంధీ చెప్పుకున్నారని.. తాను బీఆర్‌ఎస్ నాయకుడిని అని గాంధీ చెప్తుంటే కాదని బీఆర్‌ఎస్ నాయకులు చెబుతున్నారన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేం

**వర్ధంతి సందర్భంగా కెసిఆర్ నివాళి**

హైదరాబాద్,సెప్టెంబర్10( నిజం చెపుతాం

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె పోరాట స్ఫూర్తిని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన ఉద్యమంలో వారి పోరాట స్ఫూర్తి ఇమిడివున్నదని తెలిపారు. ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా ఆదర్శమని కేసీఆర్ చెప్పారు.

# రుణాలను రీ-స్ట్రక్చరింగ్ చేయాలి

- పన్నుల వాటాను 41 50 శాతానికి పెంచాలి
- గత ప్రభుత్వం అప్పులతో వడ్డీల భారం
- ఆర్థిక సంఘానికి నివేదించినట్లు భట్టి వెల్లడి




హైదరాబాద్,సెప్టెంబర్10( నిజం చెపుతాం

రాష్ట్రానికి భారంగా మారిన రుణాలను రీ-స్ట్రక్చరింగ్ చేయాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంఘానికి చేసిన విజ్ఞప్తులను ఆయన వెల్లడించారు. కేంద్ర పన్నుల నుంచి రాష్ట్రాలకు వచ్చే ఆదాయం వాటాను 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని విన్నవించినట్లు తెలిపారు. కేంద్ర పథకాలను వినియోగించు కోవాలంటే.. కఠినమైన నిబంధనలు విధిస్తున్నారని, ఫలితంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని భట్టి పేర్కొన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలకు అనుగుణంగా కేంద్ర ప్రాయోజిత పథకాలు వినియోగించు కునేలా స్వయం ప్రతిపత్తి కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ ఆర్థిక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వెంటనే సహాయం అందజేయాలని మల్లు భట్టి విక్రమార్క కోరారు. పన్నుల నుంచి రాష్ట్రానికి వచ్చే ఆదాయం వాటాను 41 శాతానికి నుంచి 50 శాతానికి కేంద్రం పెంచాలని అడిగారు. ప్రజా భవన్‌లో 16వ ఆర్థిక సంఘం సమావేశం మంగళవారం జరిగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల జీతాలకంటే మిత్తీలకే ఎక్కువ వెచ్చించాల్సి వస్తోందన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయని వివరించారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ రాష్ట్రాలకు కఠినమైన నిబంధనలు విధిస్తున్నారని అన్నారు. ఫలితంగా కేంద్ర ప్రయోజిత పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రాలు తమ అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని కేంద్ర ప్రభుత్వం అందించాలని మంత్రి మల్లు భట్టి విక్రమార్క కోరారు. తెలంగాణ

# భద్రాచలం వద్ద మళ్లీ పెరిగిన వరద

**మొదటి ప్రమాద హెచ్చరిక జారీ**

భద్రాచలం,సెప్టెంబర్10(( నిజం చెపుతాం



భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం మళ్లీ పెరుగుతున్నది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఎగువన నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. దీంతో సోమవారం నుంచి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతూ వస్తున్నది. మంగళవారం ఉదయం 45 అడుగులు దాటింది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీచేశారు. ప్రస్తుతం భద్రాచలం వద్ద 9 లక్షల 46 వేల 412 క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదలవుతోంది. వరద మరింత పెరిగే అవకాశం ఉండడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీచేశారు. కాగా, భారీ వర్షాలతో ప్రాజెక్టులన్నీ నిండుకుండలుగా మారాయి. దీంతో అధికారులు గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో గోదావరి వరద అంతకంతకూ పెరుగుతున్నది. ఇంద్రావతి, ప్రాణహిత నదుల నుంచి గోదావరిలోకి లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నది. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్? నుంచి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతున్నది. సోమవారం నుంచి లక్షన్నర క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న గోదావరిలోకి అధికారులు విడుదల చేస్తున్నారు. కాగా, గోదావరి ప్రవాహం 48 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరికను జారీచేయనున్నారు.

## దివ్యాంగులకు ఎన్నో సంక్షేమ పథకాలు



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 10,(నిజంచెపుతాం):సంస్థాన నారాయణపురం దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదని

జాతీయ మేధో దివ్యాంగ వక్తుల సాధికారిక సంస్థ రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ జి శ్రీనివాసులు తెలిపారు.ఆ సంస్థ ద్వారా సంస్థాన్ నారాయణపురం,పుట్టపాక గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన దివ్యాంగుల గుర్తింపు శిబిరంలో ఆయన ప్రసంగించారు.దివ్యాంగులను గుర్తించడం తద్వారా వారికి కావలసినటువంటి అవకాశాలు భారత ప్రభుత్వం ద్వారా వారికి రూపొందించడం కోసం ఈ రోజు స్క్రీనింగ్ అండ్ ఐడెంటిఫికేషన్ క్యాంప్ నిర్వహించినట్టు తెలిపారు.ఈ క్యాంపులో జాతీయ మేధో దివ్యాంగ సాధికార సంస్థ నిపుణులు బృందాలుగా ఏర్పడి వికలాంగులను గుర్తించి వాళ్లకు కావాల్సినటువంటి ఎడ్యుకేషన్ మెటీరియల్స్,యూడిఐడి కార్డు,హెల్త్ ఇన్సూరెన్స్, గురించి ఆ లింకో సంస్థలు ఇచ్చేటువంటి కృత్రిమ పరికరాలు పొందడానికి అర్హతలు వివరించారు.సంస్థ ద్వారా క్యాంప్లిస్ కాంటాక్ట్ చేశారు.నేషనల్ పండు ద్వారా ఆర్ట్స్,మ్యూజిక్,డాన్స్ ఈవెంట్స్ లో పాల్గొనేందుకు, బస్సు,ట్రైన్,ఫ్లైట్లలో వీరు ఎక్కడి నుంచి ఎక్కడికైనా దేశంలో ప్రయాణించడానికి, డిఫరెంట్ గేమ్స్ లో పార్టిసిపేట్ చేయడానికి,జాబ్స్ లో పార్టిసిపేట్ చేయడానికి ట్రావెల్ రాయితీ పొందడానికి కూడా యుడిఐడి కార్డు ఉపయోగపడుతుందని తెలిపారు.ప్రతి ఒక్క వికలాంగుడికి యు డి ఐ డి కార్డు యొక్క ఆవశ్యకత అనేది చెప్పడం జరిగింది.

## అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ డిమాండ్

ఆలేరు సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం)

అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులను హమాలి మోటార్ రంగంలో పనిచేస్తున్న కార్మిక సమస్యలు పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక న్యూ డెమోక్రసీ కార్యాలయంలో ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సమావేశం గడ్డం నాగరాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కిమ్ వర్కర్ లకు కనీస వేతనం 26వేల రూపాయలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.దేశభక్తి పేరుతో ప్రభుత్వం ప్రభుత్వంగా సంస్థలను ఆస్తులను కార్పోరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కట్టబెడుతుందని విమర్శించారు వేలం పాటలు పెట్టి ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తున్నారు.మోటార్ హమాలి తదితర రంగాలకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రమాద నష్టపరిహారం 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీడీ కార్మికుల కనీస వేతన జీవో ఫైనల్ చేయాలని నెలకు 4000 పెన్షన్ అమలు చేయాలని కేజీబీవీ మోడల్ స్కూల్స్ లో పనిచేస్తున్న కార్మికులకు పెన్షన్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు.నాలుగు లేబర్ కోడులను మూడు నేర చట్టాలను సవరణల రద్దు చేయాలని సెప్టెంబర్ 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ సంధర్భంగా సెప్టెంబర్ 30న జరిగే ధర్నాను కార్మికులు జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు,ప్రధాన కార్యదర్శి ధారాభాస్కర్,సహాయ కార్యదర్శి పంజాల మురళి,ఉపాధ్యక్షులు కల్లెపు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఘన నివాళి



మిర్యాలగూడ సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం న్యూస్)

భారతీయ స్వాతంత్ర్య సమర యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆమెకు ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సాదినేని శ్రీనివాసరావు, రేపాల పురుషోత్తం రెడ్డి, కొండేటి సరిత, చిలుకూరి శ్యామ్, శ్రీనివాస్ రెడ్డి, శివ, వీటి శంకర్, భరత్, శ్రీకాంత్ రెడ్డి, కొండేటి శేఖర్, గజ్జల వెంకటేష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా, లిరేపాల పురుషోత్తం రెడ్డిలి మాట్లాడుతూ, "చాకలి ఐలమ్మ భరతమాతను పరాయిభాష నుండి విముక్తం చేయడానికి ముందుండి పోరాడిన వీర వనిత. ఆమె ధైర్యసాహసాలు, ఉద్యమాల్లో చేసిన సాహసాలు నేటికీ మనకు స్ఫూర్తి ప్రసాదిస్తాయి. శామీర్‌పేట్ ప్రాంతంలో భూమి కోసం జరిగిన పోరాటంలో ఆమె బలంగా నిలిచి, సామాజిక అన్యాయాన్ని ఎదిరించి అణగారిన వర్గాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం ఎంతో గొప్ప విషయం," అని పేర్కొన్నారు.

చాకలి ఐలమ్మ కేవలం ఒక వ్యక్తి కాదు, అన్యాయాలను ఎదుర్కొనే శక్తి, నిరాశ్రయులకు ఆదర్శం. స్వాతంత్ర్య పోరాటంలో ఆమె పాత్ర అత్యంత కీలకం. నేటి యువత చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని, ఆమె పోరాట భావాలను నేటి సామాజిక సమస్యలను పరిష్కరించడంలో ఉపయోగించుకోవాలని రేపాల పురుషోత్తం రెడ్డి పిలుపునిచ్చారు.ఆమె జీవితం మనకు చూపిన మార్గం - ధైర్యం, సహనం, సంకల్పంతో ఏదైనా సాధించవచ్చని స్పష్టం చేస్తుంది.

## రాజపేటలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



వచ్చే ఏడాది లోపు చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటు.. సట్టు తిరుమలేష్

రాజాపేట, సెప్టెంబర్ 10(నిజంచెపుతాం) వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని రాజపేటలో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో గాంధీ చౌరస్తా వద్ద రజక సంఘం రాష్ట్ర కన్వీనర్ సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తికోసం నిజాం కి వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్,హెడ్ కానిస్టేబుల్ కొండ యాదగిరి గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నెమిల మహేందర్ గౌడ్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాడిశెట్టి సత్యనారాయణ, జర్నలిస్ట్ ల ఫోరం అధ్యక్షుడు ఉప్పల రమేష్,నమిల కేదారి,కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఐరేని నవీన్ కుమార్, దాచేపల్లి శ్రీనివాస్, బీఆరెస్ రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం,సట్టు సిద్ధులు,సంగెం మధుసూదన్,సంగెం వేణు,సంగెం ఆంజనేయులు,సంగెం కుమార్,వరిమడ్ల కనకయ్య,కనకరాజు,సట్టు రవీందర్, పరశు రామ్,కాసోజు సంపత్ కుమార్, రాజయ్య, సట్టు శ్రీను,పులంగారి శేషాద్రి, పులంగారీ కిరణ్, వరిమడ్ల రాజయ్య,తదితరులు పాల్గొన్నారు. వచ్చే ఏడాదిలోగా చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటు చేయాలని సట్టు తిరుమలేష్ నిర్ణయించగా అన్ని కులాల వారు అన్ని పార్టీల వారు సహకరించనున్నట్లు తెలపడంతో ఆయన కృతజ్ఞతలు చెప్పారు.చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు సహకరించనున్నట్లు దాత మాడిశెట్టి సత్యనారాయణ ప్రకటించగా పాల్గొన్నవారు అభినందించారు.

## మిర్యాలగూడలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం




మిర్యాలగూడ సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ: మిర్యాలగూడ సిపిఐ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం సిపిఐ పార్టీ నాయకుడు ధీరావత్ లింగ నాయక్ గారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణలో సాగిన సాయుధ పోరాటం దేశ చరిత్రలో కీలకమని ఆయన అన్నారు. ఈ పోరాటం సందర్భంగా ప్రజలు మొత్తం నైజాం హకూమతుకు వ్యతిరేకంగా కలిసివచ్చి, సమైక్యంగా సాయుధ పోరాటం నిర్వహించారని ఆయన గుర్తు చేశారు.ఇక ప్రస్తుతం, బీజేపీ పార్టీ హిందూ-ముస్లిం సమస్యలను తెరపైకి తీసుకురావడం విచారకరమని, తెలంగాణ సాయుధ పోరాటం గర్వపడదగ్గ చరిత్రను అనుసరించాలని బంటు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. "సిపిఐ పార్టీకి భూస్వాముల భూములను పేదలకు పంచడంలో గౌరవప్రదమైన చరిత్ర ఉంది. నాటి నైజాం తొత్తులు, నేటి బీజేపీ ముసుగులో మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయి" అని ఆయన అన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు సెప్టెంబర్ 11 నుండి 17 వరకులి

మరియు సెప్టెంబర్ 11 నుండి 17వ తేదీ వరకు నల్లగొండ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు జరగనున్నట్లు ప్రకటించారు. ఈ ఉత్సవాలకు ప్రారంభోత్సవం చిట్యాల మండలం, గుండ్రంపల్లిలో సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరగనుంది. అదేవిధంగా, 13వ తేదీ మిర్యాలగూడ మండలం యాద్గారి పెల్లి గ్రామంలో దేవరకొండ రాములు స్తూపం దగ్గర సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం గారు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ వారోత్సవాలను విజయవంతం చేయాలనే నిమిత్తం సిపిఐ కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

సభలో పాల్గొన్న ప్రముఖులు

ఈ సమావేశంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి అంజనపల్లి రామలింగం, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల ఎంకన్న, మహిళా సమైక్య నాయకురాలు దాసర్ల దుర్గమ్మ, ఎస్కే షమీం, లింగంపల్లి సైదమ్మ, రైతు సంఘం నాయకులు గువ్వల వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చింతమల రాములు, ఏఐటీయూసీ నాయకులు ఎస్‌కే రహీం, డి. నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## డప్పులు పంపిణీ చేసిన ఉట్కూరి అశోక్ గౌడ్

రాజపేట,సెప్టెంబర్10(నిజంచెపుతాం)

రాజపేట మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్ సోమవారం రాత్రిగణనాధునికి ప్రత్యేక పూజలునిర్వహించి.అనంతరం కళాకారులకు డప్పులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాకారులు అశోక్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోదాచేపల్లిశ్రీనివాస్,కులపెద్దమనిషిరంగల్లశ్రీనివాస్,ప్రభాకర్,రాజనర్స్,కోయఉపేందర్,బాబు,ఎర్రబాబు,కోయకనుకెయ్య,సగ్గుఆంజనేయులు,గణేష్,కోయమధు, ఎద్దోళ్లరవి,సిరిపంగా కుమార్ ,కరుణాకర్,జహంగ్, కిరణ్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నేతన్నలకు 30 ముప్పై కోట్ల రూపాయలు రుణమాఫీ

సీఎం రేవంత్ రెడ్డి,కి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,కి ధన్యవాదాలు

పద్మశాలి యువజన నాయకులు సింగం కృష్ణ

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 10, (నిజంచెపుతాం):తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం నేతన్నలకు 30 కోట్ల రుణమాఫీ,చేనేతకు చేయుత, ప్రకటించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,కి ధన్యవాదాలు పద్మశాలి యువజన నాయకులు సింగం కృష్ణ.తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నేతనలకు మహర్దశ,చేనేత కార్మికుల ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కొరకై వివిధ పథకాలు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం.ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మోకు దెబ్బ కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు ఎస్సై సన్మానం

ఆలేరు సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం)

సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నూతనంగా ఎస్సై గా రజనీకర్ బాధ్యతలు స్వీకరించిన సంధర్భంగా వారిని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమం లో జిల్లా మోకు దెబ్బ అధ్యక్షుడు దూడల రమేష్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్,మోకు దెబ్బ మండల అధ్యక్షుడు పోతుగంటి సంపత్ కుమార్ గౌడ్,నాయకులు నమిలే రాజయ్య గౌడ్,దూడల సాగర్ గౌడ్, కొంతం సిద్ధార్థ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గ పల్లెల్లో ఫలిస్తున్న వ్యూహం

బెల్ట్ షాపులను మూసివేస్తున్నామని స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న నిర్వాహకులు

స్వచ్ఛందంగా మూసివేస్తున్న నిర్వాహకులను అభినందించి సన్మానించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు

హర్షతిరేకాలు వ్యక్తం చేస్తున్న మహిళలు

పల్లెల్లో సామాజిక రుగ్మతలు రూపుమాపే ఆరోగ్య వాతావరణం వైపు అడుగులు

మునుగోడు సెప్టెంబర్ 09 (నిజం చెబుతాం): మునుగోడు నియోజకవర్గంలో మార్పు మొదలైంది.. క్రమక్రమంగా బెల్ట్ షాపులను తామే మూసివేస్తామంటూ ముందుకు వస్తున్నారు నిర్వాహకులు.. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన నాటినుండి గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించవద్దని పెద్ద ఉద్యమాన్నే చేపట్టారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గ్రామాల్లోని ప్రతి బూత్ లో మహిళలు పురుషులతో కలిసి బెల్ట్ షాపుల నిర్మూలన కమిటీలు వేసారు. ఆ కమిటీల ద్వారా గ్రామాలలో బెల్ట్ షాపుల ద్వారా విచ్చలవిడి మద్యం అమ్మకాన్ని అరికట్టాలని నిర్దేశించారు. శాసనసభ్యుడు ఆదేశాల మేరకు బెల్ట్ షాపు నిర్మూలన కమిటీలు గ్రామాలలో మద్యం అమ్మకాన్ని అరికడుతున్నారు. మునుగోడు నియోజకవర్గంలో ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించడానికి, సమాజ శ్రేయస్సు కోసం రాజగోపాల్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం ఫలితాలను ఇస్తుంది. రాజ్ గోపాల్ రెడ్డి మాటలను ప్రజలు అర్థం చేసుకోవడం మొదలుపెట్టారు. బెల్ట్ షాపులు నిర్వహించే నిర్వాహకులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బెల్ట్ షాపులను మూసివేస్తున్నారు. మునుగోడు మండలం ఊకొండి గ్రామానికి చెందిన బోయినపల్లి శంకరయ్య, బోయినపల్లి వెంకన్నలు దశాబ్ద కాలం నుండి గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్నారు. గౌరవ శాసన సభ్యుడు మునుగోడు ప్రజల కోసం చేస్తున్న ఈ మంచి కార్యానికి తమ మద్దతు ఇస్తూ బెల్ట్ షాపులను స్వచ్ఛందంగా మూసేశారు. బెల్ట్ షాపులో స్వచ్ఛందంగా మూసివేసిన శంకరయ్య, వెంకన్నలను అభినందించి సన్మానించారు గౌరవ ఎమ్మెల్యే ఇంత మంచి నిర్ణయం తీసుకున్న శంకరయ్య వెంకన్న లకు అన్ని రకాలుగా నా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం అమ్మడం వల్ల, ఎక్కడపడితే అక్కడ మద్యం దొరకడం వల్ల గ్రామస్తులు మద్యానికి బానిసలవుతూ అనారోగ్య పాలవుతూ ఆర్థికంగా చితికి పోతున్న సంఘటనల ఆవేదన నుండి మద్యం అమ్మకాలను తగ్గించాలని ఆలోచన పుట్టిందని తెలిపారు. గత పది సంవత్సరాలలో గ్రామాలలో తాగి చనిపోయిన వాళ్ళ సంఖ్య చూస్తే భాదేస్తుందని చిన్న వయసులోనే భర్తలను కోల్పోయి కుటుంబ భారాన్ని మోయలేక చాలామంది ఆడపడుచులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన ఆలోచన మొత్తం మునుగోడు అభివృద్ధితోపాటు తాగుడు అనే సామాజిక మహమ్మారిని తగ్గించాలనేదే తన ప్రయత్నమని... ఈ ప్రయత్నంలో నాపై వ్యతిరేకత వచ్చినా కూడా వెనక్కి తగ్గనని తేల్చి చెప్పారు. నియోజకవర్గంలోని 159 గ్రామాలలో ప్రతి బూతులో బెల్ట్ షాపుల నిర్మూలన కమిటీలు ఇప్పటికే పూర్తయ్యాయని. ఇవే కమిటీల ద్వారా గ్రామాల అభివృద్ధి చేపడతామని తెలిపారు. ఊకొండి గ్రామానికి చెందిన శంకరయ్య, వెంకన్నల లాగానే బెల్ట్ షాపులు నిర్వహించే ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా మూసి వేస్తున్నామని ముందుకు రావాలని పిలుపునిచ్చారు...

## 11న ఢిల్లీలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ సెప్టెంబర్ 10(నిజం న్యూస్)

మిర్యాలగూడ: జాతీయ రాష్ట్ర జిల్లాల మాల మాల అను బంధ కుల సంఘాల అధ్యక్షులు కార్యదర్శు లు సభ్యులకు తెలియ జేయునది ఏమనగా తేది 01.08.2024 న భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎస్ సి వర్గీకరణ పై ఇచ్చిన తీర్పు ను పునః పరిశీలించ వలసినదిగా దేశ రాజధాని ఢిల్లీలో తేదీ 11.09.2024 నిరసన కార్యక్రమం లో భాగంగా జంతర్ మంతర్ వద్ద భారీ బహిరంగ సభ జాతీయ స్థాయి లో నాయకులు బహెన్ కుమారి మాయావతి ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ,కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, అఖిలేష్ యాదవ్ మాజీ ముఖ్యమంత్రి యు పి, చంద్రశేఖర్ ఆజాద్ ఎంపీ ఇతర జాతీయ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు తీర్పు కు వ్యతిరేకంగా భారీ బహిరంగ సభను నిర్వహించి సుప్రీంకోర్టు తీర్పును పునః పరిశీలించి తీర్పును వెనుకకు తీసుకోవాలని నిర్ణయించారు. కావున జాతీయ స్థాయి లో నిర్వహించే కార్యక్రమాని కి మద్దతు గా తెలంగాణ 33 జిల్లా ల లో తేది 11.09.2024 న జిల్లా ల లో ని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి కలెక్టర్ కార్యాలయం వరకు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ డా. బి ఆర్ అంబేద్కర్ స్టేటు ట్యాంకుబండ్ నుండి ఇందిరా పార్కు వరకు భారీ ర్యాలీ నిర్వహించి సభ నిర్వహించి మద్దతు తెలుపుట కు రాష్ట్ర స్థాయిలో నిర్ణయం తీసుకొనుట జరిగింది. కావున మీరు తేదీ 11.09.2024 న కార్యక్రమాన్ని ప్రతి జిల్లా లో విజయవంతం చేయవలసినది గా కోరుతున్నాము.

## తెలంగాణ మైన్స్,ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పందుల యాదగిరి గౌడ్



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్10,(నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్ర మైన్స్,ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా పందుల యాదగిరి గౌడ్ ని అసోసియేషన్ ఎన్నుకున్నది. ఈ సందర్భంగా యాదగిరి గౌడ్,విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి దోహదం చేస్తానని తనకు ఉపాధ్యక్ష బాధ్యత ఇచ్చినందుకు అసోసియేషన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఆటోనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు సలీం,తెలంగాణ రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షులు మంచిరెడ్డి రాజేందర్రెడ్డి,తెలంగాణ మైన్స్,సాండ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్వి దామోదర్ గౌడ్,ఆటోనగర్ న్యూ ఇసుక లారీ అడ్డ అధ్యక్షులు జగదీష్ యాదవ్,తెలంగాణ మైన్స్,సాండ్ ఓనర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు మునుకుంట్ల అంజయ్య,తెలంగాణ మైన్స్,సాండ్ లారీ ఓనర్ అసోసియేషన్ కార్యదర్శి దుప్పెల్లి మధు,తెలంగాణ మైన్స్,సాండ్ లారీ ఓనర్ అసోసియేషన్ సోషల్ మీడియా కన్వీనర్ పెసర సుధాకర్ రెడ్డి,తదితరులు,పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల సందర్భంగా 5000 వేల రూపాయల చందా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్సగోని నర్సింహ్మ



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్,10(నిజంచెపుతాం):

సంస్థాన్ నారాయణపురం మండలం చిల్లాపురం గ్రామంలో కొత్త కాలానికి చెందిన గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ పండుగ సంధ్భంగా విగ్నేశ్వరునికి పూజలు నిర్వహించారు.ఉత్సవాల సందర్భంగా గణేష్ యూత్ కి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్సగోనీ నర్సింహ్మ 5000/- వేల రూపాయల చందా రాయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుడి ఛైర్మెన్ లింగంపల్లి వెంకన్న,మెరుగు నాగేంద్రబాబు,మెరుగు గిరి, పర్సగొని యాదగిరి,గణేష్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల ఐలమ్మకు నివాళులర్పించిన రజక రిజర్వేషన్ సమితి యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు- ఉప్పల వెంకటేష్



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 10, (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో చిట్యాల ఐలమ్మ, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రజక రిజర్వేషన్ సమితి యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు,శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం అధ్యక్షులు ఉప్పల వెంకటేశం. ఈసందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఊరిలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేసి రజకుల ఐకత్యను చాటేవిధంగా మన హక్కుల సాధన దిశగా అడుగులు వేయాలని కోరారు. దేశ చరిత్రలోనే మహోన్నత స్థానం సంపాదించిన వీర వనిత మన తల్లి ఐలమ్మ 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తున్న రాష్ట్ర రజక కులస్తులకు వందనాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,ఏపూరి సతీష్,బిఆర్ఎస్ మండల నాయకులు ఉప్పల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,రజక సంఘ నాయకులు కుక్కుట్లపల్లి శంకరయ్య, ఉప్పల ఆంజనేయులు,కాంగ్రెస్ నాయకులు చిలువేరు అంజయ్య,కుందారం యాదయ్య,ఏపూరి శివయ్య, లింగంపల్లి జంగయ్య,చిలువేరు జంగయ్య,చిలక రాజు వెంకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి జిల్లా కన్వీనర్ గా వంగూరి శ్రీనివాస్..

**తిరుమలగిరి సాగర్ సెప్టెంబర్ 11నిజం చెప్తాం న్యూస్**

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి జిల్లా కన్వీనర్ గా తిరుమలగిరి సాగర్ మండలం, బోయగూడెం గ్రామానికి చెందిన వంగూరి శ్రీనివాస్ ను ఆదివారం జరిగిన జిల్లా ఐదవ మహాసభలలో ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఆల్ ఇండియా సైన్స్ పీపుల్ నెట్వర్క్, జనవిజ్ఞాన వేదిక తెలంగాణ వారు గత 30 సంవత్సరాలుగా మూఢనమ్మకాల పట్ల, సైన్స్ పట్ల అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా కన్వీనర్ గా నియమించినందుకు రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి, రాష్ట్ర కోశాధికారి రావుల వరప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆధునిక యుగంలో నేటికీ మూఢనమ్మకాల పట్ల, దొంగ బాబాల ను

ప్రజలు నమ్ముతున్నారని, అవేవి నిజాలు కావని అన్నారు. పాఠశాల దశ నుంచి ప్రతి విద్యార్థి తార్కికంగా ఆలోచించే గుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు.

## మోటకొండూరు రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ గారి 39వ వర్ధంతి



మోటకొండూరు: సెప్టెంబరు10(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బస్టాండ్ వద్ద స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో చిట్యాల అయిలమ్మ గారి 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రం పటానికి పూల మాలలు వేసి ప్రత్యేక నివాళులర్పించారు.ఈ సంధర్బంగా రజక సంఘం అధ్యక్షులు వడ్డేబోయిన శ్రీరాములు మాట్లాడుతూ... తెలంగాణ గడ్డపై భూమి కోసం,భుక్తి కోసం,రైతాంగ విముక్తి కోసం రైతాంగ పోరాటం చేసిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా ప్రభుత్వం అధికారికంగా చేయటం చాలా సంతోషిస్తున్నామని మరీ అంతేకాకుండా ఈ తెలంగాణ రాష్ట్రంలో అడుగంటిపోయిన రజక బిడ్డలను ప్రభుత్వం గుర్తించి మరెన్నో అభివృద్ధి పథకాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని మోటకొండూరు రజక సంఘం అధ్యక్షులు వడ్డేబోయిన శ్రీరాములు, ఉపాధ్యక్షులు వడ్డేబోయిన యాదయ్య, వడ్డెబోయిన కృష్ణ, కాంభోజ నాగరాజు,శ్రీను వడ్డేబోయిన శ్రీనివాస్, నాగరాజు,గణేష్,సురేష్,సంఘం డైరెక్టర్లు,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ గారి వర్ధంతి ఘన నివాళులు





మిర్యాలగూడ సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం న్యూస్)

చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా నివాళులు అర్పించారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ ) మరియు డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, లిలి"భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ గారి సాయుధ పోరాటం అనేది తీరని స్ఫూర్తిగా నిలిచింది. ఐలమ్మ గారి జీవితం పేద ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు పోరాటానికి ఆదర్శం. నేటి సమాజంలో ప్రతి మహిళా ఐలమ్మ స్ఫూర్తితో ఒక యోధురాలిలా ఎదగాలని నా ఆశయం అని అన్నారు.

అలాగే, ఐలమ్మ గారి పోరాట విశేషాలను ప్రస్తావిస్తూ, లిలి"జమీందార్ల అణచివేతకు వ్యతిరేకంగా ఆమె రైతులకు మద్దతుగా నిలబడి తమ పాకలను రక్షించేందుకు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోయింది. సమానత్వం కోసం చేసిన ఈ పోరాటం వలన పేదలకు భూమిని పంచి ఇవ్వడం జరిగినది. ఆమె సామాజిక దోపిడీకి వ్యతిరేకంగా, వెట్టి చాకిరి నిర్మూలన కోసం నిరంతరం పోరాడారుఅని తెలిపారు. చాకలి ఐలమ్మ గారు కుల, మత, ప్రాంతీయ బేధాలు లేకుండా పేదల కోసం పోరాడారు. ప్రతి ఒక్కరూ వారి మార్గంలో నడిచి, సమానత్వం మరియు పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ రజక సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ గారి 39వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

మిర్యాలగూడ సెప్టెంబర్ 10(నిజం చెపుతాం న్యూస్ ). వీరనారి చాకలి ఐలమ్మ గారి 39వ వర్ధంతి పురస్కరించుకుని మిర్యాలగూడ హనుమాన్ పేటలో జరిగిన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. రజక సంఘం నాయకులు, బీసీ సంఘం ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణ యువజన నాయకుడు జలనీల రాజశేఖర్ ప్రసంగిస్తూ, చాకలి ఐలమ్మ విప్లవంలో చూపిన ధైర్యం, సమాజంలో అణగారిన వర్గాలకు అండగా నిలిచిన తీరును వివరించారు. "బాంచన్ దొర నీ కాళ్లు మొక్కుతా" అనే నినాదంతో దొరల గడిలో గడ్డి మొలిపించిన ఘనచరిత్ర చాకలి ఐలమ్మదని రాజశేఖర్ అన్నారు. ఆమె నిస్వార్థ పోరాటం ద్వారా దొరల వందల ఎకరాల భూములను పేదలకు పంచి ప్రజల కోసం చారిత్రాత్మక పోరాటం సాగించారు. ఐలమ్మ సాయుధ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసి దేశముఖాలను కలగడ ఆడించారు. "దున్నేవాడిదే భూమి" అనే నినాదంతో ప్రజలందరికీ న్యాయం సాధించారు అని ఆయన కొనియాడారు.

రజక సంఘం నాయకులు ఐలమ్మ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్పై వచ్చే జయంతి నాటికి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రజకులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలన్న వేదికపై ప్రసంగాలు జరిగాయి.

ఈ కార్యక్రమంలో మాజీ రజక సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి దుర్గయ్య, రాష్ట్ర నాయకులు నల్లగంత నాగభూషణం, సలికలపురం యాదగిరి, బీసీ నాయకులు జయరాజ్, మురళి యాదవ్, బంటు కవిత తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు



చౌటుప్పల్,సెప్టెంబర్ 10(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ శివారు ఆందోల్ మైసమ్మ దేవాలయం సమీపంలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో రాత్రి 8:00గంటలకు పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ నేతృత్వంలో పోలీసులు దాడి చేయగా 9 మంది పేకాట రాయుళ్ల ను అరెస్టు చేశారు.ఈ సందర్భంగా సిఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ ఎస్.పర్వతాలు, భాస్కర్,కే.శ్రావణ్ కుమార్,జి.సాయినాథ్, వి.రమణ,ఏ.శ్రీధర్, ఎం.మహేష్,ఎం.శివ లను అరెస్టు చేసి వీరి వద్ద ఉన్న26,460/- రూపాయలనగదు,7 మొబైల్ ఫోన్లు మరియు రెండు సెట్ల ప్లే కార్డులను స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన టిఆర్ఎస్ నాయకులు



ఆలేరు సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం)

చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల దగ్గర ఉన్న చాకలి అయిలమ్మ విగ్రానికి పూల మాల వేసి నివాళులర్పించిన బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై భూమికోసం,భుక్తి కోసం ఓ మగువ మీరు చూపిన తెగువ ప్రతి ఆడబిడ్డకు స్ఫూర్తి తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపాల్ చేర్మెన్ వస్పరి శంకరయ్య,ఆలేరు బి ఆర్ ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్,వైస్ చేర్మెన్ మొరిగాడి మాదవి వెంకటేష్ గౌడ్,ఏ.ఎం.సి మాజీ చేర్మెన్ జుకంటి శెంకర్,3వ వార్డు కౌన్సిలర్ బేతి రాములు,ఆడెపు బాలస్వామి,జల్లి నర్సిములు,పాశికంటి శ్రీను,పత్తి వెంకటేష్,బీజని మధుకుమార్,దయ్యాల సంపత్,నారాయణ సిద్ధులు,చింతకింది సిద్దులు,ఆలేటి అజయ్,మోర్తల సంతోష్ రెడ్డి,ఎండీ.ఫయాజ్,బోడపట్ల రాజు,చిట్టిమిళ్ల సిద్దులు,మహిళా నాయకురాలు ఆలేటి అరుణ మరియు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి



చౌటుప్పల్,సెప్టెంబర్ 10(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మున్సిపాలిటీ రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలు కొనసాగిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ రజక సంఘం ప్రధాన కార్యదర్శి చామకూరి యాదయ్య,బాతరాజు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే బిసిలకు సముచిత స్థానం,టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 10 (నిజంచెపుతాం):తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల బిసి,కమిషన్ చైర్మన్ గా జీ,నిరంజన్ సభ్యులుగా రాపోలు జయప్రకాష్,తిరుమలగిరి సురేందర్,రంగు బాలలక్ష్మి లు పదవి బాధ్యతలు చేపట్టిన సంధర్భంగా ఖైరతాబాద్ లోని బీసీ కమిషన్ కార్యాలయంలో టిపిసిసి నాయకులు జగన్ యాదవ్ వారిని కలసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సంధర్భంగా జగన్ యాదవ్ మాట్లాడుతూ సామజిక న్యాయానికి అత్యంత ప్రాధన్యత ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని దానికి అనుగుణంగా బిసిలకు ప్రాధాన్యత ఇస్తుంది,కుల గణనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని బిసి కమిషన్ ద్వార కుల గణన చేపట్టబోతుందనీ తెలిపారు.బిసి లకు ప్రధాన్యత ఇచ్చేందుకు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ నీ పీసీసీ గా కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించిందనీ,దేశంలో కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వంతో రాహుల్ గాంధీ పోరడుతున్నారన్నారు.అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులూ జీ.నిరంజన్,తిరుమలగిరి సురేందర్ మరియు ఉస్మానియా యూనివర్సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణా విద్యార్థి ఉద్యమ నాయకురాలు శ్రీమతి రంగు బాలలక్ష్మిని,మునుగోడు అసెంబ్లీ సెగ్మెంట్ కు చెందిన రాపోలు జయప్రకాష్,ఎన్ ఎస్ యు ఐ,యూత్ కాంగ్రెస్,కాంగ్రెస్ పార్టీ లో వివిధ హోదాల్లో పార్టీ కోసం అనునిత్యం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి బీసీ కమిషన్ సభ్యులుగా నియమించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి,మంత్రివర్గానికి,ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.కలిసిన వారిలో టిపిసిసి ఓబీసీ ఉపధ్యక్షుడు టి రవీందర్,యూత్ కాంగ్రెస్ నాయకులూ శ్రీకాంత్ గౌడ్,రమేశ్ నాయక్,రాము,రఘునందన్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## 45 వ వార్డులో ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్న కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్

అభినందనలు తెలిపిన వార్డు ప్రజలు

సూర్యాపేట్ ప్రతినిధి సెప్టెంబర్ 10 నిజం చెపుతా%శీ% న్యూస్

సూర్యాపేట పట్టణ మున్సిపల్ పరిధిలోని విద్యానగర్ 45వ వార్డులో ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ నిత్యం ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్న వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ వార్డు ప్రజలు అభినందనలు తెలిపారు. వార్డులో కుక్కల బెడద ఉన్నదని వార్డు ప్రజలు చెప్పగా వెంటనే స్పందించి వార్డులో పలు చోట్ల ఉన్న కుక్కలను మున్సిపల్ సిబ్బందితో పట్టించిన 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ వార్డు ప్రజలు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తిగతంగా కలిసి మరియు సోషల్ మీడియా ద్వారా అభినందనలు తెలిపారు. వార్డులో నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణ చేస్తూ, వీధి ధీపాల సమస్య వున్న చోట కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ మున్సిపల్ కమీషనర్ కు ఫోన్ చేసి మరమ్మత్తులు చేపిస్తున్నారని అన్నారు. వార్డులో నీటి సమస్య వున్న వారికి స్వంత ఖర్చుతో వాటర్ ట్యాంక్ లు తెప్పించి నీటి సరఫరా చేస్తున్న కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ కు ప్రజలు ధన్యవాదములు తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ రోడ్ల పక్కన వుండే మట్టి, రాళ్లు కంకర వంటి మెటీరియల్ ను మున్సిపల్ సిబ్బంది ద్వారా ట్రాక్టర్ ద్వారా తరలిస్తూ వార్డులో పరిశుభ్రత కు ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా దోమల మందు ఫాగింగ్ చేపిస్తూ కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఇతరులకు ఆదర్శంగా నిలిచిరాని అన్నారు. ఈ కార్యక్రమంలో జవాను వెంకన్న, ఇస్మాయిల్, మహేష్, భిక్షం , వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సూర్యాపేట పూర్వ మిత్ర మండలి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ39వ వర్ధంతి



సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 9 నిజం చెపుతా%శీ% న్యూస్

తొలుత అమరజీవి "ఐలమ్మ" చిత్ర పటానికి పూలమాలలు వేసి మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించి జోహార్లర్పించారు ఈ సంధర్భంగా సూర్యాపేట పూర్వ మిత్ర మండలి అధ్యక్ష, కార్యదర్శులు,నల్లకుంట్ల అయోధ్య,బయ్యా మల్లికార్జున్ మాట్లాడుతూ,ఆనాటి కర్కష,అమానుష,ఫ్యూడల్,ఫాసిస్టు, నిరంకుశ, నియంత, నాజీ నైజాం రజాకార్ తొత్తులు,విసునూరి దేశముఖులు, భూస్వామ్య, జమిందార్,జాగీర్ధార్,జామీనుదారు, పెత్తందార్లకు వ్యతిరేకంగా ఆంధ్రమహాసభ అండదండలతో, ఎర్రజెండా చేతబట్టి తెగువ చూపి ఎదురు తిరిగి,భూమికోసం,భుక్తి కోసం పోరుసల్పి వెట్టిచాకిరి నెగరగొట్టి నెత్తి మూటలు నేలదింపి,దన్నేవానిదే భూమని, కష్టార్జితంగా పండించిన పంట ఎవరిది వారికే చెందుతుందని,దొర,దాతల ఎవడబ్బ సొత్తు కాదని నినదించి గర్జించి,వీర తెలంగాణా విప్లవ రైతాంగ గెరిల్లా సాయుధ పోరుకు సై అన్న అగ్నికణం అమర వీరవనిత ఐలమ్మను, అందరు ఆదర్శంగా తీసుకొని, మేల్కొని,ఆమె ఆశయ సాధనలో,నేటి దుస్సంఘటనలనెదుర్కొని, ఆత్మకు శాంతి చేకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు, నల్లకుంట అయోధ్య,ప్రధాన కార్యదర్శి, బయ్యా మల్లికార్జున్,ఉపాధ్యక్షులు నల్లపాటి అప్పారావ్, సహాయ కార్యదర్శులు, షేక్ సైదులు, మాధంశెట్టి నాగేశ్వర్ రావు,సట్టు వెంకన్న మరియు సరస్వతి ప్రసాద్ రాజు,ఆరోన్,తన్నీరు వాసుదేవ్, మట్టిపల్లి లింగయ్య,రావుల రామచంద్రయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పొదుపు సంఘాల మహిళలకు ప్రతి సంవత్సరం నాణ్యమైన చేనేత రెండు చీరలు ఇవ్వనున్నది తూముల సురేష్ రావు



పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 10 నిజం చెపుతాం:

కాంగ్రెస్ ప్రభుత్వం పొదుపు సంఘాలలో ఉన్న ప్రతి మహిళలకు సంవత్సరానికి నాణ్యమైన చేనేత రెండు చిరే లు ఇవ్వబోతున్నదని పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపినారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్త్ర పరిశ్రమను ఆదుకునేందుకు మహిళ సంఘాల్లోని సభ్యులకు ప్రతి సంవత్సరం రెండు చిరలు చొప్పున పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ఒక నిర్ణయం తీసుకున్నారని ఆయన అన్నారు గత ప్రభుత్వం నాణ్యతలేని బతుకమ్మ చీరలు ఇచ్చిందని తాము మాత్రం 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఒక్కొక్కరికి ఏడాదికి రెండు చొప్పున నాణ్యమైన చిరలు తెలంగాణ ప్రభుత్వం కొద్ది రోజులలో పంపిణీ చేస్తుందని ఆయన తెలిపినారు. మంచి డిజైన్ క్వాలిటీ తో ముందుకు రావాలని ఇప్పటికే అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారన్నారు. పొదుపు సంఘాల మహిళల నాణ్యమైన చిరలు కోసం ఏడాదికి దాదాపు కోటి 30 లక్షల సిరలు ఆర్డర్ను నేతన్నలకు ప్రభుత్వం ఇస్తుందని తమ ప్రభుత్వం నేతన్న పని కల్పిస్తూ మహిళలకు నాణ్యమైన చీరలు అందించడానికి కట్టుబడి ఉందని తూముల సురేష్ రావు అన్నారు....

## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల జాతను జయప్రదం చేయండి.

కంబాల శ్రీనివాస్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

హుజూర్నగర్ సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం)

భారత కమ్యూనిస్టు పార్టీ మండలంలోని వేపలసింగారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాడు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల కరపత్రాన్ని స్థానిక కామల్ల జానుస్థూపం వద్ద ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల త్యాగాల్ని మరవలేవని అన్నారు. నాడు నిజాం నిరంకుశ పాలన వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ ప్రాంతంలో పదివేల మంది అమరులు లేరని వారన్నారు. అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని, ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని వారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సూర్యాపేట జిల్లా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా హుజూర్నగర్ మండలంలోని అన్ని గ్రామాల నుండి అమరవీరుల పేరుపై జెండాలని,జిల్లాకు అందిస్తున్నట్లు వారు తెలిపారు సింగారం అమరవీరులు అమరజీవులు ముడెం సీతారాం రెడ్డి, కామల్ల జాన్, కామలు చిన్న డానియల్, కామల్ల పెద్ద డానియల్, ఒడికి సంతోష్, పెద్దాపురం శంబయ, తోడుగా జానయ్య,నెంబర్ రాములు వారి స్థూపాల నుండి జాత బయలుదేరుతుందని వారన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి గూడెం ధనరాజు రెడ్డి, శాఖ కార్యదర్శి గుజ్జుల సెంబిరెడ్డి, ఏఐటీయూసీ నాయకులు కామల్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## నడి రోడ్లపై వ్యాపారస్తుల షాపుల బోర్డ్ లు ప్రమాదం అంచున మద్దిరాల చౌరస్తా

### రోడ్డెక్కిన షాపుల బోర్డులు చర్యలు శూన్యం



మద్దిరాల సెప్టెంబర్ 10 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా... మద్దిరాల మండల కేంద్రంలో ని షాపుల బోర్డులు నడిరోడ్డుపై అమర్చడంతో రోడ్డుపై వస్తున్న వాహనదారులు ఎదురెదురు వాహనాలు పాస్ కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అదేవిధంగా రోడ్డుకు మధ్య నుండి 50 ఫీట్లు విడిచిపెట్టి ఇంటి నిర్మాణం చేసుకోవాల్సిన రూల్స్ ఉండగా అతిక్రమించి రోడ్డు బౌండర్లో నిర్మాణాలు జరగడంతో షాపులకు వచ్చిన వారు కూడా వారి వాహనాలు రోడ్డుపైనే పార్కింగ్ చేస్తుండడంతో రోడ్డుపై వెళ్తున్న వాహనాలు ఇబ్బందులు ఎదుర్కోవడమే కాక రోడ్లపై నడుస్తు వెళు_న్న వారి ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తుంది మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు లేక ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు మండల గ్రామాల ప్రజలు ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు ఇకనైనా సంబంధిత పోలీస్ మరియు మండల డెవలప్మెంట్ అధికారులు చొరవ తీసుకొని రోడ్డుకు ఇరువైపులా కనీసం 25 ఫీట్లు వెడల్పు ఉండేలా చూడాలని స్థానిక ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం

హుజూర్నగర్ సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం)

తెలంగాణ ప్రజల తెగువను పోరాటస్ఫూర్తిని ప్రపంచానికి చాటిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా హుజూర్నగర్ పట్టణంలోని బీసీ భవన్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, గూడెపు దీప మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో గణనీయమైన పాత్రను పోషించి రజాకారులను తరిమికొట్టిన వీర వనిత చా కలి ఐలమ్మ అని అన్నారు. నేటితరం ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని హుజూర్నగర్ పట్టణంలో ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జెనిగల శ్రీనివాస్ గౌడ్, వార్డ్ కౌన్సిలర్ త్రివేణి వార్డ్ ఇంచార్జ్ మేకల వెంకటేశ్వర్లు, కొట్టు శేఖర్, కర్నే కృష్ణ, కర్నే వెంకటేశ్వర్లు, శెట్టి శ్రీనివాస్, కొండ లింగారావు భీమిశెట్టి రవి బ్రహ్మం, తండు శ్రీనివాస్, కర్నే నాగయ్య, బత్తిని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేతి రెడ్డి కాలువ మర మత్తులకు కృషి .

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 10 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామంలోని కేతిరెడ్డి కాలువ మరుమతుల కోసం సుమారు 13 కోట్ల నిధులతో గొట్టిపర్తి రావులపల్లి కుక్కడం చెరువులకు నీరు వచ్చే విధంగా పనులు కొనసాగుతున్నట్లు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం మండల పరిధిలో గొట్టిపర్తి గ్రామంలో కేతిరెడ్డి కాలువలను, ఊరి చివర చెరువు వద్ద రైతుల పొలాలకు వెళ్లే రహదారి, పాఠశాలలో పిల్లలకు సిసి రోడ్ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదట పోచారం వద్ద గల బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలించారు. అనంతరం రావులపల్లి గ్రామంలో ఇటీవల వరదలకు కొట్టుకుపోయిన రోడ్డును . పరిశీలించారు. వెంబటిలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఐ బి డి ఈ అధికారులు సత్యనారాయణ, అనిల్ కుమార్ ఏఈ శ్రీకాంత్, ఏవో బాలకృష్ణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న గ్రామ శాఖ అధ్యక్షులు చిలకల వెంకన్న మాజీ ఎంపీటీసీ కేతిరెడ్డి లతా విజయకుమార్ రెడ్డి, కృష్ణారావు, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, దాయం ఝాన్సీ రెడ్డి, భాష బోయిన వెంకన్న, మాజీ సర్పంచ్ వెంకన్న, బికోజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా కేంద్రం ఎస్ వి డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ సదస్సు పై అవగాహన పై సూర్యాపేట్ జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ..




సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 10 నిజం చెపుతా%శీ% న్యూస్

- యువత వ్యసనాలకు లోనుకావద్దు.
- డ్రగ్స్ అలవాటు చేయడానికి ప్రయత్నం చేసే వారి నుండి దూరంగా ఉండాలి.
- యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి.
- డ్రగ్స్ మత్తుతో జీవితం నాశనం అవుతుంది.
- డ్రగ్స్ వినియోగించిన, రవాణా చేసిన శిక్షలు తప్పవు.

సూర్యాపేట జిల్లా పోలీసుల అధ్వర్యంలో ఈరోజు సూర్యాపేట పట్టణం, ఎస్ వి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నందు డ్రగ్స్ నిర్మూలన పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ముఖ్య అతుగా హాజరై విద్యార్థులతో మాట్లాడినారు. డ్రగ్స్ నిర్మూలనలో యువత ప్రాధాన్యతను గురించి వివరించారు. ఎస్పి మాట్లాడుతూ యువత, విద్యార్థులు దేశ సంపద, దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్నది కావున విద్యార్థుల్లో, యువతలో మార్పు రావాలి, డ్రగ్స్ నిర్మూలన కోసం బాధ్యతగా ఉండాలి అని కోరారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలలో యాంటీ డ్రగ్ టీమ్స్ ఏర్పాటు చేశాము, విద్యాసంస్థల్లో ఈ టీమ్స్ డ్రగ్స్ నిర్మూలనకు పని చేయాలి, అధికారులకు సమాచారం అందించాలి అన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల శరీరంలో శక్తి తగ్గుతుంది, మంచి భవిష్యత్తును కోల్పోతారు అన్నారు. సమాజంలో చెడ్డపేరు వస్తుంది అన్నారు. గంజాయి, కొకైన్, హెరాయిన్ లాంటి మాదకద్రవ్యాల వల్ల అన్ని కోల్పోతారు అన్నారు, డ్రగ్స్ కు అలవాటు చేసి నేరాలు చేయడానికి ప్రోత్సహిస్తారు కావున అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సైబర్ నేరాలు అనేవి ఇప్పుడు సమాజంలో మరో పెద్ద సమస్య అని అన్నారు, సైబర్ నేరగాళ్లు ఉచితాలు ఆశలు చూపి ఆర్థికంగా నష్టపరుస్తారు, ఓటీపీ లు, పిన్ నంబర్స్ చెపితే బ్యాంక్ అకౌంట్ నుండి డబ్బులు పోతాయి అన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ లో సంప్రదిస్తే వ్యక్తిగత వివరాలు చెప్పవద్దు అని ఎస్పి కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పోలీసు కళాబృందం వారు డ్రగ్స్ నిర్మూలన, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీస్పీ రవి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ వి కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ఉత్తమ ఉపాధ్యాయులు రమేష్, ఎస్ ఐ లు, కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## కస్తూరిబా స్కూలుతో కష్టాలు ఎదుర్కొంటున్న ఓ కాలనీవాసులు



చినుకు పడితే చిత్తడే దుర్వాసనతో బజారులో పారుతున్న డ్రైనేజీ

మద్దిరాల 10 నిజం చెపుతాంసూర్యాపేట జిల్లా..

మద్దిరాల మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన కస్తూర్బా పాఠశాలలో వాడిన నీటిని డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో కనీసం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయకుండా వీధిలోకి వదిలి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్ అనారోగ్యాల పాలై ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసులు కాంట్రాక్టర్ పై వెంటనే తగు చర్యలు తీసుకొని సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులను వేడుకుంటున్న కాలనీవాసులు

## వివాదాస్పదంగా ఉన్న మురికి కాలువ సమస్యపై విచారణ జరిపిన మండల. అధికారులు.

పెన్ పహాడ్ సెప్టెంబర్10 నిజం చెపుతాం:

డ్రైనేజీ కాలువలోకి నీరు వెళ్లకుండా కొంతమంది వ్యక్తులు అడ్డుకట్ట వేయడంతో వివాద స్పందంగా ఉన్న మురికి కాలువ సమస్యలపై మండల అధికారులు పరిశీలించిన ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తాసిల్దార్ ధారావత్ లాలు నాయక్ పెన్ పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామపంచాయతీ లో 9వ వార్డులో ఉన్న మురికి కాల్వ నీరు సాఫీగా క్రిందికి మూసిల్లోకి వెళ్లే వాగులోకి వెళ్లకుండా కొంతమంది వ్యక్తులు తమ పొలాలలోకి మురికి కాలువ నీరు వస్తుందనే సాకుతో మురికి కాలువకు అడ్డంగా కట్ట వేయడంతో ఆ నీరు వార్డులో గల ఇళ్లలోకి వెళ్లాయి . నీరంతా వీధిలో నిలిచి ఉండడంతో ప్రజలు వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. డ్రైనేజీ నీళ్లు ఆగిపోవడంతో నిల్వ ఉన్న నీటిలో ఇళ్లలోకి వెళ్లిన నీటి యందు విపరీతంగా దోమలు. క్రిమి కీటకాలు తో దుర్వాసన రావడంతో అవార్డులోని ప్రతి కుటుంబ సభ్యులు జ్వరాలతో మంచానపడ్డారు . ఈ తతంగం గత ఆరు నెలలుగా కొనసాగుతుంది.యని గ్రామస్తులు ఫిర్యాదు మేరకు మంగళవారం సంఘటన స్థలానికి ఎంపీడీవో వెంకటేశ్వరరావు తాసిల్దార్ ధరావతులాల్. ఎంపీ ఓ సంజీవ. లు వచ్చి పరిశీలించారు. మురికి నీటిని ఆపిన వారితో వారు మాట్లాడుతూ.. గ్రామస్తులు చెప్పిన ప్రకారం గత 50 సంవత్సరాలుగా ఇదే కాలువ నుంచి మురికి నీరు వాగులోకి వెళుతుందని చెప్పినందున.. గతంలో ఉన్నట్లుగానే ఇట్టి మురికి నీటిని యధావిధిగా వాగులోకి వెళ్లే విధంగా చూడాలన్నారు.. ఎవరు అడ్డ పడడానికి వీలు లేదన్నారు. అడ్డుపడే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇట్టి మురికి కాల్వ వివాదం ఏమైనా ఉన్నట్లయితే గ్రామపంచాయతీ ఎన్నికలు అయిన తర్వాత గ్రామస్తులందరూ కూర్చొని సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని వారు కోరారు. అధికారులు చెప్పినట్లు వింటామని మురికి కాలువ నీరు అడ్డుకున్న వారు ఒప్పుకోవడంతో అధికారులు వెనుతిరికి వెళ్లారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ . గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మ కంటి కృష్ణయ్య. గ్రామ పంచాయతీ సిబ్బంది. ఫీల్డ్ అసిస్టెంట్ పిట్టల వెంకన్న.వివిధ పార్టీల నాయకులు. మేకపోతుల మట్టయ్య. బొలిశెట్టి పిచ్చయ్య. బిక్షమయ్య లింగయ్య.బాదే శ్రీనివాస్. దేవులపల్లి లక్ష్మీనారాయణ. నకరికంటి లచ్చయ్య..పిట్టల ముత్తయ్య. సోమయ్య చిట్యాల సతీష్. సైదులు చెరువుపల్లి సాయి.పలువురు పాల్గొన్నారు..

## మర్రి పెల్లి వెంకయ్య సంతాప సభను జయప్రదం చేయండి సిపిఎం జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 10 నిజం చెపుతాం:

సిపిఎం సీనియర్ నాయకులు మర్రిపెల్లి వెంకయ్య సంతాప సభ ఈనెల 14న చీదెళ్ల గ్రామంలో నిర్వహిస్తున్నామని ఈ సంతాప సభను విజయవంతం చేయాలనిసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో నిర్వహించిన సిపిఎం పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చీదెళ్ళ గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన మరిపెల్లి వెంకయ్య నీతిగా నిజాయితీగా జీవించి పలువురికి ఆదర్శంగా నిలిచాడని అన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చిన కడదాకా పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసిన మహా నాయకుడు మర్రిపల్లి వెంకయ్య అన్నారు. ఎన్నో నిర్బంధాలు వచ్చిన వాటిని తట్టుకొని గ్రామంలో పార్టీని అగ్రస్థానంలో నిలబెట్టడంలో వెంకయ్య కృషి మరువలేనిదన్నారు.

## పంట నష్టపోయిన ప్రతి రైతుని ఆదుకుంటాం-కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

అనంతగిరి, సెప్టెంబర్ 10:(నిజం చెపుతాం)

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం కొత్తగూడెం గ్రామంలో వరదలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గారు పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని కొత్తగూడెం గ్రామ రైతులకు భరోసాని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి టౌన్ పార్టీ అధ్యక్షులు వంగవీటి రామారావు మండల నాయకులు బుర్ర పుల్లారెడ్డి మండల ఉపాధ్యక్షులు కృష్ణా నాయక్ మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు మాజీ వైస్ ఎంపీపీ ధరావత్ రామ మండల సీనియర్ నాయకులు వెంపటి వెంకటేశ్వర్లు కిసాన్ సెల్ అధ్యక్షుడు భూక్య రవి సీనియర్ నాయకులు ఈదుల కృష్ణయ్య మండల నాయకులు గింజుపల్లి రమేష్ కొత్తగూడెం గ్రామ శాఖ భూక్య బాబురావు బొజ్జగూడెం గ్రామ శాఖ సైదులు గొండ్రియల గ్రామ శాఖ గొట్టేముక్కుల బాబురావు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టండి..కమిషనర్ రమేష్ బాబు





నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)10-సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు మంగళవారం 12వ వార్డులో పర్యటించారు. మున్సిపల్ పైపుల ద్వారా వస్తున్న త్రాగు నీటిని ఆయన పరిశీలించి పట్టణంలో ని ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించేందుకు ఇంజనీరింగ్ సిబ్బంది విధిగా పని చేయాలని సూచించారు. నీరు రంగు మారటం, దుర్వాసన వెదజల్లటం రాకూడదని హెచ్చరించారు. అనంతరం చందోలు రోడ్డులో ఉన్న కంపోస్ట్ యార్డ్ ను సందర్శించారు. చెత్త వ్యర్థాలను రోడ్డుపై వెయ్యకుండా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు.

## వరద ఉధృతి తో కొట్టుకు పోయిన పంటపొలాల్లో పర్యటించినా శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు



౨ నిజం న్యూస్ గూడెం కొత్తవీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా!లి (సెప్టెంబర్ 10)

తుపాన్ ప్రభావం వల్ల గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జీ.కే వీధి మండలం ముంపు ప్రాంతాలను శాసన సభ్యులు శ్రీ.మత్స్యరాస విశ్వేశ్వర రాజు కాలి నడకతో వెళ్లి నష్టపోయిన పంటపొలాలకు. కొట్టుకు పోయిన రహదారులు పలు చోట్ల పర్యటించారు, సప్పార్ల, చట్రాపల్లి, గ్రామాల్లో వరద ఉధృతి పెరగడంతో కొన్ని ఇల్లులు కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులకు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు లి మరణించిన కుటుంబ సభ్యులకు మండల నాయకులు ద్వారా ఆర్థిక సాయం అందించారు. మరియు శాసన సభ్యులు ఆదేశాల మేరకు మండల నాయకులు పర్యటించి బాధిత కుటుంబాలకు పరామర్శించి ధైర్యం చెప్పారు,బి

శాసన సభ్యులు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకొని బాధితులకు ఆర్థిక సహాయం చెల్లించాలని అధికారులకు కోరారు,బి కొట్టుకుపోయిన రోడ్లు. బ్రిడ్జి లు కల్వర్టులు. మరమత్తులు చేపట్టాలి. భారీగా నష్టపోయిన పంటపొలాలు రైతులకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని అన్నారుఈ కార్యక్రమంలో శాసన సభ్యులు తో పాటు జి .కే వీధి ఎంపీపీ బోయిన కుమారి. చింతపల్లి ఎంపీపీ కోరభు అనుష దేవి, మండల పార్టీ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, చింతపల్లి జెడ్పిటిసి పోతురాజు బాలయ్య. వైస్ ఎంపీపీ లోత దేవుడు. పి సి సి చైర్మన్ వి.అరుణ్ కుమార్.ఎంపీటీసీ ఈశ్వరమ్మ. వైసీపీ నాయకులు భూసారి క్రిష్ణ. గిరి ప్రసాద్.ఎ.అంజి, కంకిపటి ప్రసాద్,కొర్ర బాబీ , రమణమూర్తి,చందు,మండల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు,

## మన్యం ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ మొదకొండమ్మ తల్లీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు కు సన్మానం

నిజం న్యూస్ అల్లూరి జిల్లా (సెప్టెంబర్ 10

తల్లిఅల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు శ్రీ శ్రీ శ్రీ మొదకొండమ్మ తల్లి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు గారికి,మర్యాద పూర్వకంగా కలసి దుశాలువాతో సన్మానించిన 'కరాటే అసోసియేషన్ స్టూడెంట్స్ కోవుకాన్ కరాటే క్లబ్ చీఫ్.ఇన్ స్ట్రక్టర్.ఎగ్జామినార్ శ్రీ ' బాకూరు పాండు రాజు' గారు.

మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వం,సేవ చేసే గుణం ఉన్న కోటిబాబు గారు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గా దేవుని సేవా చెయ్యడం చాలా సంతోషం కలిగించింది.ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాల నుంచి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు అందే విధంగా మంచి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.

గత 5 సంవత్సరాల నుండి కరాటే క్లబ్ విద్యార్థులకు నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పాల్గొవడానికి వెళ్ళడానికి కూడా ఆర్థికంగా సహాయం చేసి సపోర్ట్ గా ఉన్నారు ఈ సందర్భంగా కరాటే క్లబ్ ద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని కరాటే క్లబ్ చీఫ్.ఇన్ స్ట్రక్టర్ ఎగ్జామినార్ బాకూరు పాండు రాజు తెలిపారు.

## 13న మండల స్థాయి స్కూల్ గేమ్స్ నిర్వహణ

బలిజిపేట ఎంఈఓ 1 సామల సింహాచలం

పార్వతీపురం సెప్టెంబరు 10(నిజం చెపుతాం ప్రతినిధి ): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన మండల స్థాయి సెలక్షన్ క్రీడల పోటీలు నిర్వహించడం జరుగుతుందని బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి సామల సింహాచలం తెలిపారు.మంగళవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో క్రీడా పోటీలకు సంబంధించిన మండల స్థాయి నిర్వహణా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ బలిజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఈనెల 13వ తేదీన

కబడ్డీ, వాలీబాల్, ఖోఖో యోగా తదితర పోటీలను హై స్కూల్ విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలో ఎంపికైన విద్యార్థులను నియోజకవర్గస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. కావున మండలంలోని అన్ని హైస్కూల్స్ నుండి విద్యార్థులను ఈ క్రీడా పోటీలకు పంపించేందుకు హెచ్ఎంలు చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు పరశురాం, గోపి, గణపతి, సుభాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులు నిర్దేశిత ప్రమాణాలు పాటించాలి



సాలూరు,సెప్టెంబర్ 10(నిజం చెపుతాం ప్రతినిధి) : ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య ఆరోగ్య శాఖ నిర్దేశించిన ప్రమాణాలను విధిగా పాటించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. జగన్మోహనరావు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సాలూరు పట్టణంలో పలు ప్రైవేటు ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలను(సాయి రమ్య నర్సింగ్ హోమ్, రఘు నర్సింగ్ హోమ్, లక్ష్మి హాస్పిటల్)మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్ట్రేషన్ల ధ్రువపత్రాలు, రెన్యువల్స్ సకాలంలో చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. అక్కడ పని చేస్తున్న సిబ్బంది అర్హత వివరాలపై ఆరా తీశారు. స్కానింగ్ నమోదు వివరాల రికార్డును పరిశీలించి, స్కానింగ్ కు గల కారణాలను తెలుసుకున్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం సంబంధించిన పోస్టర్లు ను పరిశీలించి ఆ నిబందలను తప్పకుండా పాటించాలని మరియు ఫార్మ్,-ఎఫ్ అనగా గర్భిణీ యొక్క స్కానింగ్ సమ్మతి పత్రము నిర్వహించాలని ఆదేశించారు. తనిఖీలకు వచ్చిన గర్భిణీ తో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు.

ఆసుపత్రులలో బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ తీరును పరిశీలించారు. టాయిలెట్ల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. ఫైర్ సేఫ్టీ ఏర్పాట్ల నిర్వహణను పరిశీలించారు. నోటిఫైడ్ వ్యాదులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, కుక్క కాటు, పాము కాటు చికిత్స వివరాలను వైద్య ఆరోగ్య శాఖ నిర్దేశించిన ఐహెచ్ఐపి పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం మామిడిపల్లి గ్రామంలో క్రొత్తగా ఏర్పాటు చేసిన బాలాజీ లేబరేటరినీ తనిఖీ చేసి నిర్దేశిత ప్రమాణాలను అమలు చేస్తున్న తీరును పరిశీలించారు.

### గర్భిణీల వసతి గృహం పరిశీలన

సాలూరు పట్టణ పరిధిలో ఉన్న గిరి శిఖర గర్భిణీ ల వసతి గృహాన్ని జగన్మోహనరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ గర్భిణీలతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యసేవలు, పోషకాహారం వివరాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం 16 మంది గర్భిణీలు ఉండగా ఎక్కువగా తోనాం, జిఎన్ పేట పీహెచ్సీల పరిధిలో గిరిశిఖర గ్రామాల నుండి వచ్చినట్లు గుర్తించారు. ప్రతీ రోజూ వారి ఆరోగ్య పరిస్థితిపై పర్యవేక్షణ ఉండాలని, వసతిగృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సిబ్బందిని అదేశించారు. మాతా శిశు సంరక్షణ కార్డులలో వారి ఆరోగ్య వివరాల నమోదును పరిశీలించి పలు సూచనలు చేశారు. అప్పుడే అక్కడకు చేరేందుకు వచ్చిన గర్భిణీ వివరాలు తెలుసుకున్నారు. పోషకాహారం గర్భిణీలకు పోషకాహార మెనూ సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. వారి ఆరోగ్య తనిఖీల అవసరాల నిమిత్తం వినియోగిస్తున్న వాహనాల సిబ్బంది తో మాట్లాడుతూ సత్వరమే స్పందించాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఆరోగ్య శాఖ డెమోలు వై.యోగేశ్వర రెడ్డి., వి.సన్యాసిరావు ఉన్నారు.

# గిరిజన ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు

### గిరిజన సంక్షేమ శాఖామాత్యులు సంధ్యా రాణి



నిజం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు/చింతపల్లి/జికే వీధి, సెప్టెంబర్ 10: గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు

చేపడుతుందని, జిల్లాలో వర్షాలకు దెబ్బతిన్న రహదారులను యుద్ధప్రాతిపదికన తాత్కాలికంగా పునరుద్ధరణ చర్యలు చేపడతామని, రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీశిసు శాఖామాత్యులు గుమ్మడి సంధ్యా రాణి హామీ ఇచ్చారు. గత కొంత కాలంగా కురుస్తున్న భారీ వర్షాలకు చింతపల్లి మండలం చట్రపల్లి గ్రామంలో కొండ చరియలు విరిగిపడి కుమారి ఆనే మహిళా మృతి చెందడం మరో ముగ్గురు గాయపడి ఆసుపత్రి పాలవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆ గ్రామం వెళ్లి భాదితులను పరామర్శించడానికి బయలుదేరి ముందుగా లంబసింగి ఆతిది గృహం చేరుకున్న మంత్రివర్యులను జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, ఎస్పి ఆమిత్ బర్ధర్, ఐటిడిఎ పిఒ వి. అభిషేక్ మర్యాదపూర్వకంగా కలిసి వర్ష పరిస్థితులు, నష్టాలు వివరించారు. అనంతరం మడిగుంట వద్ద కొట్టుకుపోయిన డైవర్షన్ పరిశీలించారు. చింతపల్లి, జికెవిది మండలాల్లో పర్యటించిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అధిక వర్షాలతో రహదారులు కొట్టుకపోవడం, చట్రపల్లి గ్రామంలో కొండ చర్యలు విరిగిపడి ఓ మహిళ మృతి చెందడం మరి కొంతమంది గాయపడటం పై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి ఆదేశించడంతో పర్యటిస్తున్నానని చెప్పారు. మడిగుంట గ్రామంలో గిరిజనులు గ్రానైట్ క్వారీ వల్ల తమకు మంచినీరు లభించడం లేదని, గిరిజనులు అనారోగ్యం పాలవుతున్నారని మంత్రి దృష్టికి తీసుకొని రావడంతో తక్షణమే విచారణ చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా క్వారీ నిర్వహిస్తే తవ్వకాలను నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ని ఆదేశించారు. ఆరు వేల ఎకరాలలో పంటలు నష్టపోయాయని, నష్టపోయిన ప్రతి గిరిజన రైతుకి పరిహారం చెల్లిస్తామని మంత్రి వెల్లడించారు. అదేవిధంగా పశువులు నష్ట పోయిన వారికి కూడా నష్టపరిహారం అందిస్తామన్నారు. చిన్న గడ్డ గ్రామంలో వర్షాలకు కొట్టుకుపోయిన పంట పొలాలను ఆమె సందర్శించారు. అనంతరం సీలేరు వెళ్లే ప్రధాన రహదారి సంపంగి గొంది వరకు ఆమె పర్యటించారు.

అనంతరం సంపంగి గొంది వద్ద కొండ చరియలు పడి మూసుకుపోయిన రహదారిని పరిశీలించి

పాత్రికేయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అరకు పార్లమెంట్ ఫరిదిలోని ఏడు అసంబ్లి సిగ్మెంట్లలో శాశ్వత రహదారులు దశలవారీగా నిర్మిస్తామని చట్రపల్లి లో కొండ చర్యలు విరిగిపడటంతో ఓ గిరిజన మహిళ కుమారి మృతి చెందడం, మరో ముగ్గురు గిరిజనులు గాయపడిన విషయమై విచారం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ సంఘటనపై స్వయంగా పరిశీలించి ఆదివాసీలకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనను పంపించారని, ఐనప్పటికీ పరిస్థితులు అనుకూలించ లేదని ఆవేదన వ్యక్త పరిచారు. చట్రపల్లి గ్రామంలో గిరిజనులకు ప్రభుత్వం పూర్తిగా ఆదుకుంటుందని తెలిపారు. మృతిచెందిన కుమారికి రూ.5 లక్షల నష్టపరిహారం అందజేస్తామని బాధిత గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని ఆమె తెలిపారు. ఆ గ్రామంలో ఉన్న 33 గిరిజన కుటుంబాలకు అవసరమైన నిత్యవసర వస్తువులు ఇతర సదుపాయాలు కల్పిస్తామన్నారు. నాలుగు పశువులు, 70 మేకలు, 60 కోళ్ళు మృతి చెందాయని, వాటికి కూడా నష్ట పరిఅహారం అందిస్తామన్నారు. చింతపల్లి సీలేరు ప్రధాన రహదారిని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాలు చేపడతామన్నారు. ఈ రహదారి వద్ద కొండ చర్యలు విరిగిపడటం రహదారి ధ్వంసం కావడం వల్ల సుమారు 32 వేల మంది ఆదివాసీలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి తక్షణమే చింతపల్లి - సీలేరు 40 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. గత పాలకుల తప్పిదాలు మనకు శాపంగా మారాయి అన్నారు. వర్షాల వల్ల జ్వరాలు ప్రభలే అవకాశం ఉందని, ఆదివాసులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ పర్యటనలో మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, ఎస్పి ఆమిత్ బర్ధర్, ఐటిడిఎ పిఒ వి. అభిషేక్, ఎఎస్పి ధీరజ్, మాజీ మంత్రి కే. శ్రావణ్ కుమార్, మాజీ ఎంఎల్ఏ గిడ్డి ఈశ్వరి, ఐటిడిఎ ఎపిఒ లు ఎం. వెంకటేశ్వర రావు, బి.ఎస్. ప్రభాకర్ రావు, గిరిజన సంక్షేమ ఇఇ డివిఆర్ఎం రాజు, డిడి కొండల రావు, జిల్లా వ్యవసాయ ఉద్యాన అధికారులు ఎస్బిఎస్. నంద్, రమేష్ కుమార్ రావు, హౌసింగ్ ఇఇ బి. బాబు, కాఫీ ఎడి అశోక్ తదితరులు పాల్గొన్నారు,

# సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్



సైబర్ నేరస్థుడి చేతిలో మోసపోయి నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు

పార్వతీపురం సెప్టెంబరు 10(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం మన్యం జిల్లా, భామిని మండలం, కొరమ గ్రామం కు చెందిన దులాపు రమణమ్మ, తండ్రి ఎల్లయ్య, 30 సం,, అను ఆమె ఇంటి వద్దే వుండి ఆన్లైన్ లో పనిచేసుకోని డబ్బులు సంపాదించవచ్చు అనే ఆలోచనతో, ఆన్లైన్ తన వివరాలు నమోదు పర్చి పనికితగ్గ సమాచారం కోసం వెతగగా, ఇంతలో గుర్తు తెలియని సైబర్ నేరస్థుడు ఆమెను సంప్రదించి, అమెజాన్ మర్చంట్ ఉద్యోగిగా పరిచయం చేసుకొని, ఇంటివద్దనే ఉంటూ వాట్సాప్ ద్వారా తనకు అప్పగించిన పనులను(టాస్క్) పూర్తి చేయడం ద్వారా ఆకర్షణీయమైన కమీషన్ వస్తుందని ఫిర్యాదురాలుకి నమ్మబలికి అత్యాశ చూపి ఆమె వద్ద నుండి దపదపాలుగా రూ 2,81,919/- (అక్షరాల రెండు లక్ష ఎనభై ఒక్కవేయి తొమ్మిదివందల పంతొమ్మిది రూపాయలు) ఫిర్యాదురాలు యొక్క ఫోన్ పే ద్వారా అతని ఖాతాలో మోసపూరితంగా డిపాజిట్ చేయించుకున్నాడు.తదుపరి సైబర్ నేరస్థుడి స్పందన అనుమానాస్పదంగా వుండడం గమనించిన ఆమె సైబర్ నేరస్థుడి చేతిలో మోసపోయి నగదును పోగొట్టుకున్నాని గ్రహించి పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయగా బత్తిలి పోలీస్ వారు వెంటనే స్పందించి ఫిర్యాదురాలు నుండి రిపోర్ట్ తీసుకొని కేసు నమోదు చేసారు.అనంతరం 1930 కు ఫోన్ చేయించి దర్యాప్తులో భాగంగా సంబందిత బ్యాంకు అధికారులకు మెయిల్స్ ద్వారా విషయాన్నీ తెలియజేసి నగదు జమకాబడిన ఖాతాలను పరిశీలించి అందులో వున్నా సుమారు రూ1,81,919/-(అక్షరాల ఒక లక్షా ఎనభై ఒక్కవేయి తొమ్మిదివందల పంతొమ్మిది రూపాయలు) నగదును హోల్డ్ చేసినారు. పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ ఉత్తర్వులు ప్రకారం, పాలకొండ ఇన్స్పెక్టర్ ఎం.చంద్రమౌళి తదుపరి దర్యాప్తును ప్రారంభించి హోల్డ్ కాబడిన పిర్యాదురాలి నగదును తిరిగి ఆమె ఖాతాలో జమయ్యేలా చేయుటకుగాను న్యాయస్థానం నందు మెమో దాఖలు చేసి ఉత్తర్వులను పొంది, ఆ ఉత్తర్వులను హోల్డ్ కాబడిన బ్యాంక్ అధికారులకు పంపి బ్యాంక్ నుండి భాదితరాలు/ఫిర్యాదురాలు ఖాతా లోకి హోల్డ్ కాబడిన నగదు మొత్తం 1,81,919/- (అక్షరాల రెండు లక్ష ఎనభై ఒక్కవేయి తొమ్మిదివందల పంతొమ్మిది రూపాయలు)ను జమ అయ్యేలా చెయ్యడం ఆయనది. ఫిర్యాదురాలు కష్టబడి సంపాదించిన డబ్బులు సైబర్ నేరగాళ్ల చేతిలో పూర్తిగా పడకుండా తక్షణమే స్పందించి తిరిగి ఫిర్యాదికి అందేలా చేయడంతో భాదితరాలు పాలకొండ ఇన్స్పెక్టర్ , సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కేసులో భాదితరాలు నగదును తిరిగి ఆమె ఖాతాలోకి జమ అయ్యేలా చొరవ చూపిన పాలకొండ ఇన్స్పెక్టర్ ఎం.చంద్రమౌళి వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ,ఐపిఎస్ అభినందించారు.

సైబర్ నేరగాళ్లు వివిధ రకాలుగా నేరాలు చేస్తూ ప్రజలను మోసంచేస్తుంటారని కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అవగాన కలిగివుండాలని, ఎవరైనా సైబర్ నేరగాళ్ల వలన నగదు పోగొట్టుకున్నట్లయితే వెంటనే వారు సంబదిత పోలీస్ స్టేషన్ లో గాని,ఆన్ లైన్ వెబ్ సైట్ ద్వారా,నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్..సి.ఆర్.పి) లో మరియు టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయొచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు.

## అనంతపురంలో వినాయక నిమర్జనం ఏర్పాట్లు పూర్తి : ఎస్పీ



నిజం చొప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 10

అనంతపురంలో ఈనెల 11న జరగనున్న వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు. సాయంత్రం నాలుగు గంటల నుండి విగ్రహాల ఊరేగింపు ప్రారంభం కావాలని తెలిపారు. పది అడుగుల కంటే ఎత్తైన విగ్రహాలు పంపనూరు కెనాల్ లో, 10 అడుగుల కంటే తక్కువ విగ్రహాలు రాచానపల్లి వంకలో నిమజ్జనం చేయాలని తెలిపారు.పట్టణంలో ట్రాఫిక్ దారి మళ్లించినట్లు తెలిపారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## అనంతపురంలో 12న ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశం



నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 10

అనంతపురంలోని కలెక్టరేట్లో ఈనెల 12న ఉదయం 11 గంటలకు ఇరిగేషన్ అడ్వైజరి బోర్డు సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో హంద్రీనీవా, మైనర్ ఇరిగేషన్ తో పాటు హెచ్ ఎల్ సి కి కేటాయించిన నీటి విడుదల తేదీలను ప్రకటిస్తామన్నారు. ఉమ్మడి కర్నూల్ కడప అనంతపురం జిల్లా ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

## ఈవీఎంల గౌడౌన్ను తనిఖీ చేసిన కలెక్టర్



నిజం చొప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 10:

అనంతపురం నగరంలో పాత ఆర్డీవో కార్యలయ ఆవరణలో ఉన్న ఈవీఎం ల గౌడోను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా అధికారులతో కలిసి గౌడన్ కు వెళ్లి ఈవీఎం లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి: ఆదివాసి పార్టీ

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి అల్లూరి జిల్లా( సెప్టెంబర్ 10)

గత కొన్ని రోజుల నుండి విపరీతంగా వర్షాలు కురుస్తున్న నేపాధ్యంలో అతలాకుతలామైనా ఆదివాసి ప్రాంతాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఒక ప్రకటనలో కోరారు.గత కొన్ని రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా మైదాన ప్రాంతమే కాకుండా మన్య ప్రాంతం కూడా తీవ్రమైన నష్టానికి గురైంది.ఈ వర్షాల కారణంగా మన్యంలో కొండ చరియలు విరిగిపోవడంతో కొంతమంది చనిపోవడం,మరికొందరు తీవ్ర గాయాలు పాలవ్వటం, చాలామంది ఇల్లులు ధ్వంసం కావడం,పంట పొలాలు మునిగిపోవడం తో పాటు మన్యంలో బ్రిడ్జిలు కూలిపోవడం,రహాదారులు ధ్వంసమౌడం జరిగింది.దాంతో ఆదివాసి ప్రాంతం తీవ్ర నష్టానికి గురైందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంతంలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి వరదల వలన నష్టపోయిన ఆదివాసీలకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని, అలాగే మన్యంలో బ్రిడ్జిలు,రహదారులు పోయిన చోట మరమ్మతులు చేయించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆదివాసులు కూడా ఇలాంటి విపత్తర సమయంలో జాగ్రత్తగా ఉండాలని,ఒకరికి ఒకరు సహాయం చేసుకోలేని పరిస్థితి వచ్చిందని,దేశం మొత్తం మీద ఇలాంటే పరిస్థితులే ఉన్నాయి. .కనుక ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## ఎస్ ఎస్ వి యూత్ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న, ధూళిపాళ్ల



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)10– సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణంలోని 2వ వార్డు శ్రీ సిద్ధి వినాయక ఫెండ్స్ సర్కిల్ (%వూం%) యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని ప్రతిమను మంగళవారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు గావించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలలో పాల్గొన్న ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర..



పార్వతీపురం సెప్టెంబరు 10(నిజం చెపుతాం ప్రతినిధి) : విజయవాడ ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యల్లో నిమగ్నమై బాధితులకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర ముంపు ప్రాంతంలో పర్యటిస్తున్నారు. విజయవాడ చేరుకొని పలు ప్రాంతాల్లో పర్యటించి బాధితల ఇబ్బందులు తెలుసుకున్నారు. వైద్యం, తాగునీరు, ఆహారం,

నిత్యావసర సరుకులు అందేలా ఇంటింటికి వెళ్తున్నారు. ఆపద సమయంలో బాధితుల పాలిట తండ్రి పాత్రలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలుస్తున్నారని బాధితులకు ఎమ్మెల్యే వివరించారు. విశాఖలో హుద్ హుద్ తుఫాన్ సమయంలో అహర్నిశలు కష్టపడినట్లే 75 ఏళ్ల వయసులోనూ విజయవాడ వరద బాధితులకు అండగా నిలిచారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర వివరించారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ ఇతర శాఖ అధికారులు ప్రజల చెంతకు వెళ్లాలని ఆయన ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. వరదలు వచ్చినప్పటి నుంచి బాబుగారు పగలు, రాత్రి అన్న తేడా లేకుండా జోరు వానలో ఉప్పొంగే గడ్డలు వాగులను లెక్క చేయక బాధితులకు అండగా నిలిచారని అన్నారు. రాత్రిపూట బస్సుల్లో పడుకుని తెల్లవారేసరికి బాధితులను పరామర్శించేందుకు వెళ్లి వారికి కావలసినన్నిటిని అందించే విధంగా చర్యలు చేపట్టారని ఇటువంటి ముఖ్యమంత్రి ని మునుపేన్నడు చూడలేదని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.

## తాళ్లపాలెం గ్రామంలో వినాయక లడ్డుని సొంతం చేసుకున్న: పోకల



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)10– సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం తాళ్లపాలెం గ్రామంలో వినాయక చవితి కి ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం నిమర్జనం సందర్భంగా 15 %ఖ+% లడ్డు 15 వేలకు వేలం పాట పాడిన పోకల సాంబశివరావు కుమారుడు శ్రీనివాసరావు, తల్లి పుల్లమ్మ,,కుమారుడు గోపి జ్ఞాపకార్థం వాళ్ల చిన్న కుమారుడు నాగార్జున లడ్డుని సొంతం చేసుకున్నారు. విఘ్నేశ్వరుడి లడ్డుని గ్రామ ప్రజలకు పంచిపెట్టారు. విగ్నేశ్వరుడు ఆశీస్సులు ఆ కుటుంబానికి ఎప్పుడూ ఉండాలని గ్రామ ప్రజలు దీవెనలు అందించారు.

## రజకులకు ప్రభుత్వం కేటాయించిన చెరువుల పట్ల నిబంధనలు పాటించాలి

**-డి ఎల్ పి ఓ చంద్రశేఖర్**



ఏలూరు సెప్టెంబర్ 10 (నిజం పత్రిక ప్రతినిధి) :రజకులకు ప్రభుత్వం కేటాయించిన చెరువుల పట్ల నిబంధనలు పాటిస్తే వారికి వృత్తిపరమైన సమస్యలు లేకుండా చేస్తానని ఏలూరు డివిజనల్ పంచాయతీ అధికారి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఏలూరు జిల్లా రజకజన సంఘ అధ్యక్షులు చిలకలపల్లి కట్లయ్య డి ఎల్ పి ఓ నీ కలిసి రజకులు పడుతున్న పలు ఇబ్బందులను వారి దృష్టికి తీసుకువెళ్లగా తగుచూచనలిచి రజకుల సహాయపడతానని,కొన్ని గ్రామాల్లో సంఘాలు రిజిస్టర్ చేయించుకోవట్లేదని తన దృష్టికి వచ్చినవని తప్పనిసరిగా సంఘాల రిజిస్ట్రేషన్ చేయించుకొని ప్రభుత్వం రజక మృతిచెరువులపై హక్కులను కాపాడుకోవాలని డి ఎల్ పి ఓ రజక వృత్తిదారులకు సూచించారు.

## వ్యాధులు ప్రబల కుండ గ్రామంలో సూపర్ శానిటేషన్ కార్యక్రమాలు -పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు



ఏలూరు సెప్టెంబర్ 10 (నిజం పత్రిక ప్రతినిధి) : దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం తోట గూడెం గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి టి విశ్వనాథ్, మరియు జిల్లా కలెక్టర్ సెల్వి ఆదేశాల మేరకు తుఫాను, వర్షాల కారణంగా గ్రామంలో అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామంలో సూపర్ శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రధాన రహదారి తో పాటు కాపుల బజార్, ఎస్సీ, బిసి కాలనీల లోను, డ్రైన్ లలో పూడికలు తీసి రోడ్లపై ఉన్న చెత్తాచెదారాలను తొలగించి దోమల వ్యాప్తి చెందకుండా రసాయనాలు వెదజల్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద ప్రాంతాల్లో కొనసాగుతున్న విజ్ఞాన్ విద్యార్థుల సర్వే...



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)10– సెప్టెంబర్

గుంటూరు జిల్లా,చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీకి చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు విజయవాడలోని వరద ప్రాంతాల్లో వరుసగా నాలుగవ రోజు వరద సహాయక సర్వే లో పాల్గొన్నారని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ మాట్లాడుతూ యూనివర్సిటీకి చెందిన 300 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఐదు గ్రూపులుగా విడిపోయి విజయవాడ నగరంలోని వాంబే కాలనీ రోడ్, శాంతి నగర్, డిస్నీ లాండ్ రోడ్, పైపుల్ రోడ్, అజిత్ సింగ్ నగర్, అంబేద్కర్ ఇన్నర్ రింగ్ రోడ్, ప్రకాష్ నగర్, రాజీవ్ నగర్, ఫైర్ స్టేషన్ రోడ్, సుందరయ్య నగర్, తోట వారి వీధి, సింగ్ నగర్, వడ్డెర కాలనీ, పిఎన్టి నగర్ కాలనీలో ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయ కార్యక్రమాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అనే విషయాలపై సర్వే నిర్వహించి ప్రభుత్వం అందించిన గూగుల్ లింక్ లో అప్డేట్ చేస్తున్నారని పేర్కొన్నారు. సర్వేలో భాగంగా విద్యార్థులు ఆయా కాలనీలో సరైన సమయానికి ఆహారం, పాలు, నీరు అందుతున్నాయా లేదా అనే అంశాలపై సర్వే చేశారని వెల్లడించారు. మరి కొంతమంది విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి లారీల్లో వచ్చిన ఆహార పదార్థాలను ట్రాక్టర్స్ లోకి అన్ లోడింగ్ చేయించి సమీప ప్రాంతాల్లోని ప్రజలకు అందించడంలో సహాయపడ్డారని తెలియజేశారు. వరద సహాయక చర్యల సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ కల్నల్ ప్రొఫెసర్ పి నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎమ్మెస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్స్, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి నిరుద్యోగికి ఉపాధి కల్పనే లక్ష్యం - యర్రగొండపాలెంలో మరిన్ని ఉద్యోగాలు కల్పిస్తాం : ఎర్రగొండపాలెం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి గూడూర్ ఎరిక్షన్ బాబు



ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు విశేష స్పందన

నిజం న్యూస్ సెప్టెంబర్ 10 ఎర్ర గొండపాలెం (ప్రతినిధి) ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్, జగ్జీవన్ ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... ప్రతి నిరుద్యోగికి ఉపాధి కల్పనే తెలుగుదేశం పార్టీ ధ్యేయం అని అన్నారు. అందుకే చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వగానే మొదటి సంతకం మెగా డిఎస్సి మీద చేసారన్నారు. యర్రగొండపాలెంలో కూడా బహుళజాతి కంపెనీలతో నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి కల్పిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగాలను అందిస్తామని తెలిపారు... కార్యక్రమంలో నిరుద్యోగ అభ్యర్థులు, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జిల్లా అధికారులు, పలు కంపెనీల ప్రతినిధులు, ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల సిబ్బంది, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఎమ్మెల్యే గారు స్పందించండి..



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)10– సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు రైల్వే స్టేషన్ కి వెళ్లే రహదారి తుంగభద్ర వంతెన పక్కన రోడ్డు గుంత పడి ప్రమాద బరితంగా మారింది. నెలలు తరబడి ఈ సమస్య పదిలంగా ఉన్న స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ గుంత వద్ద పదుల సంఖ్యలో వాహన చోదకులు పడి గాయాలు పడిన సందర్భాలు ఉన్నాయి. స్థానిక ఎమ్మెల్యే ఈ సమస్యపై దృష్టి సారించి పరిష్కరించాలని పట్టణ ప్రజలు, వాహన చోదకులు కోరుతున్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన వీరవనిత చాకలి ఐలమ్మ

## - సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ 39వ. వర్ధంతి వేడుకలు



సిరిసిల్ల, సెప్టెంబర్ 10(నిజం చెపుతాం)తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు , తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన వీరనారి , కమ్యూనిస్టు ఉద్యమ నాయకురాలు కామ్రేడ్ చాకలి (చిట్యాల) ఐలమ్మ గారి 39 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం రోజున సిపిఎం పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూషం రమేష్ మాట్లాడుతూ భూమికోసం , భుక్తి కోసం , వెట్టి చాకిరీ విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ భూస్వాములు , రజాకార్లు , దేశ్ ముకులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో మట్టి మనుషులు చేసిన మహోన్నత పోరాటమే వీర తెలంగాణ రైతాంగ సాయుద పోరాటమని కొనియాడారు అటు పోరాటం వల్లనే నిజాం ప్రభుత్వం భారత ప్రభుత్వంలో తెలంగాణ సంస్థానాన్ని విలీనం చేయడం జరిగిందని, తెలంగాణ సాయుధ పోరాటంతో సంబంధంలేని బిజెపి సెప్టెంబర్ 17 విలీన దినోత్సవాన్ని తెలంగాణ విమోచన దినోత్సవం పేరుతో వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందన్నారుతెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తూ పోరాట అమరులను స్మరించుకుంటూ వారికి ఘనమైన నివాళులు అర్పిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 10 నుండి 17 వరకు తెలంగాణ విలీన వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే ఈరోజు సెప్టెంబర్ 10 చాకలి ఎల్లమ్మ అద్భుతమైన వర్ధంతి సందర్భంగా విలీన వారోత్సవాలను ప్రారంభించడం జరిగిందన్నారుసెప్టెంబర్ 13 నుండి 16 వరకు జిల్లాలో తెలంగాణ సాయుధ పోరాట స్థూపాలను సందర్శిస్తూ వారికి ఘన నివాళులు అర్పిస్తూ సభలు సమావేశాలు నిర్వహించి సెప్టెంబర్ 17న జిల్లా కేంద్రంలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ సాయుధ పోరాట విలీన వారోత్సవాల కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి , కోడం రమణ , జవ్వాజి విమల , సూరం పద్మ , మిట్టపెల్లి రాజమల్లు , అన్నల్దాస్ గణేష్ , నక్క దేవదాస్ , సిరిమల్ల సత్యం , సబ్బని చంద్రకాంత్ , బెజుగం సురేష్ , స్వర్గం శేఖర్ , సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు

# సదరం శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్

## - సిరిసిల్ల, వేములవాడలో ఆర్థో వైకల్య నిర్ధారణ పరీక్షల నిర్వహణ



వేములవాడ,సెప్టెంబర్ 10(నిజం చెపుతాం)వేములవాడ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన సదరం శిబిరాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్థో వైకల్య నిర్ధారణ పరీక్షలు చేస్తుండగా, కలెక్టర్ పరిశీలించారు. ఈ రోజు ఎందరికి పరీక్షలు చేశారో వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య ను అడిగి తెలుసుకున్నారు. 36 మందికి గానూ 33 మందికి చేసినట్లు కలెక్టర్ దృష్టికి డాక్టర్ తీసుకెళ్లారు. ఇక్కడ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ అనిల్ కుమార్, డీఆర్డీవో ఏపీఎం పాపారావు తదితరులు పాల్గొన్నారు.

### సిరిసిల్లలో..

ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సిరిసిల్లలో ఆర్థో వైకల్య నిర్ధారణ పరీక్షలకు 55 మంది దరఖాస్తు చేసుకోగా, 49 మంది హాజరు అయినట్లు ఆర్ఎంఓ సాయి కుమార్ తెలిపారు. శిబిరంలో డిప్యూటీ సూపరింటెండెంట్ సంతోష్ కుమార్, ఎముకల వైద్య నిపుణురాలు డాక్టర్ సాధన తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల నూతన కార్యవర్గం ఎన్నిక



సిరిసిల్ల, సెప్టెంబర్ 10(నిజం చెపుతాం) సిరిసిల్ల స్థానిక బాలికల పాఠశాల గీతా నగర్ లో మంగళవారం రోజున జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగాపి.అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా బడుగు రాజశేఖర్, కోశాధికారిగా డి.అర్చన లను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.శోభన్ బాబు గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.నవీన్ కుమార్ గారు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బి.వేణుగోపాల్ గారి ఆధ్వర్యంలో ఎన్నిక పత్రాన్ని అధ్యక్షులు అంజన్న గారికి అందజేశారు ఇట్టి కార్యక్రమంలో మురళి నాయక్, స్థానిక పిడి లు , టి.సురేష్,డి రవికుమార్,ఎల్.దేవిడ్సన్,సుధాకర్ , కృష్ణ హరి , ప్రేమ్ కుమార్, సాయి సుధాకర్, జగిత్యాల జిల్లా సాఫ్ట్ బాల్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ఇతర సీనియర్ సాఫ్ట్బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు

# వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల జేఏసీ పోరాట ఫలితంగానే ముఖ్య మంత్రి ఉపాధి ప్రకటన

## - ముఖ్యమంత్రి గారు పవర్లూమ్ కార్మికులకు ఉపాధి కల్పిస్తామని ప్రకటించడం హర్షనీయం:



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 9, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గల బివైనగర్ లోని అమృతలాల్ శుక్లా కార్మిక భవనంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ముశం రమేష్ మాట్లాడుతూ నిన్నటి రోజు హైదరాబాద్ లో జరిగిన చేనేత సభలో సిరిసిల్ల పవర్లూమ్ కార్మికుల ఉపాధి నిమిత్తం కోటి 30 లక్షల చీరలు దాదాపు 8 కోట్ల పైచిలుకు మీటర్ల ఆర్డర్లు ఇస్తామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రకటించడం హర్షనీయమని, పవర్లూమ్, అనుబంధ రంగాల కార్మికులందరి తరపున ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కార్మికులకు ఉపయోగ పడాలంటే వెంటనే వర్కర్ టు ఓనర్ పథకంలో భాగంగా పెద్దూరు శివారులో నిర్మాణం పూర్తయిన లివింగ్ పార్కు గ్రూపు వర్క్ షెడ్లలో వెంటనే లూమ్స్ వేయించి కార్మికులకు అందించి ప్రభుత్వం ఉత్పత్తి చేస్తున్న ప్రభుత్వ ఆర్డర్ వస్త్రాలను కార్మికులతో ఉత్పత్తి చేస్తే కార్మికులకు మేలు జరుగుతుందని ఈ విధంగా చేయడం వలన కార్మికుల ఆత్మహత్యలు నివారించ వచ్చని గత ప్రభుత్వం మాదిరిగానే ఆర్డర్ ఇచ్చి ఉత్పత్తి చేయిస్తే యజమానులకే లాభం జరుగుతుందే తప్ప కార్మికులకు శాశ్వత పరిష్కారం దొరకదని ఈ విషయంపై ప్రభుత్వం అధికారులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించాలని స్థానిక పార్లమెంటు సభ్యులుగా సిరిసిల్ల నేతన్నల ఓట్లతో గెలిచి కేంద్ర మంత్రిగా కొనసాగుతున్న బండి సంజయ్ గారు కూడా బాధ్యత తీసుకొని కేంద్ర ప్రభుత్వం నుండి పెద్ద మొత్తంలో ఆర్డర్లు ఇప్పించి కార్మికులకు నిరంతరము ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వం ఇతర రాష్ట్రాల కంటే తక్కువ కరెంటు చార్జీలు ఉండేలా నిర్ణయం చేయాలని అన్ని రకాల లూమ్స్ కు నాలుగో కేటగిరీ కింద కేటాయించి సబ్సిడీ అందించాలని అప్పుడే మార్కెట్ పోటీకి తట్టుకొని ప్రైవేట్ వస్త్రాల ఉత్పత్తులు జరిగే అవకాశం ఉన్నదని దీని వలన వస్త్ర పరిశ్రమ అభివృద్ధి చెల్లి కార్మికులకు నిరంతరం ఉపాధి దొరుకుతుందని కరెంటు చార్జీలను ప్రభుత్వం వెంటనే తగ్గించేలా నిర్ణయం చేయాలని అన్నారు. సిరిసిల్లలో గత కొన్ని నెలలుగా పని లేక కార్మికులు పూట గడవడం కోసం మైక్రో ఫైనాన్స్, బంధన్ బ్యాంక్ లాంటి ప్రైవేట్ బ్యాంకులలో అప్పులు తీసుకువచ్చి కట్టలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో చేనేతకే కాకుండా పవర్లూమ్ కార్మికులు ప్రైవేట్ బ్యాంకులలో తీసుకున్న రుణాలకు కూడా రుణమాఫీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. 2023 సం! బతుకమ్మ చీరల 10% యారన్ సబ్సిడీ తగ్గించకుండా దసరా లోపు కార్మికులకు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ, సిరిమల్ల సత్యం, ఉడుత రవి, నక్క దేవదాస్, బెజుగం సురేష్, స్వర్గం శేఖర్, బింగి సంపత్, సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు..



చందుర్తి సెప్టెంబర్ 10(నిజం న్యూస్): చందుర్తి మండలం ఆశీరెడ్డిపల్లి గ్రామం లో తాజా మాజీ సర్పంచ్ అంచ సుమా శ్రీహరి రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ముగ్గురు లబ్ధిదారులకు సిఎంఆర్ ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏదైనా అనారోగ్య సమస్యలతో బాధపడేవారికి వైద్య ఖర్చులకు గాను ప్రభుత్వం ద్వారా ఆర్థిక తోడ్పాటును అందించడం జరుగుతుంది అని అన్నారు. ఇంకా ఎవరైనా అలాంటి ఇబ్బందులతో ఉంటే హాస్పిటల్ బిల్లులు తీసుకొని వస్తే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకు వెళ్లి లబ్ది చేకూరేలాగా చూస్తామని అన్నారు. లబ్ధి దారులు మాట్లాడుతూ పేద కుటుంబాలయినా మాకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించడానికి కృషి చేసినటువంటి ప్రభుత్వ పెద్దలకు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి అలాగే స్థానిక నాయకులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొజ్జ మల్లేశం, బొజ్జ రాజయ్య, జంగ సాగర్ రెడ్డి, బొజ్జ దేవయ్య, కట్కూరి దేవయ్య, గుంటుక అనిల్, మెరుపుల రాజు, మూల మహేందర్, నందేళ్ల భూమరాజు, ఇళ్ళందుల బద్రి, తీగల శ్రీను, బొజ్జ గంగరాములు, కట్కూరి దేవరాజు, ఈసరి రవి తదిరులు పాల్గొన్నారు...

# చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



ఇల్లంతకుంట సెప్టెంబర్10( నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండలం కందికట్కూరు గ్రామంలో చిట్యాల చాకలి ఐలమ్మ తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత.తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత.సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి.ఆంధ్ర మహాసభ సభ్యురాలు.చాకలి ఐలమ్మ వర్ధంతి ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షులు పైడిరాజు మాట్లాడుతూ వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో 1895, సెప్టెంబరు 26న చాకలి ఐలమ్మ జన్మించింది. రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది ఐలమ్మ.అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా 'దొరా' అని ఉత్పత్తికులాల చేత పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో చాకలి ఐలమ్మ ముందంజలో ఉన్నారు. దొర ఈ భూమినాది.పండించిన పంటనాది.తీసుకెళ్లడానికి దొరెవ్వడు.నా ప్రాణం పోయాకే ఈ పంట,భూమి మీరు దక్కించుకోగలరు.అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ. తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ జయంతి ఉత్సవాలను అధికారికంగా.నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ ముత్యం అమర్ .యాసతిరుపతి. అనిల్. లచ్చయ్య. శ్రీనివాస్.శ్రీనివాస్. పరుశరాములు.అంజయ్య. నరేష్.రవి.రాజ్ కుమార్.పోచయ్య.మహేష్.నాగరాజు. భూమయ్య.భీమయ్య. బాలయ్య.తదితరులు పాల్గొన్నారు

# పదిహేను క్వింటల్ల రేషన్ బియ్యం పట్టివేత ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు:

## - మూడు ఆటోలు స్వాదీనం:



తంగళ్లపల్లి, సెప్టెంబర్ 10, (నిజం చెపుతాం)తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారు అనే సమాచారం మేరకు తేదీ 09.09.2024 రోజున తంగళ్లపల్లి పోలీస్ వారు, సిసిఎస్ పోలీస్ వారు కలిసి జిల్లేల గ్రామంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న 3 ఆటోలను పట్టుకున్నారు. వాటిలో ఉన్న 15 కింటాల్ ల రేషన్ బియ్యం పట్టుకొని మూడు ఆటోలు స్వాదీనం చేసుకున్నామని తంగళ్ళపల్లి ఎస్సై డి.సుధాకర్ తెలిపారు. పోలీస్ లు పట్టుకున్న ఆటోల వివరాలు 1. ఆపే ఆటో బి.నం ఎ.పి 23%శ%7166 2. జజాజ్ ఆటో బి.నం టి.ఎస్36టి0396 3. ఆపే ట్రాలీ ఆటో బి.నం ఎ.పి15టి.ఆర్553, నిందితుల పేర్లు 1. కర్రే సంతోష్ సన్నాఫ్ రఘుపతి ఆర్/ఓ రామంచ గ్రామం, చిన్న కోడూర్ మ%శీ%డల్.2. కర్రే వెంకటేష్ సన్నాఫ్ యాదగిరి ఆర్/ఓ రామంచ గ్రామం, చిన్న కోడూర్ మ%శీ%డల్, 3. పర్వతం ప్రవీణ్ సన్నాఫ్ రాజు, ఆర్/ఓ జిల్లెల వీరు తక్కువ ధరకు వివిధ గ్రామాలలో రేషన్ బియ్యం కొని ఎక్కువ రేట్ కి అమ్ముతున్నారు వీరు కొన్న రేషన్ బియ్యం ను మోహినికుంట గ్రామానికి చెంధీన కనుకయ్య, ఇబ్రహీంనగర్ గ్రామానికి చెందిన అనారసి.సంపత్, జిల్లెల గ్రామానికి చెందిన పాండు అను వ్యక్తులకు అమ్ముతున్నారని వారి పైన కూడా కేసు నమోదు చేయడమయినది. ఎవరైనా అక్రమంగా పిడిఎఫ్ బియ్యం కలిగి ఉన్న లేదా కొన్న వెంటనే తంగళ్ళపల్లి పోలీసులకు నేరుగా లేదా ఫోన్ ద్వారా తెలపాలని అట్టి సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# చందుర్తిలో ఓపెన్ జిమ్ కల నెరవేరనుంది



చందుర్తి సెప్టెంబర్ 10(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రంలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ 5 లక్షలు రూ. నిధులు మందులు చేశారు... నిధుల మంజూరుకు కృషి చేసిన స్థానిక కాంగ్రెస్ నాయకులకు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి చందుర్తి గ్రామ యువకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు

# మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 10 సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, తెలంగాణ ప్రజలకు స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ - స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డిచాకలి ఐలమ్మ ధైర్యం, తెగువ చూపుతూ ఆనాటి దేశ్ ముఖులు, రజాకార్ల గుండెల్లో భయం పుట్టించిందని, మహిళలకు స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఒకవైపు సాయుధ పోరాటం చేస్తూనే, మరోవైపు అమ్మ లాగా ఉద్యమకారులకు అన్నం పెట్టి ఆదరించిన మహనీయురాలని పేర్కొన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా వనపర్తి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ రజాకార్ల కాలంలో రైతుల పట్ల, మహిళల పట్ల జరిగిన దౌర్జన్యాలకు ఎదురొడ్డి కొట్లాడారని, ప్రజల్లో అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడటంలో స్ఫూర్తిని నింపారని కొనియాడారు. అనాడు నిరంకుశ నిజాం రజాకార్లను, దేశ్ ముఖులను ఎదుర్కొన్నదని అన్నారు. నిజాం పాలన, విస్నూరు దేశ్ ముఖ్ కి వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు ఐలమ్మ అని అన్నారు.సంఘ నాయకులు, అధికారులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలక్టర్ రెవెన్యూ యం. నగేష్, బి.సి. సంక్షేమ శాఖ అధికారి బి సుబ్బా రెడ్డి, సంఘం నాయకులు పాలకొండ సత్యనారాయణ, టి. ఆంజనేయులు, జి.జే .శ్రీనివాసులు, శ్రీనివాసులు, డి. చంద్ర శేఖర్, గంధం నాగరాజు, ఆంజనేయులు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రజకుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది:-ఎమ్మెల్యే మెగా రెడ్డి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 10 రజకుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందని, వనపర్తి నియోజకవర్గ పరిధిలోని రజకుల సమస్యల పరిష్కారాన్ని తాను ఎల్లవేళలా సహకరిస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారు.వనపర్తి బస్టాండ్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో ఎంఎల్ఏ పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులకు కావలసిన దోబి గట్ల ఏర్పాటు, సంఘ భవనాల నిర్మాణం ఇతరత్రా సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తానని పేర్కొన్నారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వెంకటయ్య, ఖిల్లా ఘనపురం సింగిల్ విండో డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి చరణ్ రెడ్డి, వనపర్తి నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, రజక సంఘం సభ్యులు జీజే శ్రీనివాసులు, సత్యాశీల రెడ్డి, పట్టణ ప్రముఖ వైద్యులు పగూడాల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్స్ నక్క రాములు భాష నాయక్ సత్యం సాగర్, విభూది నారాయణ, శరవంద శ్యాం కుమార్, వినోద్ గౌడ్ కూరగాయల రవి షఫీ చుక్క రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తబిత ఆశ్రమ పిల్లలకు దుప్పట్ల పంపిణీ



రామగుండం సెప్టెంబర్ 10, నిజం న్యూస్. రామగుండం ఎా రి ( శా వి ం క్ కేంద్రంలోని, తబిత ఆశ్రమ పిల్లలకు మేకల శ్రీధర్ యాదవ్ జన్మదినం సందర్భంగా.. దుప్పట్ల పంపిణీ.స్థానిక రామగుండం పట్టణం లోని, తబిత ఆశ్రమంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి నాయకులు నాగుల శివకుమార్ ఆధ్వర్యంలో.. ఎన్ సీ పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాగుల శివకుమార్ మొదటగా కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం బాలలకు దుప్పట్లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో నాగుల శివకుమార్ మాట్లాడుతూ..ఎన్ సీ పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్,జన్మదినం సందర్భంగా రామగుండంలోని తబిత అశ్రమంలోని పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని,దేవుని ఆశీస్సులతో రాబోవు కాలంలో మేకల శ్రీధర్ యాదవ్ ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ సీ పీ విద్యార్థి నాయకులు కుమ్మరి నాగార్జున,అక్కపెల్లి చంద్రశేఖర్, ఆజాద్,సుందిళ్ల సూర్య మహదేవ్,బండ గోపిచంద్,ఎర్రోళ్ల భరత్,మహేష్, మణిదీప్,తబిత ఆశ్రమ నిర్వాహకులు వీరెందర్ లతో పాటు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ



రామగుండం సెప్టెంబర్ 10,నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెంద్యాల మహేష్ ఆధ్వర్యంలో.. రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్ ఎస్ రాజ్ ఠాకూర్ మరియు అడిషనల్ డీసీపీ ఫర్ అడ్మిన్ సి రాజు,ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి పెద్ద ఎత్తున నినాదాలు చేసి,ఘన నివాళి అర్పించడం జరిగింది.అనంతరం రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్ ఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. ఆత్మగౌరవానికి ప్రతీక తెగింపుకు నిలువెత్తు నిదర్శనం.రజాకారులను విసునూరు దొరలను ఎదిరించి కొట్లాడి ఆత్మగౌరవానికి ప్రతీక ఎగురవేసిన ఆడబిడ్డ వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు.ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో అణగారికిన వర్గంగా ఉన్న,రజక జాతి అభ్యున్నతి కొరకు ప్రతి ఒక్కరు పని చేయాలని తప్పకుండా రామగుండం నియోజకవర్గం లో ఉన్నటువంటి ప్రతి సమస్యను పరిష్కరించి,రజకుల పెద్దన్నగా ముందుంటానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్ ఎస్ రాజ్ ఠాకూర్,అడిషనల్ డీసీపీ సి.రాజు,రజక సంఘం జిల్లా అధ్యక్షులు పెంద్యాల మహేష్,కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు,కార్పొరేటర్ బొంతల రాజేష్,44వ డివిజన్ కార్పొరేటర్ ముస్తఫా,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి,మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీటి బాలరాజు,కార్పొరేటర్ కలవల శిరీషసంజీవ్,బీసీ సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు గట్ల రమేష్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పారాపు,శ్రీనివాస్ రజక సంఘం నాయకులు మామిడి సతీష్,గడ్డం శ్రీనివాస్ జనగామ సాయిలు,వెదిర కొండయ్య,బండి లక్ష్మణ్,ఇజ్జగిరి, కొమురక్క,దావనపల్లి రాజేశం,కరాటే రాజేశం, నగునూరి శంకర్,పూసల లింగమూర్తి,గూడేపు రామచందర్,జాలిగపు ఐలయ్య,నడిగట్టు పోచం, స్వరూప ముక్కెర,శ్రీనివాస్ పూసాల,కృష్ణ మామిడి కుమార్,వడ్లూరి దేవయ్య, రాగుల రమేష్,వైనాల సతీష్,జాలిగం అశోక్, మాచర్ల రవికాంత్, రామడుగు రాములు, పైడి రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జా కవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు



రామగుండం సెప్టెంబర్ 10, నిజం న్యూస్. ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి వ్రరన్కరి%శీ%చుకొని, సోమవారం అన్ రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ%శీ%లో మున్సిపల్ కమిషనర్ సి హెచ్. శ్రీకాంత్ ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్,సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్,ఆర్ ఐ శంకర్ రావు,సీనియర్ అకౌంటెంట్ రాజ్ కుమార్,నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ సమరానికి ధృవ తారగా నిలిచిన ఐలమ్మ



గార్ల, సెప్టెంబర్ 10, నిజం న్యూస్:- తెలంగాణ పేరును చరిత్ర పుటల్లో శిలాక్షరాలుగా మార్చిన వీరతెలంగాణ సాయుధ సమరానికి ధృవతారగా నిలిచిన మహిళ వీర నారి చాకలి ఐలమ్మ అని సిపిఎం జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, కందునూరి కవిత లు అన్నారు. స్దానిక మంగపతిరావు భవనంలో వర్ధంతి సభను, మంగళవారం సిపిఎం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ భూస్వామ్య అనుసరిస్తున్న వెట్టి చాకిరీ పై ఐలమ్మ చేసిన పోరాట స్పూర్తి తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల నాయకులు కందునూరి కవిత, భాగం లోకేశ్వరావు, ప్రవీణ్, బిక్షం, కోటయ్య, రాంబాబు, సాయి తదితరులు ఉన్నారు.

# పెద్దపల్లి లో వినాయక మండపాలను సందర్శించిన రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్

రామగుండం సెప్టెంబర్ 10,నిజం న్యూస్. రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని,వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని,అన్ని మతాల ప్రజలు ఐక్యతతో సామరస్యంగా పండుగలు జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమీషనర్,ఎం శ్రీనివాస్ ఐపిఎస్,ఐజీ సూచించారు.పెద్దపల్లి జోన్ పెద్దపల్లి పట్టణ కేంద్రం జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాన్ని సోమవారం రాత్రి సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించి నిర్వహకులకు పలు సూచనలు చేశారు. రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో హెూంగార్డ్ స్థాయి అధికారులు నుండి ఉన్నత అధికారుల వరకు వినాయక చవితి రోజు నుండి వినాయక నిమజ్జనం శోభయాత్ర రోజు చివరి విగ్రహం నిమజ్జనం చేసి అందరూ క్షేమంగా ఇంటికి వెళ్లే వరకు రాత్రి పగలు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ అన్ని మతాలవారు సామరస్యంగా ఉండి ఒకరి మతాన్ని ఒకరు గౌరవించుకుంటూ ఐక్యతతో ఉంటూ అందరు కలిసి ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని అన్నారు.నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన నిబంధనలు,ఆంక్షలు పాటించాలని,ఏలాంటి



గొడవలు,అవాంఛనీయ సంఘటనలు,ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు.అధికారులకు బందోబస్తు,పెట్రోలింగ్



పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.సీపీ వెంట పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్,పెద్దపల్లి ఏసీపీ కృష్ణ,పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్,పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్,పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు ఉన్నారు.

# బయ్యారం మండలం లోఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

బయ్యారం :సెప్టెంబర్. 10.(నిజం చెపుతాం)చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత.తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత.సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైట్కర్యశాలి ఆంధ్ర మహాసభ సభ్యురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని, బయ్యారం గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.చాకలి ఐలమ్మ వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో 1895, సెప్టెంబరు 26న ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించింది. వీరిది వెనుకబడిన కుటుంబం, చాకలి కులవృత్తే వారికి జీవనాధారం. పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది. వీరికి ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె. 1940-44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది ఐలమ్మఅగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా 'దొరా' అని ఉత్పత్తికులాల (బీసీ కులాల) చేత పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు. దొరా అని పిలువకపోతే ఉన్నతకులాలతో పాటు వారి అనుంగు ఉంపుడుకత్తెలలో కూడా ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాలలో బయటకు వచ్చేది. వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విరుచుకుపడేవి. తమను



దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి, దగ్గరుండి ఆఘాయిత్యం చేయించేవారు. ఈ భూమినాది... పండించిన పంటనాది... తీసుకెళ్లడానికి దొరెవ్వడు... నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు.. అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ.ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985 న అనారోగ్యంతో మరణించింది. పాలకుర్తిలో ఐలమ్మ స్మారక స్థూపం, స్మారక భవనాన్ని సిపిఎం పార్టీ వారు ప్రజల విరాళాలతో నిర్మాణం చేశారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో 2015 సెప్టెంబరు 10న పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందకారత్ ఆవిష్కరించారు.తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించి 2022 సెప్టెంబరు 22న ఉత్తర్వులు జారీ చేసింది.ఈ కార్యక్రమం లో లోకుంట్ల సోములు, రవి, నర్సయ్య, గట్టు. మహేష్.మచ్చ. యాకయ్య, మాదారపు. రాములు,లక్ష్మయ్య, చిన్న రమేష్, పెద్ద రమేష్, సరిత, ఉమా. వెంకమ్మ, లచ్చుమ్మ, సోమమ్మ, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# రావిరాల గ్రామంలో ప్రజలకు స్వచ్ఛంద సంస్థల ద్వారా నిత్యవసర సరుకుల పంపిణీ

### - మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్, మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10,( నిజం న్యూస్) మహబూబాబాద్ నియోజకవర్గంలోనినెల్లికుదురు మండల కేంద్రంలోని రావిరాల గ్రామంలో మంగళవారం విద్య హెర్బ్స్ సంస్థ ఫౌండర్ కె,శ్యామ్ ప్రసాద్ సహకారం తో 120 మంది కుట్టుంబలకు, ఇటీవలే కురిసిన భారీ వర్షాల కారణంగా చెరువు కట్ట తెగిపోవడంతో రావిరాల గ్రామం మొత్తం అతలాకుతలం అవడం వల్ల ప్రజలు రైతులు భారీగా పంట నష్టం ఆస్తి నష్టం పశు నష్టం జరగడంతో చెల్లించి పోయిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్, తదుపరి రోజు నుండి ఆ గ్రామంలో విస్తృతంగా పర్యటించి మంత్రులతో కలెక్టర్లతో ఎస్పీలతో నిత్యం ఆ గ్రామాన్ని పర్యవేక్షిస్తూ సర్వే నివేదికనను గమనిస్తూ, ఈ భారీ వర్షాల వల్ల నష్టపోయిన పేద ప్రజలకు రైతులకు అండగా నిలుస్తూ గ్రామంలోని నష్టపోయిన కుటుంబాలకు సహాయం అందించే విధంగా హైదరాబాదులోని ఎన్జీవోస్, సంస్థల ద్వారా, ప్రవేట్ స్వచ్ఛంద సంస్థల ద్వారా గత రెండు రోజుల నుండి సుదీర్ఘ చర్చలు నిర్వహించి రావిరాల గ్రామంలోని ఒక్క కుటుంబానికి 3,500 చొప్పున నిత్యవసర సరుకులను రెండు నెలలకు గాను సరిపడే విధంగా నిత్యావసరా వస్తువులనుఅందిస్తున్నామన్నారు. కొందరు నాయకులు వారి రాజకీయ లాబ్ది కోసం ప్రజల దగ్గరకు వచ్చి ఫోటోలకు ఫోజులిస్తూ టూరిస్టులు లాగా వెళ్తున్నారని దయచేసి అలాంటి మానుకొని రాజకీయాలు చేయకుండా ప్రజలు ఇబ్బందులో ఉన్నారు,వారిని ప్రతి




ఒక్క నాయకుడు, ప్రజలు కూడా స్వచ్ఛంద సంస్థల వారు ఈ యొక్క గ్రామాన్ని పూర్తిస్థాయిలో ఆదుకోవాలని వేడుకున్నారు.ప్రభుత్వంలోని పలు మంత్రులతో సుదీర్ఘ చర్చలు నిర్వహించే భారీగా నష్టపోయినటువంటి ఈ యొక్క గ్రామాన్ని ఆదుకోవాలని తక్షణమే వారికి సహాయ సహకారాలు అందించాలని కోరడంతో వెంటనే స్పందించిన పలు శాఖకల మంత్రులు, ప్రభుత్వం నుండి రావిరాల గ్రామానికి నిత్యవసర సరుకులను ఒక ట్రక్కుద్వారాపంపిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నెలకుదురు మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి , కాసం లక్ష్మారెడ్డి , ఏదెళ్ల యాదవ రెడ్డి , డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ , వైస్ ఎంపీపీ మాజీ వెంకటేష్ , గ్రామ నాయకులు, వెంకట్ రెడ్డీ, యాకన్నా, అశోక్, యూత్ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పార్టీ శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల కోసం మండల అత్యవసర రివ్యూ మీటింగ్..

### - కార్యక్రమంలో పాల్గొ న్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10,( నిజం న్యూస్) భారీ వర్షాల వళ్ళ నష్టపోయిన టువంటి ప్రజల, రైతన్నల కోసం మండల అత్యవసర రివ్యూ మీటింగ్ కార్యక్రమంలొమంగళవారం పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్ ,నిత్యం ప్రజల మధ్యలో ఉండండి ప్రజల కోసం పని చేయండి, ఆదమరిస్తే వేటు తప్పదు.నెల్లికుదుర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో భారీ వర్షం వరద ప్రవాహానికి నష్టపోయినటువంటి ప్రజలను, రైతుల గురించీ సంబంధిత అధికారులతో అత్యవసర రివ్యూ మీటింగ్ నిర్వహించిన మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్. ఈ కష్ట కాలంలో ప్రతి అధికారి ప్రజలకు రైతులకు అండగా నిలవండి, నష్టపోయిన ప్రతి ఇంటి గడపకు వెళ్ళండి, గ్రామాల్లో తాగునీటి సమస్య ఉండకూడదు. తక్షణమే చొరవ చూపండి.గ్రామంలో ఉన్నటువంటిరైతులుగానినష్టపోయినటువంటి ప్రజలు గాని నాకు కాల్ ఫోన్ చేసి ఫిర్యాదు అయితే మాత్రం ఆ గ్రామ అధికారుల పైన మండల అధికారుల పైన సీరియస్ యాక్షన్ ఉంటుందన్నారు, వారికి మెమోలు జారీ చేస్తామన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి ఒక్క అధికారి అనగా వైద్యా, విద్యుత్, రెవెన్యూ, మిషన్ భగీరథ , అగ్రికల్చర్ ,ఆర్ అండ్ బి గ్రామ సెకరెట్రిలతో,ఈ సమావేశంలో మాట్లాడుతూ, గత కొద్ది రోజులనుండిమహబూబాబాద్ నియోజకవర్గంలో భారీ స్థాయిలో వర్షపాతం నమోదవడం భారీ వర్షాల వల్ల చెరువుల గొలుసు కట్టాలు తెగిపోవడంతో గూడూరు మండల కేంద్రం లోని గ్రామలలో ఉన్నటువంటి ప్రజలు అలాగే రైతులు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని అలాగే వారు వారి జీవన గమనాన్ని పూర్తిగా కోల్పోయారని, అదే విధండగ వరదలతోనష్టపోయినటువంటి బాధితులు ఎడ్లు గాని గొర్రెలు గానీ పంట పొలాలు గాని ఆస్తి నష్టంగానీ ఇతర నష్టాలని క్షుణ్ణంగా




సంబంధిత అధికారులు గ్రామ ప్రజలు ఎమ్మార్వోల , సంబంధిత ఏఈ, తో డి ఈ తో సర్వే చేపించుకొని పూర్తి నివేదికను సమర్పించాలన్నారు,వర్షాలు వరదల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని భారీ వర్షం వరద ప్రవాహానికి నష్టపోయిన ప్రజలు రైతుల గ్రామాల్లో సమస్యలపై సంబంధిత అధికారులతో అత్యవసర సమీక్ష సమావేశం ఏర్పాటు చేశానని అధికారులు నిత్యం ప్రజల మధ్యలో ఉండాలని ప్రజల కోసం పనిచేయాలని ఆదమరిస్తే వేటు తప్పదని హెచ్చరించారు. ముఖ్య సమస్యలు ఉన్న నీటిపారుదల పీర్, అర్, అండ్ బీ, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఆరు రోజులుగా కొన్ని తండాల్లో గ్రామాల్లో తాగునీటి సమస్య ఎక్కువ ఉండడంతో సంబంధిత నీటిపారుదల అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు,గ్రామాల్లో పరిశుద్ధ పనులు వైద్య సేవలు విద్యుత్ తాగునీటి సరఫరా రహదారుల మరమ్మత్తుల విషయంలో అధికారులు బాధ్యతయుతంగా వ్యవహరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు యూత్ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతర శాశ్వత అభివృద్ధి పనుల ప్రతిపాదనలను సిద్ధం చేయాలి



**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మేడారం జాతర శాశ్వత అభివృద్ధిపనులప్రతిపాదనలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి , దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ మేడారం జాతర అభివృద్ధి పనుల ప్రతిపాదనలను త్వరితగతిన సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల కోసం ఏర్పాటు చేసే క్యూ లైన్ లలో త్రాగు నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని , అదే విధంగా క్యూ లైన్ లో ఉండే భక్తులకు నిడ సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని, గద్దెల ప్రాంగణంలో నీరు నిల్వ ఉండకుండా, పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని, ప్రభుత్వ సెలవులలో జాతరకు వచ్చే భక్తులకు అని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అధికారులు ప్రణాళిక బద్దంగా సమయపాలన పాటిస్తూ పనులు పూర్తి చేయాలని సూచించారు.అనంతరం మేడారం పూజారులు జిల్లా కలెక్టర్ ను, అదనపు కలెక్టర్ లను శాలువాతో సత్కరించి అమావార్ల బంగారం అందించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి రాజేందర్ , తాడ్వాయి మండల తహసిల్దార్ రవీందర్ , మేడారం పూజరులు , తదితరులు పాల్గొన్నారు.

## జిసిసి డిపోను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి



ఏటూరునాగారం సెప్టెంబర్10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ప్రాజెక్టు అధికారి ఐటీడీఏ ఏటూరునాగారం క్రింద చూప బడిన విద్యా సంస్థలు, జిసిసి కార్యాలయం మరియు జిసిసి డిఆర్ డిపోని తనిఖీ చేశారు.1. గిరిజన సంక్షేమ గురుకులం డిగ్రీ కళాశాలలో ఫ్లోరింగ్, రూఫ్ లీకేజీ, డీవీడింగ్ మరియు బుష్ క్లియరెన్స్ మరియు డైనింగ్ హాల్ అవసరాల ఏర్పాటుతో సహా మరమ్మతు పనుల పురోగతి కోసం. 2. జిసిసి డివిజనల్ కార్యాలయం, జిసిసి డిఆర్డిపోచిన్నబోయినపల్లి మరియు డిఆర్ డిపో మేడారం క్లిష్టమైన మరమ్మతులు చేపట్టడం. అంతేకాకుండా, కార్యాలయ నిర్వహణ, ఫైల్ నిర్వహణ, రికార్డులను క్రమబద్ధీకరించడం, వాహనాల మరమ్మతులు మరియు స్క్రాప్ అంశాలు ధృవీకరించబడ్డాయి మరియు ఈ విషయంలో అవసరమైన దిశను జీసిసి సిబ్బందికి అందించారు. 3. అంతేకాకుండా, ఏదైనా శిథిలావస్థలో ఉన్న భవనాలు, కాంపౌండ్ వాల్స్ ఉల్లంఘనలు మరియు విద్యుత్ భద్రతా పారామితుల కోసం ఐటిడిఎ యొక్క ఎం. రాజ్‌కుమార్ సిబ్బంది క్వార్టర్స్ కూడా పర్యవేక్షిస్తున్నారు. డి. వీరభద్రం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-టిడబ్ల్యు, శ్రీ ఎం. రాజ్‌కుమార్, స్టాటిస్టికల్ ఆఫీసర్ ఐటిడిఎ, హరిసింగ్ రీజనల్ కోఆర్డినేటర్ గురుకులం, జి.దేశీరామ్ అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, జి. ప్రతాప్ రెడ్డి డివిజనల్ మేనేజర్ జిసిసి,జి.దేవు మేనేజర్ జిసిసి, ఈ తనిఖీలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-టిడబ్ల్యు ప్రశాంత్ రెడ్డికూడాపాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్నీ పరామర్శ, ఆర్థిక సహాయం..

**- ములుగు జిల్లా బిఆర్ఎస్ నాయకులు జంపన్న**



ఏటూరునాగారం(తాడ్వాయి) సెప్టెంబర్10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు భూక్య జంపన్న ఆధ్వర్యంలో తాడువాయి మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య తో కలిసి ఇటీవల తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన జెరిపోతుల మల్లికార్జున్ (38) ఇటీవల కూరసిన భారీ వర్షాలకు ప్రమాదవశాత్తు వాగులో గల్లంతయి మృతి చెందడం జరిగింది ఆ విషయాన్ని తెలుసుకున్న భూక్య జంపన్న వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి నిత్య అవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది.అలాగే భూక్య జంపన్న మాట్లాడుతూ మీకు ఎటువంటి కష్టం వచ్చినా అండగా పార్టీ మీకు తోడుగా ఉంటదని అదేవిధంగా నా వంతుగా మీకు ఎల్లవేళలా సహాయం చేస్తానని మృతుని కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు పీరిల్ల నరేష్, కొత్తూరు గ్రామ అధ్యక్షులు గజ్జల మహేష్, నాయకురాలుపూర్రిస్వరూప,సీనియర్‌నాయకులుసారన్న,వసంతరావు,రాజబాబు,నర్సింగరావు,నవీన్, పోరిక శ్యామల్ నాయక్, దారావత్ రాజకుమార్, యుషుబ్, నేరెళ్ల శ్రీకాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భయం గుప్పిట్లో రామన్నగూడెం...

**- ఏ క్షణాన ఏమి జరుగుతుందో అని బిక్కు, బిక్కుమంటున్న గ్రామస్థులు..**

ఏటూరునాగారం(రామన్నగూడెం) సెప్టెంబర్10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రక్షణాలేని రక్షణ కవచం, గోదావరి భారీ వరద ప్రవాహ కోతకు గురై చివరి అంచుల్లో నిలపడిన కరకట్ట ఏ క్షణాన ఏమవుతుందో అని భయం గుప్పిట్లోగ్రామప్రజలు,ప్రభుత్వాలు మారినా పాలన మారడం లేదు.గడిచిన ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించిన లోతట్టు ప్రాంతమైన రామన్నగూడెం గ్రామానికి భారీగా నిధులు కేటాయించి రక్షణ వలయంగా కరకట్టను నిర్మించాలన్న సాక్ష్యత్తు అప్పటి ముఖ్యమంత్రి ఆదేశాలు భేఖాతారు. ఈ ప్రభుత్వం లో అయిన పాలనమారుతుందని , లోతట్టు ప్రాంతమైన మా ఊరి సమస్య తీరుతుందని ఆశతో ఎదురుచూసిన మాకు నిరాశే ఎదురవుతుంది అని ఆగ్రహంతో ఆవేదన వ్యక్తం చేసిన రామన్నగూడెం గ్రామస్తులు. గోదావరి పెరిగినప్పుడు అధికారులు వస్తున్నారూ కానీ శాశ్వత పరిష్కారం మాత్రం చేయడంలేదని వారి బాధను వెలబోశారు. వానాకాలం మొదలైనప్పటినుండి పలుమార్లు గోదావరి వరద వచ్చిన విషయం ప్రభుత్వ అధికారులు, మంత్రులు, కలెక్టర్ల దృష్టిలో ఉన్నప్పటికీ ఎందుకు శాశ్వతంగా పరిష్కరించడంలేదని,ములుగు నియోజకవర్గ స్థానిక మంత్రి చొరవ తీసుకొని కరకట్ట కి రివిట్ మెంట్, గోదావరి అంచున కాంక్రీట్ అప్రోచ్ వాల్ ని పెద్దమొత్తంలో నిర్మించి రక్షణ కవచమైనకరకట్టఎత్తును ,వెడల్పు చెయ్యాలనికోరుతున్నారు.





**నీటిలో కొట్టుకుపోయిన ఇసుక బస్తాలు...**

గోదావరి వరద వచ్చినప్పుడల్లా కోతకు గురైన చోట కొన్ని వేల ఇసుక బస్తాలు నింపి వేసిన కూడా చిన్నపాటి గోదావరి ప్రవహానికేకొట్టుకుపోతున్నాయని ఇలా చాలాసార్లు చేసిన ప్రయత్నం వృధా అయిన ఖర్చు, జీయో ట్యూబింగ్ సిస్టం తో లక్షల రూపాయల వెదురుబొంగులతో ఒరిస్సా రాష్ట్రం నుండి వచ్చిన కూలీలా సహాయం తో చేపించిన పని ఫలితం లేకుండా చేసిందని, తూ, తూ మంత్రం గా చేసిన ఏ పనికూడాఫలితాన్నిఇవ్వలేదని ,ఉన్నఫలంగా కరకట్ట తెగితే భారీగా ప్రాణ,ఆస్తి నష్టాలే కాకుండా గొడ్డు,గోదా వ్యవసాయ భూములు సైతం కోతకు గురవుతాయని ప్రభుతం మీద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం చొరవ తీసుకొని స్థానికి మంత్రి సీతక్క వెంటనే ఏటూరునాగారం మండలంలోనిఏటూరునాగారం వాడ గూడెం నుండి మొదలుకొని మంగపేట పొదుమూరు గోదావరి వరకు కరకట్టను నిర్మించి భారీ కాంక్రీట్ వాల్,అప్రోచ్ ని నిర్మించి లోతట్టు ప్రాంతాల ప్రజల ప్రాణాలు కాపాడాలని గ్రామస్తులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ సర్పంచి యగ్గడి కోటయ్య, దొడ్డ కృష్ణ, చిట్టెం ఆదినారాయణ, కారం పోశాలు,ఆకులలచ్చుబాబు,దొడ్డఆదినారాయణ, ఆకుల సాంబయ్య, పళ్ళ నరేశ్, బొల్లే శ్రీనివాస్,కాగితాల నరసింహులు ఉన్నారు.

# రామగుండం కమీషనరేట్ పరిధిలో 4,656 గణేష్ విగ్రహాల ఏర్పాటు



రామగుండం సెప్టెంబర్ 10,నిజ%శీ% న్యూస్.గణేశ్ మండపాలకు జియో ట్యాగింగ్ ద్వారా భద్రత: పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.రామగుండము పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ పరిదిలో గణేశ్ ఉత్సవాలను,నిమజ్జన శోభ యాత్ర ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందస్తూ పటిష్ఠ చర్యలలో భాగంగా ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ అన్ని వినాయక మండపాల ప్రతిమలకు జియో ట్యాగింగ్ అనుసంధానం చేయడం జరుగుతుందని పోలీసు కమిషనరేట్ పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 2405 మరియు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 2,251 మొత్తం రామగుండం పోలీస్ కమిషనర్ వ్యాప్తంగా 4,656 విగ్రహాలకు,ఈ సంవత్సరం పోలీస్ వారి నిబందనల ప్రకారం ఆన్లైన్ లో అనుమతి తీసుకొన్నారని అని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి ఒక ప్రకటన లో తెలిపారు.ఇందుకోసం పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహించే బ్లూకోర్ట్స్‌సిబ్బంది గణేశ్ మండపాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొల్పిన వినాయక మండపాల వివరాలను పోలీసులు ఆఫ్లైన్ తో పాటు ఆన్లైన్లో తెలుసుకొని ట్యాబ్‌ల ద్వారా సంబంధిత గణేశ్ మండపాల ఫోటోలను తీసుకోవటంతో పాటు,నిర్వాహకులకు సంబంధించి పూర్తి సమాచారాన్ని వెబ్ అప్లికేషన్ ద్వారా క్షేత్రస్థాయిలో జియో ట్యాగింగ్‌కు అనుసంధానం చేయడం జరుగుతుంది. ఇందులో నిర్వాహకులు పాటించాల్సిన నియమాలు,మండపం ఏర్పాటు,నిమజ్జనం ఏరోజు,ఎక్కడ చేస్తారనే వివరాలు,నిమజ్జన సమయం,రూట్ తో పాటు భద్రతా చర్యలపై పర్యవేక్షణ ఉంటుంది. మండపాలకు సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఉన్న బ్లూ కోల్ట్స్,ప్యాట్రో కార్ డేటాను పోలీస్ యాప్ తో కనెక్ట్ చేశారు.ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తినా, సమస్యాత్మక ప్రాంతాలతో పాటు మండపాల వద్ద ఎలాంటి సెక్యూరిటీ సమస్య తలెత్తినా సమాచారం అందిన వెంటనే అప్లికేషన్ లోని లోకేషన్ ఆప్షన్ను నొక్కగానే వెంటనే మండపం ఏర్పాటు చేసిన ప్రాంతం తెలుస్తుంది క్షణాల్లో చేరుకునేందుకు అవకాశం ఉంటుంది అని సిపి తెలిపారు.పోలీస్ అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా



ఉంటూ,ప్యాట్రో కార్,బ్లూ క్లోట్స్ సిబ్బంది,అధికారులు, 24/7 పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది అన్నారు.భక్తికి సంబంధించిన పాటలే ఉండాలి తప్ప ఇతర మతాల వారిని,ఇతర వ్యక్తులను ఇబ్బంది పెట్టే విధంగా,కించపరిచే విధంగా,లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తే విధంగా ఎలాంటి గొడవలు జరిగిన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఏమైనా అనుకోని సంఘటనలు జరిగితే తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు.అదేవిధంగా నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన నిబంధనలు,ఆంక్షలు పాటించాలని,ఏలాంటి గొడవలు,అవాంఛనీయ సంఘటనలు,ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో అన్ అన్ శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 10 (నిజం చెబుతాం,) గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పూనెం వీరస్వామి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రూ.9వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు బుడిగె సతీష్ మాట్లాడుతూ... గ్రామంలో నిరుపేదలకు ఎలాంటి ఆపద వచ్చినా.. ఆదుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్, మాజీ సర్పంచ్ పూనెం యాకయ్య, బత్తుల రామన్న, భూపతి శ్రీను, బొల్లి సారయ్య, దొణికెల రమేష్, మహ్మద్ అలీ, గడ్డం హరికృష్ణ, పూనెం సూరయ్య, పూనెం పెద్ద వీరస్వామి, పూనెం చిన్న వీరస్వామి, లింగయ్య తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 11నుండి 17వరకు తెలంగాణ రైతంగా సాయుధ పోరాట వారోత్సవాలు

**- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి.**




కురవి, నిజం చెపుతాం, సెప్టెంబర్, 10:భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన మహోత్తర తెలంగాణ రైతంగా సాయుధ పోరాట వారోత్సవాలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు.సిపిఐ కురవి మండల కార్యవర్గ సమావేశం పార్టీ కార్యాలయం లో జరగగా ముఖ్య అతిధిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ...దొరల,దేశ్ ముక్ ల దోపిడీ, పీడన, నిజాం రాక్షస పాలనపై సాగిన పోరాటాన్ని,ఆ వీర పోరాటం తో ఏ లాంటి సంబంధం లేని భాజపా,చరిత్రను వక్రీకరిస్తూ మసీపూసి మారేడు కాయలు చేస్తూ,హిందూ ముస్లిం పోరాటంగాచిత్రకరిస్తూ బోగస్ ప్రచారాన్ని నిర్వహించడాన్ని కమ్యూనిస్టులుగా మనం తిప్పి కొట్టి, మట్టి మనుషుల యదార్థ వీరచిత పోరాటాన్ని పెద్ద ఎత్తున సమావేశాల ద్వార ప్రజలకు తెలియజేయాలనీ కోరారు.విసునూరు రామచంద్రారెడ్డి దొర దోపిడీని వ్యతిరేకిస్తూ తన ఇల్లును కమ్యూనిస్టు కార్యాలయంగా మార్చి, కొడుకులను కమ్యూనిస్టు దళ నాయకులు చేసి పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి పీడన, అచివేతకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ 39 వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న,సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య,కన్నే వెంకన్న నిలుగొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కోతల బీభత్సానికి తీవ్ర గాయాలతో మోసం వీరమల్లమ్మ



**- కోతల నుండి కాపాడేవారు ఎవరూ లేరా..**

కురవి, నిజం చెపుతాం, సెప్టెంబర్, 10:కురవి,సీరోల్ మండలంలో గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా ఉన్నది పిల్లలు మహిళలు రోడ్లపైకి వచ్చే పరిస్థితి లేదంటూ గ్రామస్తులు వాపోతున్నారు.రోడ్డుమీదికి వెళ్లాలంటే గ్రామంలోని ప్రజలు కోతల బీభత్సానికి భయభ్రాంతులకు గురవుతున్నారు.బాటసారిలను సైతం కోతులు మీద పడి కరుస్తున్నాయి.చేతిలో ఏమున్నా గాని కోతులు దాడి చేసి గుంజుకొని తీసుకు వెళుతున్నాయి.అయ్యో కోతుల బెడద నుండి కాపాడేవారు ఎవరూ లేరు అంటూ గ్రామస్తులు మొరపెట్టుకుంటున్నారు.చిన్నపిల్లలు,ముసలి వాళ్లను మీద పడి దాడి చేస్తున్నాయి.మంగళవారం కురవి మండల కేంద్రంలోని ఉదయం ఇంటి ముందు నిల్చున్న మోసం వీరమల్లమ్మ మీద బడి కాళ్లు చేతులను కొరికి తీవ్ర గాయాలు చేశాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతులను బంధించి అడవి ప్రాంతాల్లో వదిలేయాలని పలువురు కోరుకుంటున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ



కురవి, నిజంచెపుతాం, సెప్టెంబర్, 10: ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్)చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ ఉద్యమ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్.ఎలుకచెట్టు తండా గ్రామపంచాయతీ పరిధిలోని మేగ్య తండాకు చెందిన గుగులోతు రాంకుమార్(14100 రూపాయలు),అజ్మీరా వీరన్న(12500 రూపాయలు),మంచ్య తండాకు చెందిన మాలోత్ అనూష(14000 రూపాయలు)చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.

## భారతీయ జనతా పార్టీసభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న రాణా ప్రతాప్ రెడ్డి

చెన్న రావుపేట రిపోర్టర్ సెప్టెంబర్ 10(నిజం న్యూస్ చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్ అధ్యక్షతన లింగాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ అభివృద్ధి దిశగా వెళ్తుంది అంటే అది మన దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ వల్లనే,అలాంటి నాయకునికి మద్దతుగా నిలిచి సభ్యత్వం పొంది, ప్రతి బూత్ లో బూత్ అధ్యక్షులు సభ్యత్వ కార్యక్రమాలు చేపట్టాలనీ అన్నారు మరియు నర్సంపేట నియోజకవర్గ ప్రతి కార్యకర్త భాధ్యతయుతంగా సభ్యత్వ నమోదులు చెయ్యాలని కోరారు,గత 10 సంవత్సరాల నుండి నరేంద్ర మోడీ పాలన చూసి ప్రజలందరూ సభ్యత్వం తీసుకోవాలన్నారు..ఈ కార్యక్రమంలో కాంటేస్టేడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహ రాములు , జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ అజ్మీరా శ్రీను ,%ాదీజ% మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు ,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి రాధ కృష్ణాపృధ్వీ విజయ్ ,గ్రామ సీనియర్ నాయకులు, మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు...

## విద్యార్థినీ విద్యార్థులు ఓపెన్ టెన్త్ ఇంటర్ అడ్మిషన్లు దరఖాస్తులు చేసుకోగలరు...

### - కళాశాల ప్రిన్సిపల్ బోడ వెంకన్న.



కురవి, నిజంచెపుతాం, సెప్టెంబర్, 10:కురవి మండల కేంద్రంలోని శ్రీ వీరభద్ర స్వామి జూనియర్ కళాశాల యందు2024-25 విద్యా సంవత్సరానికి 14 ఏళ్ళు నిండిన మధ్యలో చదువు ఆపిన యువతీ, యువకులకు శుభవార్త ఓపెన్ ఎస్ఎస్సి మరియు మండలంలోని సైన్స్ గ్రూప్, ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెచ్ ఇసి గ్రూపుల యందు అడ్మిషన్లు జరుగుతున్నాయి., కావున మధ్యలో చదువు ఆపివేసిన చదువుకోలేక విద్యార్థిని విద్యార్థులకు మన కళాశాల యందు అడ్మిషన్లు పొంది వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ బోడ వెంకన్న తెలియజేశారు. విద్యార్థిని,విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు కూడా అందించి వారికి నిరంతరం అందుబాటులో ఉండి వారికి అన్ని రకాల సౌకర్యాన్ని అందిస్తామని కళాశాల కరస్పాండెంట్ ఆర్ శ్రీనివాస్ తెలిపారు.కావున మండలంలోని విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ బోడ వెంకన్న సెల్ నెంబర్ :8099848586 ఫోన్ చేసి వారి ఈ చక్కటి అవకాశాన్ని వినియోగించుకోగలరు. అడ్మిషన్లు చివరి తేదీ 15.09.2024 వరకు జరుగును అన్ని తెలిపారు.

## వరద బాధితులకు నిత్యవసరాల వస్తువులు పంపిణీ...



కురవి, నిజంచెపుతాం, సెప్టెంబర్, 10: భారీ వర్షాలకు కురవి మండలంలోని మోదుగులగూడెం గ్రామంలో ఎర్రగడ్డ కాలనీలో నివసించే 10 కుటుంబ కాలనీవాసులకు వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.ఇళ్లల్లోకి వరద నీరు ప్రవేశించి ఆస్తి నష్టం జరగడంతో.తినడానికి తిండి లేక వర్షంలో తడిసిన వస్తువులను చూసి కాలనీవాసులు బోరున విలపించారు. వరద బాధితులను చూసి బాధితులకు సహాయ సహకారాలు అందించడానికి గ్రామ ఆర్.ఎం.పి గండు శ్రీశైలం గౌడ్ ఈ విషయాన్ని శ్రీ సాయి నర్సింగ్ హెూమ్ మహబూబాబాద్ ఎండీ ఫిజీషియన్ తల్లాడ సతీష్ కి విషయం చెప్పడంతో,వెంటనే స్పందించి వారికి కావలసిన బియ్యం,నిత్యవసర సరుకులను మంగళవారం వరద బాధితులకు పంపిణీ చేశారు. బాధితులు డాక్టర్ తల్లాడ సతీష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పామెర రాజు,ఎల్ల గౌడ్,శంకర్, అయిలి వీరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



ముస్తాబాద్, సెప్టెంబర్ 10(నిజం చెపుతాం ) ముస్తాబాద్ మండల కేంద్రంలో మంగళవారం రోజున చిట్యాల చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు మండల రజక సంఘం అధ్యక్షులు పుల్లూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలోనిర్వహించారు.చాకలి ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకొని ఆమె విగ్రహానికి మండల ప్రజా ప్రతినిధులు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు గారు మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం రజాకార్లను ఎదిరించి పోరాడి నిలిచిన వీరనారి అని చాకలి ఐలమ్మ వర్ధంతిలు,జయంతులు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడానికి ప్రభుత్వానికి కోరుతామని,అంతేకాకుండా హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్ బండి పై ఆమె విగ్రహం ఏర్పాటు చేసేలా ప్రభుత్వాన్ని కోరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షులు పుల్లూరు శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ ఎంపిటిసి లు గజ్జల రాజు, శ్రీనివాస్, రజక సంఘం అఖిల భారతీయ జిల్లా అధ్యక్షులు మిరుదొడ్డి భాను, సుద్దాల దేవయ్య, తలారి నర్సింలు, కోల కృష్ణ, రజక సంఘం నాయకులు భాను శరయ్య, దిటి బాలయ్య, ఆకారం శ్రీనివాస్, మాచర్ల బాలయ్య, రాజు, నాయకులు సంచు మల్లయ్య. రంజాన్ రాజలింగం. రజక సంఘం కుల బంధువులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన సమాచార హక్కు చట్టం కమిటీ సభ్యులు

### - చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన సమాచార హక్కు చట్టం కమిటీ సభ్యులు



చెన్నరావుపేట రిపోర్టర్ సెప్టెంబర్ 10(నిజం న్యూస్ )చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఎల్.బి నగర్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.మెరిసే విప్లవ ధ్రువతార.. దొరల పెత్తనాన్ని ఎదురించిన ధీశాలి. రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరమాత.. ఆమే చాకలి ఐలమ్మ అలియాస్ చిట్యాల ఐలమ్మ. సాయుధ పోరాటానికి ఆమె భూ సమస్యే వేదికైంది. తొలి భూపోరాటానికి నాంది పలికింది. దొరలు ఆక్రమించిన భూమిపై ప్రతిఘటించి విజయం సాధించింది. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచింది. కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్" చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు పాల్గొన్నారు.%జష్త్రవఅఖుతీుశీజూవ్% చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఎల్.బి నగర్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.మెరిసే విప్లవ ధ్రువతార.. దొరల పెత్తనాన్ని ఎదురించిన ధీశాలి. రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరమాత.. ఆమే చాకలి ఐలమ్మ అలియాస్ చిట్యాల ఐలమ్మ. సాయుధ పోరాటానికి ఆమె భూ సమస్యే వేదికైంది. తొలి భూపోరాటానికి నాంది పలికింది. దొరలు ఆక్రమించిన భూమిపై ప్రతిఘటించి విజయం సాధించింది. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచింది. కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్" చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు పాల్గొన్నారు.

## వరదబాదిత జర్నలిస్ట్ ల కుటుంబాలకు టియుడబ్ల్యూజే(ఐజేయు) ఆర్థికసహాయం..

### - రూ.10వేల నగదును అందజేసిన జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్.



డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి మరిపెడ సెప్టెంబర్ 10 నిజం న్యూస్ ఇటీవల కురిసిన వర్షాలు అన్నివర్గాలను అతలాకుతలం చేసాయి.. మరిపెడ మండలం ఉల్లెపల్లిలో వరదబీభత్సంతో ప్రజలుతల్లడిల్లిపోయారు.ఉల్లెపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ తిరుమలరావు, ఉల్లెపల్లితండాకు చెందిన జర్నలిస్ట్ తిరుపతి ల ఇండ్లలోనికి తెల్లవారుజామున 3గంటల ప్రాంతంలో మనిషి నిలివెడు నీరు చేరడంతో కట్టుబట్టలతో బయటకు వచ్చి ప్రాణాలు కాపాడుకున్నారు.ప్రస్తుతం పరిస్థితి కుదుటపడినా.. తీవ్రమైన నష్టం మాత్రం మిగిలింది.. గ్రామంలో సుమారు 120కుటుంబాల పరిస్థితి ఇలాగే ఉంది.జర్నలిస్ట్ లు, టియుడబ్ల్యూజే(ఐజేయు) సభ్యులు అయిన వారిరువురికి ధైర్యం చెప్పాలనే ఆలోచనతోటియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ఆద్వర్యంలో యూనియన్ బృందం ఉల్లెపల్లిలోని వారి ఇండ్లకు వెల్లింది. ఇరువురికి అన్నిరకాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పిన అనంతరం తిరుమలరావు కు రూ.5,000/- తిరుపతినాయక్ కు రూ.5,000/- మొత్తంగా పదివేలరూపాయల ఆర్థికసహాయాన్ని నగదు రూపంలో వారిద్దరికీ అందజేయడంజరిగిందన్నారు .తమ ఇబ్బందిని గుర్తించి, ప్రయాణం ఇబ్బందిగా ఉన్న ఉల్లెపల్లికి వచ్చి ధైర్యం అందించి, రూ.10వేల నగదు సహాయాన్ని కూడాఅందజేసినటియుడబ్ల్యూజే(ఐజేయు) యూనియన్ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ కు, రాష్ట్ర, జిల్లా నాయకులకు, మండల బాద్యులకు ఇద్దరు జర్నలిస్ట్ లు దన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలోజిల్లాప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు గందసిరి రవి, జిల్లాసహాయకార్యదర్శి జిన్న లచ్చయ్య, మరిపెడ మండల ప్రధానకార్యదర్శి మచ్చ రాజేష్, కురవి మండలఅధ్యక్షులు గుంటి సురేష్, సంఘ బాద్యులు పసునూటి వేణుగోపాల్, పోతుల గోవర్దన్, బోడ శ్రీనివాస్ నాయక్ , ప్రవీణ్ నాయక్, మూడ్ శ్రీకుమార్ నాయక్ , శ్రీశైలం, బండి దీపక్ తదితరులు ఉన్నారు.


## తెలంగాణ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత

### - భూస్వాములు పెత్తందారుల అరాచకాలకు ఎదురు తిరిగిన మహిళ శక్తి.
### - లంగాణ సాయుధ పోరాటంలో దారి చూపిన వీర వనిత... చాకలి ఐలమ్మ.



తొర్రూర్, సెప్టెంబర్ 10(నిజం న్యూస్)తెలంగాణలో తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత... భూస్వాముల పెత్తందారుల అరాచకాలకు ఎదురు తిరిగిన మహిళా శక్తి... తెలంగాణ సాయుధ పోరాటంలో దారి చూపున వీర వనిత... అని తెలంగాణ రజక వృత్తాల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వీర వనిత చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య, జిల్లా అధ్యక్షులు నలుగురి రామలింగం, మున్సిపల్ చైర్మన్ మంగళ పెల్లి రామచంద్రయ్య, సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకూబ్ లు హాజరై సంయుక్తంగా మాట్లాడుతూ,1919 లో వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించిందనీ. పాలకుర్తి కి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం తో వీరికి ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు జన్మించారని, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం, చాకలి కులవృత్తే వారికి జీవనాధారంగా ఉండేదని.. ఆనాటి నిజాం సంస్థానంలో తెలంగాణ భాగంగా ఉండేదనీ 1940 లలో దొరలు, దేశ్ ముఖ్ లు, దేశ్ పాండేలు, భూస్వాములు, పెత్తందార్లు, నిజాం రాజుకు కప్పం కడుతూ గ్రామాలపై అధికారం చలాయించేవారు. ప్రజలను వివిధ రకాల పన్నుల పేరుతో పీడించడం,వెట్టి చాకిరి చేయించడం. కుల వృత్తితో కుటుంబం గడవడం గగమనవడంతో... వ్యవసాయం చేయాలని ఐలమ్మ భావించిందనీ. పాలకుర్తికి పక్కనే ఉన్న మల్లంపల్లి దొర కుటుంబానికి చెందిన ఉత్తంరాజు జయప్రదాదేవి వద్ద 40 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుందనీ. విసునూరు దేశ్ముఖ్ రాపాక రామచంద్రారెడ్డికి అది సహించలేదనీ...ఆమెపై కక్ష పెంచుకున్నాడు. కౌలుకు తీసుకున్న భూమిలో కాపుకొచ్చిన పంటను కాజేయాలని పన్నాగం పన్నాడు. గూండాలను పురమాయించాడు.ఐలమ్మ చూపిన పోరు దారిలో సాయుధ రైతాంగ పోరాటం విజయవంతమైందనీ.దొరలు గడీలు వదిలి పారిపోయారు.ఆ తర్వాత దొరల భూములను కమ్యూనిస్టులు ప్రజలకు పంచారనీ ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటంలో ముందంజలో ఉండి తనకు జరిగిన అన్యాయాలకు ఎదురోడి తనకు న్యాయం జరిగే వరకు పోరాడిన వీరేవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. రజకులందరూ మునుముందు ఈ వీరనారి చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని తమ సమస్యలను అధిగమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షులు నిమ్మల సోమయ్య, మండల కార్యదర్శి పొడకంటి శేఖర్, తొర్రూర్ టౌన్ అధ్యక్షులు చింతల మధు, టౌన్ కార్యదర్శి చింతల రాజు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్స్ మరియు మండల నాయకులు వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




సిరిసిల్ల, సెప్టెంబర్ 10(నిజం చెపుతాం) మంగళవారం రోజున సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ ను రాజన్న సిరిసిల్ల ఎస్ పి అఖిల్ మహాజన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు, రికార్డ్ లు, స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలన్నారు.స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటు పై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత సూచించారు.సిరిసిల్ల పట్టణ పరిధిలో గణేశ్ ఉత్సవాలు ప్రజలు శాంతియుతంగా వాతావరణంలో జరిగేలా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని,గణేష్ మండపాలను అధికారులు, సిబ్బంది తరచు సందర్శించాలని,మండపాల నిర్వహకులకు సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే చిన్న స్పీకర్లను వినియోగించుకోవలని,మండపాల్లో,శోభాయాత్ర సమయంలో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని వివరించి చెప్పాలని ఆదేశించారు.ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ కృష్ణ సిబ్బంది ఉన్నారు.

## పౌష్టికాహారం తీసుకోవడం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుంది...



మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 10 (నిజం న్యూస్) పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా గరిణీలు, బాలింతలు, చిన్నారులు రోగాల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యంగా వుంటారని తండధర్మారం . గ్రామ పంచాయితి. ఏ డబ్ల్యు సి . లో ఐ సి డి ఎస్ మరిపెడ, సిడిపిఓ . యల్లమ్మ . ఉల్లేపల్లి సెక్టారు సూపర్వైజర్ పద్మ . అంగన్వాడి టిచర్స్. గుగులోతు శాంతి, గుగులోతు సుశీల , జి. అలా, జి. నాగచంద్ర, జి. రోజ, జి. పద్మ. జి. భగవత్తి, ఆయా బి. వీరమ్మ. పాల్గోన్నారు.అంగన్ వాడి సెంటరు నుండి లభించే పాలు, గుడ్లు, ఆకుకూరలు పప్పు దినుసులు అంగన్వాడి సేవలను తప్పక వినియోగించుకోవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్. జి.లక్ష్మి మరియు. పిల్లల పేరేంట్స్, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడికి కలెక్టర్ సన్మానం

### - పాఠశాలలో అందిస్తున్న సేవలపై ప్రశంసలు



సిరిసిల్ల, సెప్టెంబర్ 10(నిజం చెపుతాం)కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల సిరిసిల్లలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ టీచర్ గా పనిచేస్తున్న పాకాల శంకర్ గౌడ్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అభినందించారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో మంత్రుల నుంచి పాకాల శంకర్ గౌడ్ అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ను కలువగా, టీచర్ ను కలెక్టర్ సన్మానించి, ఆయన విద్యార్థులకు అందిస్తున్న సేవలను ప్రశంసించారు.

### సైన్స్ పై ప్రయోగాలు..

సైన్సు ఉపాధ్యాయుడుగా ప్రయోగాలు విద్యార్థులతో చేపిస్తూ సైన్స్ ఎగ్జిబిషన్లో, ఇన్స్పైర్ అవార్డులలో, అటల్ టింకరింగ్ లాబ్ నిర్వాహనలో అత్యున్నత ప్రతిభ కనబరిచారు. తను గైడ్ టీచర్ గా తయారు చేసిన పవర్ లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మిషన్ 2022-23 సంవత్సరానికి ఇన్స్పైర్ మానాక్ జాతీయస్థాయి ప్రదర్శనకు ఎంపికై పలువురు మన్ననల్ని పొందింది.ఈ నెలలో డిల్లీ ప్రదర్శనలో పాల్గొననుంది. గతంలో మూడు సార్లు ఇన్స్పైర్ మానక్ రాష్ట్ర స్థాయికి ,జెఎన్ఎన్ఎ ఎస్ సైన్స్ ఎగ్జిబిషన్ లో రెండు సార్లు రాష్ట్ర స్థాయికి తను గైడ్ టీచర్ గా ప్రాజెక్ట్ లు ఎంపిక అయ్యాయి. విద్యార్థి పరిపూర్ణుడుగా రూపొందాలంటే అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని ఉద్దేశంతో సహా పాఠ్య కార్యక్రమాలు, బోధనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తూ ప్రశంసలందుకున్నారు. టీచర్ శంకర్ గౌడ్ ను పలువురు అభినందించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



సిరిసిల్ల, సెప్టెంబర్ 10(నిజం చెపుతాం) సిరిసిల్ల పట్టణం మొదటి వార్డు రగుడు కు చెందిన దొంతుల అఖిల కి ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎం రిలీఫ్ ఫండ్ ) నుండి ముప్పై తొమ్మిది వేల రూపాయల చెక్కును వారి నివాసానికి వెళ్ళి స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ బూర నాగరాజు, బూర యాదగిరి లు అందజేశారు. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి,మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారికి, విప్ ఆది శ్రీనివాస్ గారికి, కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జీ, కె కె మహేందర్ రెడ్డి గారికి , స్థానిక కాంగ్రెస్ నాయకులకు అఖిల కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటానని తెలిపారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతిని సందర్భంగా నివాళులు అర్పించినా కాంగ్రెస్ నేతలు:



తంగళ్లపల్లి, సెప్టెంబర్ 10, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో చిట్యాల చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ భూ పోరాట యోధురాలు, తొలి దశ తెలంగాణ ఉద్యమ నాయకురాలు, ఉద్యమ స్ఫూర్తితో పెత్తం దారి వ్యవస్థపై, దొరతనంపై తిరుగు బాటు చేసి ప్రజలందరినీ చైతన్య వంతులను చేసిన వీర వనితా అని కొనియాడుతూ చాకలి ఐలమ్మ ఆశయ సాధన కొరకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ, మండల కాంగ్రెస్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## ఫార్మా కంపెనీ వద్దు మా భూమిలే మాకు ముద్దు అంటూ ధర్నా చేశారు కలెక్టరేట్ ముందు



( నిజం న్యూస్ ) న్యాల్కల్ మండలం ప్రతినిధి సెప్టెంబర్ 09-09-2024ఫార్మా కంపెనీ వద్దు అంటూ డప్పురు మల్కి వడ్డీ గ్రామ ప్రజలు ఆందోళన చెందుతూ త్తమ భూమి ఫార్మా కంపెనీకి ఇవ్వద్దు అని ధర్నా చేస్తున్నారు ఎందుకంటే ఫార్మా కంపెనీ పడడం వల్ల నీరు గాలి మరియు భూమి కాలుష్యం అవుతుందని వాళ్ళు భయపడుతున్నారు దాంతో పాటు తమ పట్టా భూములను కూడా స్వాధీనం చేసుకుంటున్నట్లు వాళ్లు గ్రహించి ఫార్మా వద్దు అంటూ నినాదాలు చేసుకుంటూ కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా చేశారు మూడు గ్రామ ప్రజలు కలిసి డప్పు మరియు వడ్డీ గ్రామ ప్రజలు సంగారెడ్డికి కలెక్టర్ కార్యాలయం ముందు కలెక్టర్ గారిని కలవడం కోసం వెళ్లారు అక్కడ వాళ్ళు తమ బాధలను చెప్పుకున్నారు వారీ నివేదన స్వీకరించి ఫార్మా ఫార్మా కంపెనీ వదు అనీ దరఖాస్తు పెట్టుకున్నారు వారితో పాటు జహీరాబాద్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే మాణిక్ రావు గారు మరియు బియర్స్ మరికొందరు లీడర్స్ మరియు సిపిఎం లీడర్ మరియు డప్పురు గ్రామ పెద్దలు రవీందర్ గారు గ్రామ సర్పంచ్ రవీందర్ గారు మరి కిరణ్ గౌడ్ గారు వారితో పాటు మరికొందరు లీడర్లు కూడా వాళ్లకు మద్దతు ఇచ్చారు

## సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల గురుకులమును చేర్యాల నుండి గత జనగాం జిల్లా పెంబర్తి గ్రామంలోని ప్రగతి కాలేజీలోకి మార్చాలి



జనగాం జిల్లా సెప్టెంబర్ 10 ( నిజం చెప్తాం):తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను గత పాఠశాల ప్రిన్సిపల్ కవిత మరియు ర్ సి %శీ% రజిత విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు మరియు అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా చీర్యాలకు మార్చడం జరిగింది కానీ చేర్యాల లో వసతి కెపాసిటీ 200 మంది విద్యార్థులకు మాత్రమే సరిపోతుంది వారిని చదువుకునే రూమ్ లోనే పండుకోవడం ,అందులోని తినడం, పెట్టలు పెట్టుకోవడం ఇబ్బందులు ఉండటం వలన విద్యార్థులు సరిగా చదువుకోలేక, మానసికంగా కృంగిపోయి వారి తల్లిదండ్రులకు చెప్పడం జరిగింది వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల బాధలను విని పాఠశాల యొక్క ప్రిన్సిపాల్ ను మరియు ఆర్సిఓ మేడాన్ని గురుకుల పాఠశాల కళాశాల గురించి అడగడం జరిగింది. ఈ సమస్యను టి జి పి ఎ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు కలెక్టర్ ను కలిసి సమస్యను వివరించడం జరిగింది కలెక్టర్ వెంటనే స్పందించి ఆర్సిఓకు మరియు డిసిఓ కు సమస్యను తెలియజేసి పరిష్కరిస్తానని కలెక్టర్ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో టీజీపీఏ సభ్యులైన జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడేపు రా%శీ% మల్లయ్య మరియు జిల్లా ఉపాధ్యక్షుడు మద్దేల యాదగిరి పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ లో ఆల్ ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ





మంచిర్యాల ( నిజం చెబుతాం) సెప్టెంబర్ 10 మంచిర్యాల జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ కరాటే పోటీలలో స్థానిక ఆల్ ఫోర్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపర్చి జోనల్ లెవెల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం ప్రకటించింది బాలుర 14 సంవత్సరాల విభాగంలో కె సుప్రతిక్ వర్మ ఎనిమిదవ తరగతి టి రుద్వేల్ ఆరవ తరగతి మరియు మరియు జె హర్షవర్ధన్ ఆరవ తరగతి 17 సంవత్సరాల విభాగంలో టి హెచ్ విష్ణువర్ధన్ 9వ తరగతి మరియు షేక్ వసీం 9వ తరగతి విభాగంలో జిల్లాస్థాయి నుండి జోనల్ విభాగం పోటీలకు అర్హత సాధించినట్లు వారు వెల్లడించారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అభినందించారు

## విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసిన:- ఎమ్మెల్యే మెగా రెడ్డి



(నిజం న్యూస్) వనపర్తి మండలం సెప్టెంబరు 10 వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి ఎమ్మెల్యే క్యాంపస్ లో విఘ్నేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ ,వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, ఎక్స్ ఎంపీపీ కిచ్చారెడ్డి,వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, గోపాల్పేట్ ఇంచార్జ్ సత్య శీలా రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్స్ సత్యం సాగర్, విభూతి నారాయణ, నక్క రాములు ,భాష నాయక్, లక్ష్మీ రవి యాదవ్, సత్యమ్మ శరవంద, చంద్రకళ ఎల్ఐసి కృష్ణ ,షఫీ, టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ తిరుపతయ్య చుక్క రాజు రఘు యాదవ్ శ్రీధర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

### - కలెక్టర్ ఆదర్శ సురభి.



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 10జ్వరం లక్షణాలతో వచ్చే వారందరికీ రక్త నమూనాలు సేకరించి ఎలిజా పరీక్షలకు పంపించాలి. ప్రతి గర్భిణిని గుర్తించి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం జరిపించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం గోపాల పేట మండలంలో పర్యటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ.డి.డి, ఏ.ఎన్.సి. రిజిష్టర్లను పరిశీలించిన కలక్టర్ గోపలపేట మండలంలో ఉన్న మొత్తం గ్రామాలు, జనాభా ప్రతి నెల సుమారు ఎంతమంది గర్భిణీలు ప్రసవం చేస్తారు వంటి వివరాలు రాబట్టారు. మండలంలోని ప్రతి గర్భిణిని మొదటి త్రైమాసికంలోనే గుర్తించి క్రమం తప్పకుండా విద్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రైవేట్ ఆసుపత్రికి కాకుండా ప్రభుత్వాసుపత్రిలోనే సాధారణ ప్రసవం జరిపించే విధంగా చూడాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. అదేవిధంగా మండల పరిధిలో డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జ్వరం లక్షణాలతో వచ్చే రోగులకు రక్త నమూనాలు సేకరించి ఎలిజా పరీక్షలకు పంపించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన మహిళలతో మాట్లాడారు. అనంతరం గోపాల్పేట పాత తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించారు. కొంత మరమ్మతులు చేయించి స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థకు ఇస్తే ఎలా ఉంటుందని అంచనా వేశారు. వ్యవసాయ రుణ మాఫీ కానీ రైతులు వ్యవసాయ అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలి అంతకు ముందు గోపాల్ పేట మండలం ఎదుట్ల రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారులు పంట రుణమాఫీ కానీ రైతుల కుటుంబ మ్యాపింగ్ చేస్తుండగా కలక్టర్ పరిశీలించారు. అక్కడికి విచ్చేసిన రైతులతో మాట్లాడి రుణ మాఫీ కాకపోవడానికి ఉన్న ఇబ్బందులను పరిశీలించారు. వ్యవసాయ రుణమాఫీ జరగని రైతులు వ్యవసాయ అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలనీ సూచించారు. చిన్న చిన్న పొరపాట్లు జరిగి రుణమాఫీ జరగని రైతుల వివరాలు సరిచేశాక డబ్బులు జమ అవుతున్నాయని వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్ కలక్టర్ దృష్టికి తెచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, గోపాల్ పేట తహసిల్దార్ తిలక్, మెడికల్ ఆఫీసర్ తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

## జిల్లాలోని అంగన్వాడీ భవనాలను ఆధునీకరించి మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 10మంగళవారం మధ్యాహ్నం కలక్టర్ ఛాంబర్ లో విద్యా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అంగన్వాడి భవనాల్లో మరుగుదొడ్లు, తాగు నీటి వసతి తో పాటు పెయింటింగ్ ఇతరత్రా ఆసుపాయాలతో ఆధునీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారిని ఆదేశించారు. ఇందుకు అవసరమైన అంగన్వాడి కేంద్రాల జాబితా సిద్ధం చేసి ఇవ్వాలని సి.డి.పి. ఒ లను ఆదేశించారు.మరుగుదొడ్లు లేని 55 భవనాల్లో మరుగుదొడ్లు, 6 భవనాల్లో తాగు నీటి సౌకర్యం కల్పించాలని వీటితో పాటు కొన్ని అంగన్వాడీ కేంద్రాలను ఆధునికరించేందుకు ప్రతిపాదనకు ఇవ్వాలన్నారు. అమ్మ ఆదర్శ పాటశాల కింద పనులు మంజూరు చేసి ఇప్పటికే పనులు పూర్తి అయిన వాటి బిల్లులు సమర్పించాలని, ఈ నెలాఖరు వరకు అన్ని బిల్లులు చెల్లింపు అయ్యే విధంగా జిల్లా ప్రణాళిక అధికారితో సమన్వయం చేసుకోవాలని ఈ.ఈ పంచాయతీరాజ్ ను సూచించారు. కొత్తకోట మోడల్ స్కూల్ అదనపు గదులకు అవసరమైన తక్షణ మరమ్మత్తులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థులకు రెండవ జత ఏక రూప దుస్తుల పంపిణీ వంద శాతం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పి.డి. గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, పంచాయతీరాజ్ కార్యనిర్వాక ఇంజనీరు మల్లయ్య, జి.సి.డి.ఓ శుభలక్ష్మి , పి.డి డి ఆర్ డి ఓ ఉమాదేవి,డిఈ లు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్ రాఘవేంద్ర నగర్ కాలనీలో వినాయకుని పూజలో పాల్గొని అన్నప్రసాద వితరణ చేసిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10 (నిజం న్యూస్ )ఉప్పల్ డివిజన్ పరిధిలోని వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాఘవేంద్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్వర్యం ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,రాఘవేంద్ర నగర్ కాలనీ అధ్యక్షులు బూత్కూరి రాజు గౌడ్ ,తుమల్ల దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి ,బొంగు రమేష్ గౌడ్,కోణం మనోహర్ కోణం వెంకటేష్ ఎస్ నవీన్ ,ప్రవీణ్ ,కె శ్రీనివాస్, బిక్కుమళ్ల అశోక్ గుప్తా ,పాల్గొన్నారు

## బీజేవైఎం యువమోర్చా పార్లమెంట్ ఇన్చార్జి రేవెల్లి రాజును పరమర్శించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10 ( నిజం న్యూస్) సెప్టెంబర్ 5 వ తేదీన గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ భారతీయ జనతా యువమోర్చా మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జ్ రేవెల్లి రాజు పై జరిగిన దాడి ని తెలుసుకొని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ రేవెల్లి రాజు ఇంటికి విచ్చేసి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ అరటికాయల వంశీకృష్ణ తో పాటు కమిటీ సభ్యులు ఉప్పల్ బిజెపి నాయకులు గొరిగె కృష్ణ మహంకాళి లక్ష్మణ్,రావుల బాలకృష్ణ గౌడ్,తీగ విట్టల్ రావు బిజెపి కార్యకర్తలు రావడం తనలో నూతన ఉత్తేజాన్ని నింపడం జరిగింది అని అన్నారు,

## పెత్తందారీ వ్యవస్థను ప్రశ్నించిన వీర వనిత చాకలి ఐలమ్మ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10, ( నిజం న్యూస్) మంగళవారం చిలుకనగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమానికి కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారుఈ సందర్భంగా బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ భూమి నాది, పంట నాది... మధ్యలో నీ పెత్తనం ఏంది అంటూ ....పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అనునిత్యం తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిని నింపిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్ , ముద్దం శ్రీనివాస్ యాదవ్, రామాంజనేయులు, తెలంగాణ మడేల్అయ్యా రజక సొసైటీ ఉప్పల్ అధ్యక్షులు కొల్లూరి శ్యామ్, ప్రధాన కార్యదర్శి రాజు, సాయికిరణ్, రాకేష్, శ్రీను, శేఖర్, ప్రసాద్, ఎం మల్లేష్, కనకయ్య, ఏ మల్లేష్,రాజు తదితరులు పాల్గొన్నారు,

## వీరనారి చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10 ( నిజం న్యూస్ ) తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఈసీఐఎల్ క్రాస్ రోడ్డు వద్ద గల కాంస్య విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం వారు మాట్లాడుతూ విస్నూర్ దేశ్ ముఖ్ ఆగడాలను ఎదురిస్తూ రైతాంగ సాయుధ పోరాటానికి నడుం బిగించిందన్నారు. రజాకార్ల గుండెల్లో దడ పుట్టించిన ఐలమ్మ సాయుధ పోరాటం చేస్తూనే ఉద్యమకారులకు అన్నం పెట్టిన అమ్మగా ఉద్యమకారుల హృదయాల్లో నిలిచిందన్నారు. ఐలమ్మ చేసిన అప్పటి ఉద్యమమే మలి దశ తెలంగాణ ఉద్యమానికి నాంది పలికింది అన్నారు. ఐలమ్మ వర్ధంతి, జయంతి లను ప్రభుత్వ పరంగా నిర్వహించాలన్న నిర్ణయం తీసుకున్న సీఎం కెసిఆర్ కి ఉప్పల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియచేస్తున్నానని అన్నారు. భూమి కోసం,భుక్తి కోసం,దోపిడీ,పీడన నుంచి విముక్తి కోసం జరిగిన ఆనాటి సాయుధ రైతాంగ పోరాటంలో దొరల గడీలను చాకలి ఐలమ్మ గడగడలాడించిందని అన్నారు. భావితరాలకు ఆ మహనీయురాలి చరిత్ర తెలువాలని పాఠ్యాంశంగా పెట్టి గౌరవించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేవల్లి మండల కేంద్రంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మెగా రెడ్డి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 10 మంగళవారం రేవల్లి మండల కేంద్రంలో వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మొదటగా తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం మండల కేంద్రంలో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారువినాయక మండపాలను సందర్శించి గణపతిని దర్శించుకొని పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం చౌరస్తాలో యువకుడు ఏర్పాటు చేసుకున్న హరీష్ టీ స్టాల్ ను ప్రారంభించారుబికార్యక్రమంలో రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ సోమవారపు అంగడి మణికంఠ పాలీ క్లినిక్ లో నకిలీ వైద్యుడు అరెస్ట్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10, ( నిజం న్యూస్) ఉప్పల్ అన్నపూర్ణ కాలనీ మండే మార్కెట్లో భిక్షపతి ప్రైవేటు క్లినిక్ నడుపుతున్నాడు. ఎంబీబీఎస్ డాక్టర్గా 'మణికంఠ పాలీ క్లినిక్'ని భిక్షపతి ఐదేళ్లుగా నడుపుతున్నాడు. నకిలీ వైద్యుడిని అదుపులోకి తీసుకున్న ఎస్ ఓ టి పోలీసులు..కేసు నమోదు చేసిన ఉప్పల్ పోలీసులు.

## మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10 ( నిజం న్యూస్) నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి. నేడు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి. కుషాయిగూడ దోభీ ఘాట్ ఈసీఐఎల్ చౌరస్తా వద్ద ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేసీఆర్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ త్యాగాలకు గుర్తుగా వారి జయంతి,వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించి అమలు చేసింది. భావితరాలకు ఆ మహనీయురాలి చరిత్ర తెలువాలని పాఠ్యాంశంగా పెట్టి గౌరవించింది అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు, ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి , ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ సాయుధ రైతంగా పోరాటం యోధురాలు చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి

కల్వకుర్తి పట్టణం సెప్టెంబర్ 10 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నాగర్ చౌరస్తాలో సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కెవి, సిపిఎం నాయకులు ఏపీ. మల్లయ్య బిసి సంగం నాయకులు గోపాల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బల్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంను పాలకులు వక్రీకరించి అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలకు ముందు ఐలమ్మ పేరుతో సినిమా కూడా చిత్రికరించి ప్రజలకు చూపించారని అసలు చరిత్రను మరుగుపరిచేందుకు బిజెపి ప్రయత్నం చేసిందని అన్నారు. గ్రామాలలో భూస్వాములు జమీందారులు, దేశముకుల దోపిడీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు నాయకత్వంలో తెలంగాణ సాయుధ రైతంగా పోరాటం జరిగినదని 1930లో ఆంధ్ర మహాసభ ఏర్పడి స్త్రీ జనోదరణ స్త్రీవిద్యా లక్ష్యంగా పనిచేస్తుందని 1944 ఆంధ్ర మహాసభ స్వరూపం మారిందని సాంస్కృతిక సంఘంగా మాత్రమే పరిమితం కాలేదని రైతన్న సమస్యల మీద పోరాట సంఘంగా అవతరించిందని , రావి నారాయణ రెడ్డి బద్దం ఎల్లారెడ్డి అరుట్ల కమలాదేవి ఆరుట్ల రామచంద్రా రెడ్డి కూడా ఆంధ్ర మహాసభ కార్యకర్తలుగా ఉన్నారని అన్నారు. 1945లో భూస్వామ్య గుండాల మహమ్మద్ బందగిని హత్య చేశారని 1946లో ఐలమ్మ సాగు భూమి మీద జమీందారు విసునూరు రామచంద్రారెడ్డి కన్నుబడి భూమి స్వాధీనం చేసుకోవడానికి గుండాలను పంపి భీమ్ రెడ్డి నరసింహారెడ్డి యాదగిరి రావు నల్ల ప్రతాప్ రెడ్డి తదితరు కార్యకర్తల సహకారంతో అయిలమ్మ తిరగబడిందని భీమ్ రెడ్డి నరసింహారెడ్డి వంటి కార్యకర్తలు పోలీసులు అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారని ఐలమ్మ భూమిని ధాన్యాన్ని భూమిని స్వాధీనం చేసుకోలేకపోయారు రామచంద్రారెడ్డి మీద సాగించిన విజయం గ్రామీణ ప్రజలందరినీ ఉత్సాహపరిచిందని 1946 జులై 4వ తేదీన దొడ్డి కుమరయ్యను హత్య చేశారు .అని పరిస్థితులను సరిగా అంచనా వేసిన కమ్యూనిస్టు పార్టీ 1946 సెప్టెంబర్ 11న సాయుధ పోరాటానికి పిలిపించి భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకి వ్యతిరేకంగా మొదలైన ఈ ప్రతిఘటన ఉద్యమం క్రమంగా భూ పోరాటంగా మారి దున్నేవాడికి భూమి దక్కాలని భూస్వాములు జమీందారు దేశముకుల మీద తిరుగుబాటు ప్రకటించింది. నిజాం ఆచరితపు నిరంకుశ పాలన మీద తిరుగుబాటుగా మారి భూమికోసం భుక్తి కోసం వెట్టిచాక్రీ నుంచి విముక్తి కోసమే కాక సామాజిక వివక్ష అణచివేత మీద సమాఖ్య పోరాటం సాగించిందని అన్ని తరగతుల ప్రజలను ఐక్యం చేసి పోరాటం నడిపిన వర్గ పోరాటం అది తప్ప హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటం కాదని 3000 గ్రామాలను ఉద్యమం విస్తరించి 10 లక్షల ఎకరాల భూమిని రైతాంగం స్వాధీనం చేసుకున్నది. ఈ పోరాటంలో స్త్రీ పురుషులను తేడా లేకుండా అందరూ పాల్గొన్నారు.ఈ




కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కల్వకుర్తి కమిటీ నాయకులు రాజు, లక్ష్మయ్య, నాగార్జున, కృష్ణ ఆర్టీసీ- ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు రాజు,శ్రీనివాసులు, భీమయ్య ఆర్టీసీ ప్రైవేట్ బస్సు డ్రైవర్స్ యూనియన్ నాయకుడు శీను, దానేలు రైతు సంఘం నాయకులు యాదయ్య సిపిఎం నాయకులు తిరుపతయ్య, రేనయ్య, ఉదయ్ కిరణ్, జాజాల శీను, తదితరులు ఉన్నారు.

## ఉప్పల్ సాయిబాబా కాలనీలో గణనాధుని పూజలు చేసి అన్నప్రసాద వితరణ లో పాల్గొన్న కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10, ( నిజం న్యూస్)ఉప్పల్ డివిజన్ పరిధిలోని సాయిబాబా కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండప నిర్వహకులు ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ నాయకులు చెనరెడ్డి జంగారెడ్డి,, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడిని పూజించిన అనంతరము అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విఘ్నలు తొలగిపోయి డివిజన్ ప్రజలందరికీ మంచి జరగాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు తుమ్మల దేవి రెడ్డి చల్ల ప్రభాకర్ రెడ్డి ప్రబోధ చింటూ బాబి మోహన్ రెడ్డి రవీందర్ రెడ్డి మమత రమ్య సాయిబాబా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు,

## టిఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



(నిజం న్యూస్)పెద్దమందడి, మండలం సెప్టెంబర్10.వెూజర్ల,గ్రామంలో,బిఆర్ఎస్ యువ నాయకులు అభిజిత్ చారి తండ్రి బాలకృష్ణ చారి కాలికి ఆపరేషన్ చేయించుకున్న సందర్భంగా, పరామర్శించిన మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిగారు, కార్యకర్తల కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని. కార్యకర్తలకు ధైర్యం చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీపీ దయాకర్,మండల పార్టీ అధ్యక్షులు వేణు, యాదవ్ గట్టు, సతీష్, తిరుపతయ్య మల్లక్ సురేష్ యాదిరెడ్డి బ్రహ్మం చారి జితేంద్ర చారి రాజ వర్ధన్ రెడ్డి శ్రీనివాస్ యాదవ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బిజెపితోనే మహిళా సాధికారత



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (నిజం న్యూస్) బిజెపితోనే మహిళా సాధికారత సాధ్యమని మహిళలు బిజెపిలో చేరి మరింత దన్నుగా నిలవాలని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్ పిలుపునిచ్చారు.మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఆన్ లైన్ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి దేశంలో అధికారంలోకి వచ్చాక మహిళా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాదని అన్నారు.దాంతో మహిళలు ఆర్థిక,సామాజిక రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు.బిజెపిలో చేరేందుకు అన్నివర్గాల ప్రజలు ఉత్సాహం చూపుతున్నారని సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తున్నదనీ అన్నారు. వికసిత భారత్ సాకారం కావాలంటే బిజెపి పటిష్టంగా ఉండాలని అన్నారు.ప్రతి ఒక్కరూ బిజెపి సభ్యత్వం పొంది దేశానికి ప్రధాని నరేంద్ర మోడీ కి వెన్నుదన్నుగా నిలవాలని కోరారు.డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని అన్నారు.గత అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు 30శాతం బిజెపికి అండగా నిలబడ్డారనీ అన్నారు.రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి తీసుకు రావడం కోసం ముమ్మర సభ్యత్వం నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వినాయక పూజలు



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం ) నారాయణ ఖేడ్ పట్టణం లోని వివేకానంద కాలనిలో కొలువైన వినాయకున్ని వేద పండితుల ధ్వారా కాలనీ వాసులు ప్రతీ రోజు ఉదయం సాయంత్రం పూజలు నిర్వహించడం జరుగుతుంది. మరియు మంగళవారం నాడు మహిళా మణులు మండపం లో వినాయక స్తోత్రం.. లలితా నామ స్తోత్రం పాటించారు. ఈ కార్యక్రమం లో కాలనీ పెద్దలు.. యువకులు. పిల్లలు పాల్గొన్నారు

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఓ.ఎస్.డి పారితోష్ పంకజ్



### - గోదావరి వరదలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

భద్రాచలం సెప్టెంబర్ 10 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో నిమజ్జన ఏర్పాట్లను ఆకస్మికంగా పరిశీలించిన ఓ.ఎస్.డి పారితోష్ పంకజ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభక్తులకు ఎటువంటి ఇబ్బందులుకలగకుండాఅధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు.పారిశుద్ధ పనులుప్రత్యేకదృష్టిసారించాలన్నారు.భక్తుల కొరకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా గజాయితగాళ్లు అప్రమత్తంగా ఉండాలన్నారు.అదేవిధంగా గోదావరి మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తుండడంతో అధికారులుఅప్రమత్తంగా ఉండాలన్నారుప్రజలు అధికారులకు సహకరించాలన్నారు.వరద ఉధృతి ఎక్కువగా ఉండటం వలన ప్రజలు కరకట్టవైపు రాకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

## వరల్డ్ సూసైడల్ ప్రెవేన్షన్ డే " సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన

### - జీవితం చాలా విలువైనది ఆత్మహత్య చేసుకోవడం సమాధానం కాదు.

కల్వకుర్తి పట్టణం సెప్టెంబర్ 10 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-కల్వకుర్తి పట్టణంలోని " వరల్డ్ సూసైడల్ ప్రెవేన్షన్ డే" (ఆత్మహత్య నివారణ ) సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కాలేజ్ కల్వకుర్తి లో కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామ్ రెడ్డి అధ్యక్షతన, ముఖ్య అతిథిగా డాక్టర్.స్వరాజ్య లక్మి డి.ఎం. హెచ్. ఓ మాట్లాడుతూ చిన్న చిన్న విషయాలకు ఎక్కువగా ఆలోచించి ఆత్మ హత్యలు చేసుకోవడం సరి ఐనది కాదని ప్రతీ సమస్యకు పరిష్కారం ఉంటుందని తద్వారా సమస్యల నుండి బయటపడి విజయం సాధించాలన్నారు. మానసిక దృఢత్వం పెంచుకోవడానికి యోగా లాంటివి చేయాలన్నారు.సైకోయట్రిస్ట్ డాక్టర్ . అంబుజ మాట్లాడుతూ క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోరాదని జీవితంలో రాణించడానికి ఎన్నో మార్గాలున్నాయన్నారు, స్ట్రెస్ లక్షణాలు వివరించారు.ఎవరైనా స్ట్రెస్ ఫీల్ అవుతున్నా, ప్రక్క వాళ్లు గమనించిన టోల్ ఫ్రీ నెంబర్.14416 కాల్ చేసినచో అక్కడ




ఉండే నిపుణులు సలహాలు సూచనలు ఇచ్చి పరిష్కారం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డా.కే రవికుమార్ నాయక్ డియో, డాక్టర్.శివరామ్ సిహెచ్సి సూపరిండెంట్ , డాక్టర్. భీమనాయక్ డిప్యూటీ డి.ఎం.హె.చ్.ఓ , డాక్టర్. కృష్ణమోహన్ పి.ఓ ఎన్.సి.డి ,డాక్టర్.రాధిక పి ఓ , క్లస్టర్ స్టాఫ్ శ్రీనివాస్ సి హెచ్ ఓ, టియన్ జివో జిల్లా అధ్యక్షులు బావండ్ల వెంకటేష్, కాలేజీ అధ్యాపకులు సదానంద్ గౌడ్,శ్రీనివాసరావు, తదితర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఏజెన్సీలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

### - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు.

భద్రాచలం సెప్టెంబర్ 10 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో వారం రోజుల కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం ఏజెన్సీ లోని అనేక గ్రామాలలో విష జ్వరాలతోటి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తక్షణమే భద్రాచలం ఏజెన్సీలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని,గిరిజన గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, విష జ్వరాలు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం ఎం.బీ.నర్సారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ వ్యాప్తంగా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు, వరదలకు విష జ్వరాలతో ఇంటికో మనిషి మంచాన పడ్డారని డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ మొదలగు విష జ్వరాలు ప్రబలుతున్నాయని అన్నారు.భద్రాచలం కేంద్రంగా ఉన్న ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ తో పాటు భద్రాచలం ఏజెన్సీలోని అన్ని పీ.హెచ్.సి లలో డాక్టర్లు ఉండేలా చూడాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రభుత్వ



ఆసుపత్రులలో విష జ్వరాలకు సంబంధించిన అన్ని రకాల రక్తపరీక్షలు నిర్వహించాలని అన్నారు. కురుస్తున్న భారీ వర్షాలకు అనేక గ్రామాలు వరద ముంపుకు గురవుతున్నాయని ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీల ద్వారా ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగా, వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, ఎన్ .నాగరాజు, యు జ్యోతి, కుంజా.శ్రీనివాస్ జీవనజ్యోతి ,సిహెచ్. మాధవరావు, భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు

భద్రాచలం సెప్టెంబర్ 10 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పవర్ లిఫ్టింగ్అసోసియేషన్భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశి అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు, ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 8 వరకు యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో మిగతా క్రీడాకారులతో తలపడి భారతదేశానికి బంగారు పతకం సాధించడం జరిగింది. వచ్చే అక్టోబర్ నెల 4వ తేదీ నుండి 13వ తేదీ వరకు సౌత్ ఆఫ్రికా లోని సన్ సిటీలో జరిగే కామన్వెల్త్ గేమ్స్ లో పవర్ లిఫ్టింగ్ పోటీలకు తెలంగాణ తరుపున భారతదేశానికి ఎంపిక అవ్వడం జరిగింది. ఈ పోటీలకు రానుపోను మరియు వీసా ఖర్చులకు గాను, రెండు లక్షల రూపాయలను పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియా కు చెల్లించవలసి ఉంది. క్రితం మాల్టా దేశంలో అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనుటకు రెండు లక్షల 50వేల రూపాయలు అవసరమవగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్, ఎన్నో వ్యయ ప్రయాసలతో కూడి సమకూర్చి పంపించడం జరిగింది. ఈసారి సౌత్ ఆఫ్రికా లో జరిగే పోటీల కోసం అవసరమయ్యే రెండు లక్షల రూపాయలను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి కలిసి అభ్యర్థించి



నివేదించటం జరిగింది.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి కృష్ణాజి (నేషనల్ పవర్ లిఫ్టర్) మోడెం వంశీ( ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్) తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## గణేష్ ఉత్సవ కమిటీ ఆర్గనైజర్ లతో డిఎస్ పి సమావేశం



నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి సెప్టెంబర్ 10(నిజం చెపుతాం) తేదీ:మంగళవారం 10/09/2024 నాడు ఉదయం 11 గంటలకు నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ నందు నారాయణఖేడ్ ,నిజాంపేట్ మండల పరిధిలోని గణేష్ మండపల యొక్క ఆర్గనిజార్లతో నారాయణఖేడ్ డిఎస్ పి గారి అద్వర్యం లో సమావేశం నిర్వహించబదినది. ఇట్టి మీటింగ్ నారాయణఖేడ్ మునిసిపల్ కమిషనర్ గారు కూడా పాల్గొన్నారు.మీటింగ్ లో అధికారులు మాట్లాడుతూ,మండపాల వద్ద వాలంటీర్లు బ్యాడ్జీలు ధరించి, భద్రతతో పాటు అవాంఛనీయ ఘటనలు జరగకుండా పర్యవేక్షించాలి. అగ్నిప్రమాదాలు జరగకుండా ముందుస్తు చర్యలతో పాటు అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలి,నిమ్మజన ఉత్సవాలలో రాష్ట్రం లో ఎక్కడ కూడా డి జె సౌండ్స్ కి పర్మిషన్ లేదని తెలుపుతూ,2 స్పీకర్ బాక్సులకు మించి వాడకూడదని , ఉత్సవాలు త్వరగా ప్రారంభించి రాత్రి 12 గంటలలోపు ముంగించాలి, మరియు చెరువుల వద్ద,చిన్న పిల్లల్ని తీసుకోరాకూడదని , గణేష్ మండపాల వద్ద లేదా నమ్మజన ర్యాలీలో ఏదైన సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్యని పరిష్కరిచుతామని, సూచించారు.

## జాతీయ పక్షి నెమలి ని కాపాడిన ఉపాధ్యాయుడు సంపత్



వెల్గటూర్ సెప్టెంబర్ 10(నిజం చెపుతాం )వెల్గటూర్ మండలం జగదేవపేట గ్రామంలో జాతీయ పక్షి అయిన నెమలి గాయంతో జగదేవుపేట గ్రామ శివారులో జగదేవ్ పేట పాఠశాలలో పిటిఎస్ పనిచేసే సత్యనారాయణ పొలంలో పడిపోగా అతను ఉపాధ్యాయుడు సంపత్ కు సమాచారం ఇవ్వగా ఉపాధ్యాయుడు సంపత్ పశు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించి, ఫారెస్ట్ అధికారులకు అప్పగించడం జరిగింది.ఫారెస్ట్ అధికారులుసంపత్,సత్యనారాయణ ను అభినందించడం జరిగింది

## ఎర్రజెండా వీరవనిత చాకలి ఐలమ్మ పోరాటం భావితరాలకు స్ఫూర్తి



### - సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య నిలుపునిచ్చారు

భద్రాచలం సెప్టెంబర్ 10 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్ యలమంచి సీతారామయ్య భవనంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నంతరం 39వ వర్ధంతి సభ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ ఎర్రజెండా ముద్దుబిడ్డ వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో భావితరాలకు స్ఫూర్తిని అని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు, అదేవిధంగా భూమి భుక్తి వెట్టి చాకిరి విముక్తి కోసం వీరనారి చాకలి ఐలమ్మ సాయుధ పోరాటం చేశారు అని అన్నారు, నిజం నవాబుకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడారు గుర్తు చేశారు, కౌలు భూమిలో తను పండించిన పంటను దేశముఖ్. రేపాక రామచంద్ర రెడ్డి తన అనుచరులతో పండించిన పంటను తరలించుకోవడానికి ప్రయత్నించగా వీర వనిత చాకలి ఐలమ్మ తిరుగుబాటు చేసి తరిమికొట్టింది అన్నారు, ఇదే వీర తెలంగాణ రైతాంగ పోరాటానికి నాంది పలికింది. బాంచన్ నీ కాళ్లు మొక్కుతా దొర అనే బతుకులను మార్చడానికి త్యాగం చేసిందన్నారు అలాంటి వీరవనిత స్ఫూర్తితో భవిష్యత్తు సమస్యలు పరిష్కారం కోసం అనేక ఉద్యమాల పోరాటాల్లో పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు పూనెం కనకదుర్గ, మిడియం జయ,మడకం శ్రీరాములు, వర్స చిన్నారావు, సోడి శ్రీనివాసరావు, సుజాత, కాసు, సునంద ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్లో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి



భద్రాచలం సెప్టెంబర్ 10 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని మంగళవారం జిల్లా కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మరియు అదనపు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు, తదుపరి జిల్లా కలెక్టర్ వీరనారి చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర మన భావితరాల వారికి ప్రతీక అని ఆత్మగౌరవం వీరోచితంగా పోరాడిన వనిత తెలంగాణ ముద్దు బిడ్డ అని కులవృత్తిని ప్రోత్సహకరంగా సాగే సూచనలు చేయడం జరిగినది. ఈ కార్యాక్రమంలో విద్యాచందన డి.ఆర్.డి.ఒ., కె. చంద్రశేఖర్, జిల్లా ప్రజాపరిషత్ ముఖ్య కార్యా నిర్వహణాధికారి, సంజీవ రావు, మైనరి సంక్షేమాధికారి, రుక్మిణి పౌరసరఫరాల శాఖ, అర్జున్ మైనింగ్, గన్యా, పరిపాలనాధికారి, బి.సి. కమ్యూనిటి సంఘ నాయకులు ఇంద్రాల దుర్గయ్య, చిటికెన ముసలయ్య, అజిత్ కుమార్ ,ముదిగొండ రాంబాబు , సర్వేశ్ , ముదిగొండ కొటేశ్వర రావు , ఎన్. మధు , రాంబాయి, పి. శాంత, కొదుమురి సత్యనారాయణ , కురిమెళ్ళ శంకర్ , మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యాక్రమము ఇ. ఇందిర, కన్వీనర్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నిర్వహించారు.

# ఎడతెరిపి లేని వర్షానికి కుంగిన కల్వర్టు



కొత్తగూడెం,నిజంచెపుతాం, సెప్టెంబర్ 10 : దుమ్ముగూడెం మండలంలో ఇటీవల కురుస్తున్న వర్షాలతో పలు చోట్ల ప్రధాన రోడ్లపై గుంతలు, కల్వర్టుల మద్య మట్టి కొట్టుకుపోయి గుంత ఏర్పడింది. భారీ వర్షాలకు గోదావరి వేగంగా పెరిగి భద్రాచలం దుమ్ముగూడెం వెళ్లే ప్రధాన రహదారి మధ్యలోని తూరుబాక వద్ద ఉన్న కల్వర్టుకు గోదావరి వరద నీరు తో ఒక పక్క కుంగిపోయింది. సమాచారం తెలుసుకున్న మండల అధికారులు అప్రమత్తమై ఎటువంటి ప్రమాదాలు జరగకుండా , వాహనదారులు అటువైపు వెళ్లకుండా భారిగేట్లు ఏర్పాటు చేశారు.

# ఐలమ్మ స్ఫూర్తితో మహిళ పోరాటాలు సాగించాలి



## - ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి

భద్రాచలం సెప్టెంబర్ 10 (నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం అఖిల భారత ప్రజాతంత్రమహిళాసంఘం(ఐద్వా)ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ వర్ధంతి సభ ఘనంగా జరిగింది. మంగళవారం భద్రాచలం ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ వర్ధంతి సభ ఐద్వా అధ్యక్షురాలు సున్నం గంగ అధ్యక్షతన జరిగిన ఈ సభలో చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి సీనియర్ నాయకురాలు నాదెండ్ల లీలావతి పూలమాల వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీతా లక్ష్మీ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఆడదంటే అబల కాదు ఆదిశక్తి అనీ నిరూపించారు.తన ఇంటికి ఆకలి అనిఎవరైనా వస్తే కడుపునిండా అన్నం పెట్టి మాతృత్వాన్ని చాటుకునేవారు.నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకముగా బాంచన్ దొర నీ కాళ్లు మొక్కుతా అనే నీచ సంస్కృతికి ఎదురొడ్డి పోరాడిన వీరనారి మన చాకలి ఐలమ్మ.మన చాకలి ఐలమ్మ వెనుకబడిన కులాల మీద దొరసానులు దొర అని పిలవలేక పోతే ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను దగ్గరుండి అఘాయిత్యం చేయించేవారు ఆనాడు చాకలి ఐలమ్మ ఎదురించి పోరాటం చేసిన వీరనారి చిట్యాల ఐలమ్మ .ప్రజలకు అన్యాయం జరుగుతుంది అని వెనకడు వెయ్యకుండా పోరాటాన్ని విస్తృతం చేసి 10లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి,భావితరాలకు ఆదర్శంగా నిలిచారు.మనం చిట్యాల ఐలమ్మకు నివాళులు అర్పించటమే కాదు చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో మనమందరము మహిళా సమస్యలపై పోరాడాలని, పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్ జి జీవన్ జ్యోతి ,జి రాధా ,ఎం సుబ్బలక్ష్మి ,మచ్చరమ్మ , వై పూర్ణిమ,గౌతమి ఏ జే తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి..

## - టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు భూక్యా కిశోర్ సింగ్



టేకులపల్లి సెప్టెంబర్ 10(నిజం చెబుతాం న్యూస్): సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు భూక్యా కిశోర్ సింగ్ అన్నారు. మంగళవారంరాష్ట్ర కమిటీ ఆదేశానుసారం టిఎస్ యు టి ఎఫ్ సభ్యత్వ నమోదు క్యాంపెయిన్లో మాట్లాడారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి, డిఏలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పిఈటి పండిట్స్ పోస్టులను అప్ గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని, సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ ని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి డి. హరి, పూర్వ అద్యక్షులు కె. వేంకటేశ్వర్లు, సోషల్ మీడియా కన్వీనర్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పార్కులో దొంగలు పడ్డారు...

## - మోటార్ ను ఎత్తికెళ్ళిపోయారు
## - రెండు నెలలు కావస్తున్నా ఎటు తేల్చని అధికారులు
## - ఇవ్వాల మోటార్ రేపు ఇంకేదైనా పోయిన ఇదే నిర్లక్ష్యమా?
## - కంప్లైంట్ ఇచ్చి చేతులు దులుపుకున్న పంచాయతీ అధికారులు



చర్ల సెప్టెంబర్ 10(నిజం న్యూస్)లక్ష్మి కాలనీ పంచాయతీ పరిధిలోని డబల్ బెడ్ రూం సమీపంలో గల పల్లె పకృతి వనంలో దొంగలు పడ్డారు.దాదాపు 20వేల రూపాయలు విలువ చేసే మోటార్ ను ఎత్తికెళ్ళిపోయారు..ఇది జరిగి దాదాపు రెండు నెలలు కావస్తున్నప్పటికి అధికారుల్లో ఎలాంటి చలనం లేదనే చెప్పాలి..ఈ ఒక్క ఘటన చూస్తే చాలు ప్రభుత్వ సొమ్మంటే అధికారులకు ఏ పాటి బాధ్యత ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు!పల్లె పకృతి వనంలో నాటిన మొక్కలను సంరక్షించడం కోసం (ఎన్ఆర్ ఈజీఎస్ )ఉపాధి హామీ నిధులను వెచ్చించి మోటార్ వేశారు.మొదట్లో క్రమం తప్పకుండా పర్యవేక్షించే పంచాయతీ అధికారులు తదనంతరం అటువైపు కన్నెత్తి చూడడమే మరిచిపోయారు.ఇంకేముంది మోటార్ పై కన్నేసి దొంగలు అదును చూసి మోటార్ ను ఎత్తికెళ్ళిపోయారు.అప్పటికి సైతం పంచాయతీ అధికారులు మేల్కొలేదని చెప్పాలి.ఈ మధ్య కాలంలో పార్క్ లో మోటార్ మాయం అయ్యిందని గ్రహించిన అధికారులు సిబ్బందిచే స్థానిక పోలీసు స్టేషన్ లో దరఖాస్తు ఇచ్చి చేతులు దులుపుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.పరిశీలనకు వెళ్ళిన విలేకరుల అడిగితే తప్ప అధికారులకు చోరికి గురైన మోటార్ గుర్తు రావడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికే అనేక మార్లు లక్ష్మి కాలనీ పంచాయతీ పరిధిలో దొంగలు పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి.ఓసారి ట్రాక్టర్ నుండి డీజిల్ దొంగిలించారు.మరోమారు పంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీని సైతం దొంగిలించారనే ఆరోపణలు ఉన్నాయి.మొదట్లో జరిగిన చిన్న చిన్న దొంగతనాలను అధికారులు పట్టించుకోకపోవడంతో ఏకంగా మోటార్ ను ఎత్తుకెళ్ళిపోయారనే వాదనలు వినిపిస్తున్నాయి.ఇదే విషయమై పంచాయతీ కార్యదర్శి రవికుమార్ ను వివరణ కోరగా స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు

# కెఓసిలో బినామీ వాహనాల దార్లతో నిర్వాసితుల విల విల ..?

## - ఒక్కొక్కరు నాలుగైదు వాహనాలతో నిర్వాసితులకు కుచ్చు టోపీ



టేకులపల్లి. సెప్టెంబర్ 10 ( నిజం చెబుతాం న్యూస్): భూములు కోల్పోయిన వారికి భుక్తి కల్పించాలని సింగరేణి యాజమాన్యం నిర్ణయిస్తే బినామీ దారులు వారిని తప్పుదోవ పట్టించి జేబులు నింపుకుంటున్నారు. టేకులపల్లికి చెందిన ఒకరిద్దరు నాలుగైదు వాహనాలను నిర్వాసితుల పేరుతొ అద్దె వాహనాలను నడుపుతున్నారు. వారిలో ఒకాయన ఇప్పటికే నాలుగు వాహనాలు నడుపుకుంటూనే మల్లి మరో వాహనం టెండర్ పొందినట్లు తెలిసింది. టేకులపల్లి మండలం సింగరేణి కోయగూడెం ఉపరితల గనిలో వాహనాల నిర్వహణలో బినామీలదే హవా కొనసాగుతున్నట్లు తెలిసిన విషయమే.. వాస్తవంగా సింగరేణి గనుల్లో ఏమైనా వాహనాల నిర్వహణ ఉంటె వాటిని టెండర్ల ద్వారా గని నిర్వహణలో భూములు కోల్పోయిన వారికి, సింగరేణి సమీప నిర్వాసితులకు, సింగరేణి ఉద్యోగుల పిల్లలకు టెండర్ల ద్వారా అప్పగిస్తుంటారు. కానీ.. ఇక్కడ అది జరిగిన పాపాన పోవడం లేదని తెలుస్తుంది. నిర్వాసితుల పేరుతొ బయటి వ్యక్తులు టెండర్లు వేసి టెండర్ డ్రా లో వచ్చిన వారి పేరుతొ వేరే వ్యక్తులే నిర్వహిస్తున్నట్లు వినికిడి. స్కార్పియో వాహనం మొదలుకొని, బొలోరో వాహనం వరకు ఇదే తంతు నడుస్తుంది. ప్రాజెక్టు అధికారి వాహనం మొదలుకొని షిఫ్ట్ ల్లో గనిలో తిరిగే వాహనాన్ని టేకులపల్లికి చెందిన ఒక వ్యక్తి చేజిక్కించుకున్నట్లు సమాచారం. ఆ ఒక్క వ్యక్తికే ఏకంగా నాలుగు వాహనాలు ఇచ్చారంటే ఇక్కడ ఎంత బినామీ వ్యవస్థ కొనసాగుతుందో అర్థం అవుతుంది. ఒకవేళ వాహనాలను తనికీ చేస్తే మాత్రం నిర్వాసితుల పేర్లతోనే కనిపించడం విశేషం. టెండర్ లో డ్రా పొందిన నిర్వాసితున్నీ మభ్యపెట్టి ఏకబికిన పెద్దమొత్తంలో డబ్బులు చెల్లించి ఆ వ్యక్తికి చెందిన బ్యాంకు పాస్ పుస్తకం, చెక్ పుస్తకం, ఏటిఎం కార్డును సహితం వాహన దారుడు తీసేసుకొని నెలవారీ బిల్లులు మాత్రం ఆ బయటి వ్యక్తులే లాభం గడిస్తున్నారని తెలిసింది. ఇదేంటని ప్రశ్నించే వారే లేక పోవడంతో అసలు నిర్వాసితులకు మొండి చేయే కనిపిస్తుంది. నాలుగు వాహనాలను నడిపించే వ్యక్తికి చెందిన డ్రైవర్లు కూడా కొందరికి అర్హత కూడా లేదని సమాచారం. వాస్తవంగా సింగరేణి యాజమాన్యం భూ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యం నెరవేరక నీరుకారి పోతుంది. సింగరేణి అధికారులు కాస్త దృష్టి పెడితే అసలు విషయం వెలుగులోకి వచ్చి నిర్వాసితులకు కొంతైన న్యాయం జరిగే అవకాశం ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఆ వాహనాల యజమాని సింగరేణి అధికారులనే తనకున్న పలుకుబడితో శాశిస్తున్నట్లు తెలుస్తుంది.

# అధికారుల నిర్లక్ష్యం వల్ల 27 సంవత్సరాల యువకుడు వెన్నమల్ల సాయి చందు దుర్మరణం ప్రభుత్వం ఆదుకోవాలి

## - సాయి చందు కుటుంబాన్ని పరామర్శించిన
## - మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంతేటి వీరభద్రయ్య



( నిజం చెబుతాం న్యూస్ ) సెప్టెంబర్ 10 తిరుమలాయపాలెం,,అధికారుల నిర్లక్ష్యం వల్ల 27 సంవత్సరాల యువకుడు వెన్నమల్ల సాయి చందు దుర్మరణం చెందాడని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంతెటి వీరభద్రయ్య ఆరోపించారు మంగళవారం మండల పరిధిలోని రఘునాథపాలెం గ్రామంలో వెన్నెముల సాయి చందు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంతెటి వీరభద్రయ్య మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు ఊరి చివరలో పెట్రోల్ బంకు వద్ద అకాల వర్షాలు కారణంగా వరద ఉధృతికి ఆర్ఎన్బి రోడ్డు తెగిపోవడం జరిగింది. ఆర్ అండ్ బి ప్రభుత్వ అధికారులు గానీ గ్రామపంచాయతీ సిబ్బంది గాని తెగిపోయిన రోడ్డు వద్ద నిర్లక్ష్యంతో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయనందున. రఘునాథపాలెం గ్రామానికి చెందిన వెన్నెపల్లి సాయి చందు అనే యువకుడు కుటుంబ అవసరాల నిమిత్తం మరిపెడ బంగ్లా పోయి పనులు ముగించుకొని తిరిగి సాయంత్రం సుమారు ఎనిమిది గంటల సమయాన ఇంటికి పోవుసున్న క్రమంలో రహదారి తెగిపోయిన విషయం గమనించని వారు ఆ గోతిలో పడిపోయి త్రివరంగా గాయపడ్డారు. గ్రామస్తులు 108కి ఫోన్ చేయగా 108 లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికి పరిస్థితి విసరించడంతో హైదరాబాద్కు రిఫర్ చేయడం జరిగింది. హైదరాబాద్ వెళుతుండగా మార్గమధ్యంలోనే మరణించినారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన ఈ దుర్ఘటనకు ప్రభుత్వం వెంటనే స్పందించి మరణించిన కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్రేసియా( నష్టపరిహారంగా ) చెల్లించాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంతేటి వీరభద్రయ్య డిమాండ్ చేశారు అనంతరం ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు వెంకటేశ్వర్లు తిరుమలాయపాలెం మండల మాల మహానాడు గౌరవ సలహాదారుడు నీరుడు లాజర్ మండల ప్రధాన కార్యదర్శి కాశి మల్ల మహేంద్ర నాథ్ మండల నాయకులు మెట్టు ఆంజనేయులు గండ మల్ల ఉపేందర్ మోటమర్రి లింగయ్య తదితరులు పాల్గొని వెన్నె మల్ల సాయి చందు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. మరియు వారి కుటుంబాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేసినారు

# పిడిఎస్ యు జిల్లా జనరల్ ను జయప్రదం చేయండి




టేకులపల్లి సెప్టెంబర్ 10(నిజం చెబుతాం న్యూస్): ఈనెల 12న పాల్వంచ పట్టణంలో జరిగే జిల్లా జనరల్ కౌన్సిల్ ని జయప్రదం చేయాలని పిడిఎస్ యు జిల్లా కోశాధికారి జె గణేష్ టేకులపల్లిలో పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ కు విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని, గత 50 సంవత్సరాలుగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం శాస్త్రీయ విద్య సాధనకై, సమసమాజ స్థాపన లక్ష్యంగా పోరాడుతూ విద్యారంగంలో కనీస మౌలిక సదుపాయాలపై, సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమాలు నిర్వహిస్తుందని అన్నారు. అశాస్త్రీయ భావజాలాలతో నిండిన విద్యావ్యవస్థ విద్యార్థులను బానిసలుగా తయారు చేస్తుందని ప్రభుత్వ%శీ% విద్యారంగాన్ని నీరు కారుస్తూ ప్రైవేటు, కార్పోరేట్ విద్యా వ్యవస్థకు పెద్ద పీఠం వేస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలను సమస్యలకు నిలయాలుగా మారుస్తున్నారని ఇలాంటి తరుణంలోని జరుగుతున్న ఈ కౌన్సిల్ లో అనేక అంశాలను చర్చించి సంస్థ భవిష్యత్ కార్యాచరణకై నిర్వహిస్తున్న కౌన్సిల్ కి అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వర్షిణి, శ్రీజ, అనుష , రాజేశ్వరి, ప్రియాంక, మేఘన , భరత్ , సాయి తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా కాకరవాయి గ్రామంలో ఘనంగా వేడుకలు

## - సభ్యులు కొత్తపల్లి శ్రీను, నాగయ్య శేఖర్ కృష్ణ మధు, శివయ్య




( నిజం చెబుతాం న్యూస్ ) సెప్టెంబర్ 10 తిరుమలాయపాలెం,, ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరపడం జరిగింది తెలంగాణ ఉద్యమంలో చిట్యాల ఐలమ్మ పాత్ర ఎంతో ముఖ్యం అయనది హుసునూరు దొరలని రజాకారులని వెంబడిపడి తరిమికొట్టిన వీరనారి చిట్యాల ఐలమ్మ గారు ఆమె పోరాట స్ఫూర్తి ఆమె త్యాగం ఎంతో గొప్పది ఈ యొక్క కార్యక్రమం చిట్యాల ఐలమ్మ యూత్ కమిటీ కాకరవాయి సభ్యులు మరియు కాకరవాయి రజక సంఘం సభ్యులు ఐలమ్మ వర్ధంతి గురించి అప్పట్లో దొరలకు పెత్తనం జరుగుతున్న రోజుల్లో ఓ సాధారణ కుటుంబంలో పుట్టి మన భూములను దొరలు దోచుకున్నారు అలాంటి రోజుల్లో దొరల భూములను కౌలుకు తీసుకొని ఈ భూములు మావే అంటూ తిరుగుబడ్డ వ్యక్తి మన చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి సందర్భంగా కొత్తపెల్లి శ్రీను కొత్తపల్లి నాగయ్య కొత్తపల్లి శేఖర్ కొత్తపెల్లి కృష్ణ కొత్తపల్లి మధు ఎనిగంటి కృష్ణ దమర్ల కృష్ణ కొత్తపల్లి మధు దొనపల్లి వెంకటేశ్వర్లు దేవర్ల పుల్లయ్య దెవర్ల రాములు కొత్తపల్లి మల్సూర్ కొత్తపెల్లి సైదులు తదితర సభ్యులు పాల్గొన్నారు జై రజక జోహార్ ఐలమ్మ

# చాకలి ఐలమ్మ నగర్ లో ఘనంగా ఐలమ్మ వర్ధంతి వేడుకలు

## - రజకులని ఎస్సీ జాబితాలో వెంటనే చేర్చాలి
## - రానున్న స్థానిక ఎన్నికల్లో రజకుల సీట్లు రజకులకే కేటాయించాలి
## - హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని చాకలి ఐలమ్మ నగర్ నందు తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు ఐలమ్మ స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు...మణుగూరు లోని ఐలమ్మ నగర్ నందు ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా ర్యాలీగా బయలుదేరి కామ్రేడ్ రాపర్తి ధర్మన్న స్తూపం వద్ద ఐలమ్మ చిత్రపటానికి రాపర్తి ధర్మయ్య సతీమణి వెంకటమ్మ చేతుల మీదగా పూలమాలవేసి ఘనంగా రజకులందరూ నివాళులర్పించారు, ఈ సందర్భంగా రజక నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో వీరాచీకంగా పోరాడి తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న చాకలి ఐలమ్మ మా రజక కుల ఆణిముత్యమని కొనియాడారు, ఈ సందర్భంగా 18 రాష్ట్రాలలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చారని, తెలంగాణ రాష్ట్రంలో కూడా వెంటనే రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని హైదరాబాదులోని ట్యాంక్ బండిపై వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, రానున్న స్థానిక ఎన్నికల్లో రజకుల సీట్లు రజకులకే కల్పించి రాజ్యాధికార దిశగా రజకులను తీసుకెళ్లాలని, రజకులకు కేటాయించిన ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగాలను వారికే కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, రజకుల నివాసం ఉండే చోట మౌలిక సదుపాయాలను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించారు.. ఈ కార్యక్రమంలో రజక సంఘ నాయకులు రాపర్తి శ్రీహరి, సభ్యులు కుమ్మరికుంట్ల సుధాకర్, తెలగారపు నరసింహారావు, గుంటుపల్లి నరసింహారావు, కొమరగిరి రమేష్, ఓరుగంటి బిక్షపతి, సంతపురి ప్రసాద్, రాపర్తి సైదులు, కేశనకుర్తి శ్రీను, గుంటిపల్లి నరేష్, దుప్పటి సాంబ మరియు మహిళలు పాల్గొన్నారు

# వరద బాధితుల కు అండగా ఆశ్రయ సేవా సొసైటీ



బోనకల్లు సెప్టెంబర్ 10: నిజం చెపుతాం ఇటీవల కురిసిన వర్షాలకు మున్నేరు పక్కన నివచించే ప్రజల ఇండ్ల లోనికి నీరు చేరి, వారి జీవన విధానం స్తంభించిన నేపథ్యం ఆశ్రయ సేవా వారికి అండగా తమ వంతు బాధ్యత గా దంసలాపురం కాలనీ లో ఉండేటు వంటి ప్రజలకి నిత్యావసర వస్తువులు పంపిణి చేయడం జరిగింది.సంస్థ చైర్మన్ ఇరుగు నవీన్ మాట్లాడుతూ, మున్నేరు దాటికి అనేక మంది కుటుంబాలు చిన్నా భిన్నం అవుతున్నాయని, ఎవరు కూడ అధైర్య పడకూడదు అని, వారికి తమ సంస్థ ఎల్లప్పుడు అండగా ఉంటుంది అని, మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ వరద బాధితుల ను ఆదుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమ%శీ% లో సంస్థ ప్రతినిధులు, కటకం రత్నాకర్, షేక్ యాసిన్, ముత్తారపు సందీప్, చాపల మడుగు రాకేష్, బాలమర్తి కోటి, ఇరుగు కిరణ్, మహేష్, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## నేను రాను బిడ్డ సర్కారీ దవాఖానకు



శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ మజీద్ బండ మంగళవారం సెప్టెంబర్ 10 ( నిజం చెపుతాం న్యూస్ ) కొండాపూర్ డివిజన్ మజీద్ బండ ప్రభుత్వా దవాఖానాలో ఇష్ట రాజ్యం సిబ్బందిని అడిగితే మాకేమి తెలియదు అంటు సమాధానం చెబుతున్నారు, ఇంజక్షన్ చేయాలి అంటే గ్రౌండ్ ఫ్లోర్ రూమ్ నంబర్ 15లో వెళ్లాలి అని డాక్టర్ రాసి ఇస్తే అక్కడ సిబ్బంది మాత్రం మూడు అంతస్తుకు పంపిస్తున్నారు మూడో అంతస్తుకు వెళ్లాలంటే లిఫ్ట్ పనిచేయడం లేదు నడుచుకుంటూ మూడు అంతస్తుకు రోగి తో సహా బంధువులు చేరుకుంటే అక్కడ మీరు పైకి ఎందుకు వచ్చారు కిందనే తీసుకోవాలి కదా ఇంజక్షన్ అని అడుగుతున్నారు, అక్కడ సిబ్బంది పైన పంపించారు ఇక్కడ ఇస్తారుఅని చెప్పారు అంటే, లేదు మీరు కిందకే వెళ్ళండి అక్కడ ఇస్తారు అని సిబ్బంది చెబుతున్నారు లిఫ్ట్ పని చేయక ఇప్పటికే మూడు అంతస్తులు ఎక్కొచ్చాము మళ్ళీ కిందికి వెళ్లండి అంటే ఎలా ఇక్కడే ఇవ్వండి అని రోగి బంధువులు గట్టిగా చెబితే అప్పుడు ఇంజక్షన్ ఇస్తున్నారు లిఫ్ట్ ఎందుకు పనిచేయడం లేదు అని రోగి బంధువులు అడిగితే సమాధానం ఇవ్వడం లేదు ఇంజక్షన్ ఇప్పించుకొని మళ్లీ నడుచుకుంటూ మూడంతస్తులు దిగి కిందికి రావాలి దీని ద్వారా రోగులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది మందుల చీటీ తీసుకొని మందులు తీసుకుందాం అనుకుంటే అక్కడ ఒక మందు ఉంటే ఇంకొన్ని మందులు లేవు లేని మందులు బయట తీసుకోండి అని సిబ్బంది చెబుతున్నారు మీ దగ్గర ఎందుకు లేవు అని అడిగితే దురుసుగా సమాధానం చెబుతున్నారు ఇలా అయితే ఎలా సామాన్య ప్రజలు ప్రభుత్వ దవాఖానకు వచ్చి ప్రయోజనం ఏంటి? ప్రైవేట్ దవాఖానకు వెళ్లలేక ప్రభుత్వ దవాఖానాకు వస్తే సరైన మందులు దొరకక సరైన వైద్యం లభించక తీవ్రంగా బాధపడుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు

## నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని

### - చైర్మన్ కారటేకార్ మధుమోహన్.



మహేశ్వరం, సెప్టెంబర్ 10 నిజం, న్యూస్ ప్రతినిధి:వినాయక నిమజ్జనాన్ని ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని చైర్మన్ కా%శీ%టేకార్ మధుమోహన్ అన్నారు. మంగళవారం రావిరాల పెద్ద చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను కమిషనర్ వెంకటరాం తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువుల వద్ద నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. నిమజ్జనం ఏర్పాట్ల కోసం మున్సిపాలిటీ నుండి 7 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. వినాయక నిమజ్జనాలకు భారీ వినాయకులు వచ్చే అవకాశం ఉండడంతో చెరువుల వద్ద భారీ క్రేన్లను, శానిటేషన్ సిబ్బందిని నియమిస్తామని ఆయన అన్నారు. ఈనెల 16న జరగనున్న శోభాయాత్రకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తి భావంతో ప్రజలు శోభాయాత్రలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పర్వతాలు, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ అక్రమార్కులపై పి డి యాక్ట్ కేసులు నమోదు చేస్తాం...

### - పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డి. టి మాచన రఘునందన్.



మహేశ్వరం, సెప్టెంబర్ 10 నిజం, న్యూస్ ప్రతినిధి:రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసే వారిపై పి.డి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాసిల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు. మంగళ వారం ఆయన రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం మొకిల్ల లొ.. నిరుపయోగంగా ఉన్న ఓ పశువుల కొట్టం లో పెద్ద ఎత్తున అక్రమంగా దాచి ఉంచిన రేషన్ బియ్యం ను స్వాదీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..నగర శివార్ల నుంచి రేషన్ బియ్యం ను అక్రమంగా అధిక ధర కు సేకరించి పొరుగు జిల్లాలకు,ఆ తర్వాత పొరుగు రాష్ట్రాల కు తరలిస్తున్న ముఠా గుట్టు ను రట్టు చేశామన్నారు.నగర శివార్లలో నిర్మానుష్య ప్రాంతాలను అక్రమార్కులు ఎంచుకుని పెద్ద ఎత్తున రేషన్ బియ్యం అక్రమ నిల్వ స్థావరాల ను నిర్వహిస్తున్నట్టు సమాచారం ఉందన్నారు.ఈ దాడుల్లో పౌర సరఫరాల శాఖ రాష్ట్ర విజిలెన్స్ బృందం తో పాటు డి టీ హనుమా రవీందర్ నాయక్ స్వాదీనం చేసుకున్న సరకు పంచనామ చేశారు. వాహనాలను మోకిల పోలీసుల అదుపులో ఉంచా మని ఆయన అన్నారు.సరకు ను సురక్షిత నిల్వ నిమిత్తం చేవెళ్ళ పౌర సరఫరాల సంస్థ గిడ్డంగి కి అప్పగించినట్లు మాచన రఘునందన్ వివారించారు.

## సంతాపూర్ గ్రామంలో పోషకాహార వారోత్సవాలు



కేశంపేట సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం) షాద్ నగర్ ప్రాజెక్టు పరిది లోనీ కొత్తపేట్ సెక్టార్ సంతాపూర్ గ్రామం లో ఘనంగా పోషకాహార వారోత్సవాలు జరుపుకున్నారు. సి డి పి ఒ నాగమణి, మాట్లాడుతూ గర్భవతులకు,బాలింతలకు పోషకాహార అవశ్యకతను వివరించారు. గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవడం వలన పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, పౌష్టికాహారం తీసుకున్న బాలింతలు తమ పిల్లలకి రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు.అంగన్వాడీ టీచర్ లు వివిధ పోషకాహార వంటకాలను స్వయంగా చేసుకునివచ్చి వాటిలోని పోషక విలువలను వివరించారు.ఈ కార్యక్రమం లో సీడిపిఓ నాగమణి, కేశంపేట పీహెచ్ సి డాక్టర్ నిఖితకొత్తపేట్ సెక్టార్ సూపర్వైజర్ శమంత, కేశంపేట సూపర్వైజర్ దివ్య, అంగన్వాడీ టీచర్స్,ఏ ఎన్ ఎమ్ పార్వతమ్మ, గర్భిణులు,బాలింతలు,ఆశ వర్కర్ లు పాల్గొన్నారు.

# ఇసుక సొసైటీల అక్రమాలకు అధికారులే.. అండా.! దండా.!

- ఇసుక పాలసీ విధానాన్ని మార్చేస్తున్న అధికారులు
- విచారణ చేపట్టాల్సిన అధికారులు ఫిర్యాదు చేసిన వారిపైనే బెదిరింపులు
- 24 గంటల్లో ఎటువంటి ధ్రువీకరణ పత్రాలైన తేగలం అంటు ఓపెన్ ఛాలెంజ్ చేస్తున్న మహిళలు
- అక్రమ సొసైటీకి వత్తాసు పలుకుతున్న ఆ అధికారి.?
- అక్రమాలపై విచారణకు వచ్చిన అధికారి ఎటువంటి విచారణ చెయ్యకుండా.. కేవలం ఫిర్యాదు దారుల వాంగ్మూలం తీసుకోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి.?
- ముందస్తు నోటీసులు ఇచ్చి, విచారణకు వచ్చిన అధికారి ఎటువంటి విచారణ జరగలేదు వారికి కొంత సమయం ఇచ్చామని చెప్పడం గమనార్హం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం జిల్లాలో గిరిజనుల పేరిట ఇసుక తోలకాలకు అనుమతులు పొంది అక్రమాలు చేయుటలో పేరు ఆరితేరినది విదితమే. ఈ అక్రమాలకూ అధికారులు తోడు అయితే ఇక అడ్డు అదుపు ఉండదు. వివరాలలోకి వెలితే మణుగూరు మండలం గోదావరి పరివాహక ప్రాంతం అయిన "అన్నారం" గ్రామం పేరుతో గిరిజనుల పేరిట షెడ్యుల్ ప్రాంత చట్టాలకు విరుద్ధంగా లేబర్ కాంట్రాక్ట్ మ్యూచువల్ ఎయిడెడ్ కోపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి ఇసుక రీచ్ అనుమతులను పొందినారు. అసలు సొసైటీ ఫీసిబిలిటి రిపోర్ట్ ప్రకారం కోపరేటివ్ శాఖకు చెందిన అదికారి సొసైటీ ఏర్పాటుకు సాధ్య సాద్యాలు లేవని నివేదిక ఇస్తే, అదే శాఖకు చెందిన అధికారులు అదే సొసైటీని రిజిస్టర్ చేసినారు. అక్రమంగా చేసిందే కాకుండా లేబర్ కాంట్రాక్ట్ సొసైటీలో సింగరేణి ఉద్యోగస్తుల భార్యలకు సభ్యత్వం ఇవ్వడమే కాకుండా ఎటువంటి ఎన్నికలను, మహా జనసభలను జరపకుండా వారికి వారె పదవులను పొందినట్టుగా అమాయక గిరిజనులతో సంతకాలను చేపించుకొని అక్రమంగా చెలామణి అవుతున్నారు. ఈ విషయాలు తెలిసిన అధికారులు కుడా ఏమి తెలియనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఈ యొక్క పాలకవర్గ సభ్యులు కోపరేటివ్ రుల్స్, టి జి ఎం డి సి నిబంధనలకు విరుద్ధంగా ఇతరులతో ఇసుక క్వారిలను నిర్వహించుకోవడానికి అగ్రిమెంట్లు చేసుకొని ఉన్నారు.గత సంవత్సరం జూలై నెలలో ఈసి ,సిఎఫ్ఓ,సిఎఫ్ఈ అనుమతులు వచ్చినప్పటికీ సొసైటీ సభ్యులకు తెలియకుండ పాలక వర్గం అక్రమంగా అగ్రిమెంట్లు చేసుకోవడం వలన వివాదాలు ఏర్పడి ఇప్పటివరకు ఇసుక తోలకాలను ప్రారంబించలేదు. పాలక వర్గం అసలు అనుమతులు రాలేదని తెలుపడం కొస మెరుపు. దీని వలన సుమారు 200 గిరిజనుల కుటుంబాలు గత సంవత్సరం కాలంగా వారి ఉపాధిని కోల్పొయినారు. ఇట్టి అక్రమాలపై ఆదివాసీ సేన, సొసైటీ సభ్యులు కోపరేటివ్ అధికారులకు పిర్యాదు చేయగా, సోమావారం విచారణకు వచ్చిన అధికారులు విచారణ చేసి, చర్యలు తీసుకోవాల్సి ఉండగా.. అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ పిర్యాదు చేసిన వారినే ఆధారాలు పట్టుకొని రమ్మని లేని యెడల మీ పిర్యాదులు చెల్లవు అంటూ తెలిపినారు. సొసైటీ సభ్యులు నిబంధనలను ఉల్లంఘన చేస్తే.. విచారణ జరిపి రిజిస్ట్రేషన్ రద్దు లేదా నిలుపుదల చేసే అధికారం ఉన్న అధికారులు, ఆ విధంగా అక్రమాలపై చర్యలు తీసుకోకుండా అక్రమాలకూ పాల్పడిన సొసైటీ పాలకవర్గానికి అండగా ఉంటూ, సొసైటీ వారు గతంలో జరిగిన తీర్మాన పుస్తకాలను సమర్పించవలసిందిగా నోటిసు ఇచ్చిన అధికారులు, వారిని నామమాత్రంగా విచారణకు పిలిచి, వారు ఎటువంటి సొసైటీ తీర్మాన పుస్తకాలను సమర్పించనప్పటికి వారి నుండి ఎటువంటి రాత పూర్వక సమాధానం తీసుకోకుండా, విచారణలో అసలు వారు హాజరైనట్టుగా ఎటువంటి రిపోర్ట్ పొందుపరచకుండా, సొసైటీ పాలక వర్గం తీర్మానాలు రాయలేదు అని తెలుపగా.. రాసుకొని రమ్మని తెలుపుతూ అక్రమాలకు చేదోడు వాదోడుగా ఉంటున్నారు. ఇట్టి విషయాన్ని ఆదివాసీ సేన సంబంధిత విచారణ అధికారిని ప్రశ్నించగా.. వారు తీర్మాన పుస్తకాలను తీసుకొని రావడం మర్చిపోయారు అని తెలుపుతూ.. అధికారులే వారికి అండ దండగా నిలుస్తున్నారు. పిర్యాదు చేసిన వారిని మాత్రం "పాలక వర్గం వారి భర్తలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నాయని తెలుపడం కాదు, వారి అపాయింట్మెంట్ లెటర్ నకల్లు మీరే మాకు సమర్పించాలి లేక పోతే మేము వెళ్లి సింగరేణి వారిని అడగాలా.. మాకు అంత అవసరం లేదు" అని ఆధారాలు మీరే సమర్పించాల్సిందిగా హుకుం జారి చేసి, పాలక వర్గంతో కూర్చొని మాట్లడుకొమ్మని ఉచిత సలహాలు ఇస్తున్నారు. ఇటువంటి అధికారులపై, పై అధికారులకు పిర్యాదుచేస్తామని సొసైటీ అక్రమాలపై పక్ష పాతం లేకుండా విచారణ జరిపాలని, ఉపాధి నష్టపోతున్న ఆదివాసులకు ఐటిడిఎ పిఓ, కలెక్టర్ దృష్టిసారించి న్యాయం చేయాలని లేని యెడల న్యాయస్థానాన్ని ఆశ్రస్తామని ఈ సందర్బంగా ఆదివాసి సేన తెలియజేసింది.

### విచారణ అధికారి వివరణ..



ఇసుక సొసైటీ పై వచ్చిన ఫిర్యాదు మేరకు సంబంధిత సొసైటీ డైరెక్టర్లకు నోటీసులు ఇచ్చాము. నోటీసుల ప్రకారం (09-09-2024)న నాడు సొసైటీ వారిని తీర్మాణాల రికార్డు పుస్తకాలతో పాటు సంబంధిత ఫైల్స్ విచారణకు తీసుకొని హాజరు కావాల్సిందిగా కోరడంమైనది. కానీ సొసైటీ వాళ్ళు ఎటువంటి తీర్మానాలు.. రికార్డుల పుస్తకాలు లేకుండా.. కేవలం విచారణకు హాజరై.. వెళ్ళిపోయారు. కాబట్టి సొసైటీ వారికి ఒకటి రెండు రోజులు గడువు ఇచ్చామని, విచారణలో భాగంగా పిర్యాదు దారుల వాంగ్మూలం మాత్రమే తీసుకోవడం జరిగిందని, ఆ వాంగ్మూలం లో ఎటువంటి అభియోగాలు తీసుకోలేదని, ఇంకా పూర్తి విచారణ జరగలేదని తెలియజేశారు.

## అధికారుల నిర్లక్ష్యానికి మూగజీవులు బలి



శేర్ లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హాఫిజ్ పెట్ ప్రేమ్ నగర్ సెప్టెంబర్10 సోమవారం( నిజం చెపుతాం న్యూస్ ) కొండాపూర్ డివిజన్ న్యూ హాఫిజ్ పెట్ ప్రేమ్ నగర్ గల్లీ నెంబర్.4 లో విద్యుత్తు ట్రాన్సుర్ఫ్మ ఉన్న ప్రదేశం ప్రమాదకరంగా మారింది ట్రాన్స్ఫార్మర్స్ చుట్టూ కంచ నిర్మించకుండా అలాగే వదిలేయడం వల్ల ఎన్నో మూగజీవులు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందుతున్నాయి కొన్ని రోజుల క్రితం విద్యుత్ షాక్ తో ఒక మేక కూడా చనిపోవడం జరిగింది ఇక్కడే ప్రతి సోమవారం వారంతపు అంగడి జరుగుతుంది స్కూలు పిల్లలు స్కూల్ బస్సులు మరియు జనంతో నిండా ఉంటుంది పక్కనే కొత్త ఇంటి నిర్మాణాలు జరుగుతున్నాయి ట్రాఫిక్ బాగా ఉంటుంది , గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్ఫారం పక్కన చెత్తాచెదారం వేయడం వల్ల వర్షం పడినప్పుడు వాసన ఘోరంగా ఉంటుందని ఆ ప్రదేశం నుంచి నడవాలంటేనే ఇబ్బందికరంగా ఉంటుందని ప్రజలు వాపోతున్నారు నిన్న కూడా ట్రాన్స్ఫార్మర్ దగ్గర విద్యుత్ షాక్ తో కోళ్లు చనిపోవడం జరిగింది రేపటి రోజు ఏదైనా హాని జరగకముందే జిహెచ్ఎంసి వాళ్లు మరియు విద్యుత్ అధికారులు తక్షణం స్పందించి ట్రాన్స్ఫార్మర్ చుట్టుపక్కల కంచ నిర్మించి తగు చర్యలు తీసుకోవాలని బస్తీ ప్రజలు కోరుతున్నారు ప్రతిక్షణం జనం తిరిగే ప్రదేశంలో ఈ రకంగా ఉండడం మంచిది కాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు

## రేపు తెలంగాణకు కేంద్ర బృందం..

- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన..
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి..



(నిజం న్యూస్) షాద్ నగర్ :తెలంగాణలో ఈ నెల 11న కేంద్ర బృందం పర్యటించనుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో అకాల వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని కేంద్ర బృందం అంచనా వేస్తుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ సలహాదారు, కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ కల్నల్ కీర్తి ప్రతాప్ సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల బృందం బుధవారం ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలు సహా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తుందన్నారు. ఈ బృందంలో ఆర్థిక , వ్యవసాయం, రోడ్లు, రహదారులు, గ్రామీణాభివృద్ధి, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ విభాగాలకు చెందిన అధికారులు కూడా ఉంటారని వివరించారు. కేంద్ర బృందం వరద ప్రభావిత ప్రాంతా ల్లో పర్యటించి బాధితులు, అధికారులతో చర్చిస్తుందని కిషన్ రెడ్డి తెలిపారు.

### చర్లపల్లి స్టేషన్‌కు రోడ్లు వేయాలంటూ రేవంత్‌కు లేఖ..

సికింద్రాబాద్, చర్లపల్లి రైల్వే టర్మినల్స్‌కు వెళ్లే రహదారుల విస్తరణకు సహకరించాలంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సీఎం రేవంత్‌కు లేఖ రాశారు. చర్లపల్లి రైల్వే టర్మినల్ పనులు దాదాపు పూర్తయ్యాయని పేర్కొంటూ, ప్రయాణికుల రాకపోకలకు కనీసం వంద అడుగుల రోడ్డు అవసరమని వివరించారు. కొత్త రైల్వే లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్‌తో పాటుగా లైన్ల విద్యుదీకరణ, 40కి పైగా స్టేషన్ల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. చర్లపల్లిలో రూ.415 కోట్లతో కొత్త రైల్వే టర్మినల్ నిర్మాణం వేగవంతంగా పూర్తవుతోందని, ప్రయాణికుల రాకపోకల కోసం 100 అడుగుల రోడ్డు నిర్మాణం అవసరముందని లేఖలో వివరించారు.సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను రూ.715 కోట్లతో వచ్చే ఏడాది చివరి నాటికల్లా అత్యాధునిక వసతులతో ప్రజలకు అంకితం చేయడానికి ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయని ఆయన తెలిపారు. రైల్వేస్టేషన్‌కు ప్రయాణికులు వచ్చి, పోయే మార్గాలు చాలా ఇరుకుగా ఉండటంతో, పీక్ అవర్స్‌లో తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయని, సమస్య పరిష్కారానికి సీఎం చొరవతీసుకోవాలని కిషన్‌రెడ్డి లేఖలో కోరారు..

## నిమజ్జన ఏర్పాట్లను వేగవంతం చేయండి.

### - ఎంపీడీవో శైలజా రెడ్డి.



మహేశ్వరం, సెప్టెంబర్ 10 నిజం, న్యూస్ ప్రతినిధి:నిమజ్జన ఏర్పాట్లను వేగవంతంగా పనులను పూర్తి చేయాలని ఎంపీడీవో శైలజా రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కేసి తండా, అమీర్పేట్ చెరువులను ఆమె సిఐ వెంకటేశ్వర్లు, ఎంపీ ఓ రవీందర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఆయా చెరువుల వద్ద పారిశు ద్య%శీ% , విద్యుత్ దీపాల పనులను చేపట్టాలని ఆమె పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనానికి చెరువుల వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. చెరువుల వద్ద పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాలను అమర్చనున్నట్లు ఆమె అన్నారు. అనంతరం కేసీ తండా ఆదర్శ పాఠశాలను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంధ్యానాయక్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


## ఐలమ్మ పోరాటం బావి తరాలకు స్ఫూర్తి.

### - టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కరోల్ల చంద్రయ్య ముదిరాజ్.



మహేశ్వరం, సెప్టెంబర్ 10 నిజం, న్యూస్ ప్రతినిధి:చాకలి ఐలమ్మ పోరాటం భావితరాలకు స్ఫూర్తి అని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, టిఆర్ఎస్ పార్టీ నాయకుడు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్ అన్నారు. మంగళవారం మహేశ్వరం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమికోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి నిర్మూలన కోసం చాకలి ఐలమ్మ ఎన్నో పోరాటాలు చేసిందని ఆయన గుర్తు చేశారు. నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన దీరవనిత చాకలి ఐలమ్మ అని ఆయన కొనియాడారు. బాంచన్ అనే బతుకుల నుండి విముక్తి కల్పించిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని దేశ దేశాలకు చాటిన చాకలి ఐలమ్మ అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన తెలిపారు. మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు విగ్రహాన్ని బహుకరిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు శంకర్, బజార్ కుమార్, మాజీ ఎంపిటిసి సుదర్శన్ యాదవ్, కాకి కుమార్, మునగపాటి నవీన్, గదగూటి జంగయ్య, కరోల్ల రాజేష్, కటికల శ్రీహరి, రవీందర్ నాయక్, కడమోని ప్రభాకర్, మాజీ సర్పంచ్ ఆనందం, మాజీ ఉపసర్పంచ్ కరోల్ల రాములు, సంజీవ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు



మహేశ్వరం, సెప్టెంబర్ 10 నిజం, న్యూస్ ప్రతినిధి: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొత్తపేట చౌరస్తాలో ఉన్న పివిటి మార్కెట్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కైరం కొండ ధనంజయ నేత, చిక్క మల్లికార్జున్ నేత ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధునికి వి యం హోం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బేర బాలకిషన్ (బాలన్న ).. సరూర్నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిని శంకర్ యాదవ్, గడ్డి అన్నారం డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జక్కుల శ్రీశైలం యాదవ్ తదితరులు హాజరై గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాయకులను పివిటి మార్కెట్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

# ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి



మాడ్గుల సెప్టెంబర్10 (నిజం చెపుతాం): భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని మాజీ జడ్పిటీసీ పగడాల రవితేజ,కాంగ్రేస్ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి,రజక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు.ఇర్విన్ లో మంగళవారం రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాంచన్ నీ కాళ్ళు మొక్కుతా అని బతుకుతున్న రోజుల్లో రజాకారులకు ఎదురు నిలిచి దొరల గుండెల్లో గుబులు లేపి దొరల గడీలను గడగడలాడించి భూస్వాముల గుండెల్లో సింహ స్వప్నమై పేదల గుండెల్లో పెన్నిధి అయి ప్రపంచానికి పోరాటపటిమ చూపిన తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మని అన్నారు.అణగారిన వర్గాల హక్కుల సాధనకు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో బహుజనులు ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బొడ్డు యాదయ్య,పగడాల కొండయ్య,పగడాల నరేష్, పగడాల వెంకట్ నారి,డా. వెంకటేష్, చెంగోలు నరేష్ బహుజన నాయకులు పాలకూర్ల శ్రీనివాస్ గౌడ్,గాదెమోని దళపతి గౌడ్,కొప్పు శ్రీను,గుండె వెంకటేష్ గౌడ్,ఎరుకలి శివ కుమార్ గౌడ్,హరీష్ రెడ్డి, కంచుకట్ల రాము,దామర్ల శ్రీను,శేఖర్, కొప్పుల శ్రీను అధిక సంఖ్యలో బహుజనులు పాల్గొని ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.

# చించోడు ఆరోగ్య మహిళా ప్రోగ్రామ్ను సందర్శించిన డాక్టర్ వి.విజయలక్ష్మి డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ



(నిజం న్యూస్ )షాద్ నగర్ఈ రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడులోజరుగుతున్న ఆరోగ్య మహిళా ప్రోగ్రామ్ను షాద్ నగర్ డిప్యూటీ డిఎంఎన్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి,సడన్ విజిట్ చేసి అక్కడ ఓ.పి రిజిస్టర్ ను పరిశీలించారు.తదుపరి పిహెచ్ సి వైద్య అధికారి డాక్టర్ స్రవంతి తో మాట్లాడుతూ ఆరోగ్య మహిళా ప్రోగ్రామ్ కు వచ్చిన మహిళలందరికీ వారికి కావలసిన పరీక్షలు అన్నీ చేయించాలని వారికి కావలసిన మందులు అన్ని అందజేయాలని తెలియచేశారు రెగ్యులర్ గా బి.పి మరియు షుగర్ పేషెంట్లు కు ఇచ్చే మందులు ఒక్క నెలకు సరిపడా మందులు ఇవ్వాలని చెప్పారు. తదుపరి ల్యాబ్ లో ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ శివతో మాట్లాడుతూ వైద్యాధికారి మహిళలకు రాసిన పరీక్షలు అందరి నుండి రక్త నమూన లుసేకరించి జిల్లా ఆసుపత్రి కొండాపూర్ టీ హబ్ కి పంపాలని చెప్పారు. ఫార్మసిస్టు ఉదయ్ కుమార్ తో మాట్లాడుతూ పి హెచ్ సి లో మందుల కొరత ఉన్నట్లయితే, వెంటనే జిల్లా ఫార్మస్ కి వెంటనే ఇండెంట్ పెట్టాలని తెలియజేశారు. ఈరోజు ఆరోగ్య మహిళా ప్రోగ్రాం లో మొత్తం ఓ.పి 65 మందికి పరీక్షించారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ శశిరేఖ...



గండిపేట్, సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం): గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిహెచ్ఎంసి కార్వాన్ నియోజకవర్గం సర్కిల్-13 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ సంబంధిత అధికారులకు ఆదేశించారు. కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని జియాగూడ, కార్వాన్లలో గణేష్ నిమజ్జనం కోసం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏర్పాట్లలో పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాలను కూడా ఏర్పాటు చేయాలని చెప్పారు. అంతేకాకుండా గణేష్ నిమజ్జనం కోసం వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిహెచ్ఎంసి ఈఈ వెంకట శేషయ్య తోపాటు జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కోమ్ము చెన్నకేశవులు

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 10కొమ్ము చెన్నకేశవులు మాదిగఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులుఈ సందర్భంగా మాట్లాడుతూభూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భాగమై, దొరల గుండెల్లో సింహాస్వప్నమై, నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరిస్తూ దొరలను గడీల నుంచి ఉరికించిన వీరవనిత, తెలంగాణ పౌరుషాన్ని, త్యాగాన్ని, పోరాటాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చి స్వరాష్ట్ర కాంక్షకు ఆయుస్సు పోసిన పోరాట యోధురాలు, తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మఅణిచివేతల స్వభావం కల్గిన నిజాం నిరంకుశ రజాకార్ల మూకలపై అణగారిన వర్గాల మహిళగా ఆమె చేసిన యుద్ధం,దున్నే వాడిదే భూమి,పండించిన పంటపై హక్కు మాదే నంటూ నడిపిన పోరాటం, చూపిన ధైర్యసాహసాలు, ఉద్యమించిన తీరును, ప్రదర్శించిన ధీరత్వము అంతా చారిత్రాత్మకం.అందుకే చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి, చైతన్య దీప్తి.. నేడు వారి 39వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ గారిని స్మరిస్తూ ఆమె నడిపిన పోరాటాన్ని చూపిన తెగువ గుర్తుచేస్తూ,ఐలమ్మ రూపాన్ని పరిచయం చేసి, వారి కోసం నినదించిన సంఘం ఎమ్మార్పీఎస్ లో ఉన్నందుకు గర్వపడుతూ ఐలమ్మకు ఘనంగా నివాళులుఅర్పిస్తున్నాం..ఈ కార్యక్రమంలో మీసాల నాగరాజు మాదిగ
ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మొలకలపల్లి పరుశరాముడు మాదిఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



# జర్నలిస్టులు ఎక్కడ...???


## - సమస్యలపై అవగాహన ఉండదు..
## - మూడవ తరగతి చదివిన వారు సైతం జర్నలిస్టులం అంటున్నారు..
## - నకిలీలతో శిథిలావస్థకు జర్నలిజం..

పటాన్ చెరు సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం)తెలంగాణలో అనేక మంది జర్నలిస్టులు ఉన్నారు... ప్రజా సమస్యలను ఎందుకు వెలికి తీయడం లేదు...??? జర్నలిస్టులపనే అది కదా...రెండు మూడు పత్రికలు ఛానెల్ లు మినహా మిగితా అనేక పత్రికల్లో ఛానెల్ లో అసలు ప్రజా సమస్యలె కనిపియ్యవు....మెజారిటీ పత్రికలు, ఛానెల్ లు అందులో వార్తలు చూస్తే శాలువా కప్పి సత్కరించారు,ప్రారంభించారు,పరామర్శించారు,ధన్యవాదాలు తెలిపారు,నియమించబడ్డారు, శుభాకాంక్షలు తెలిపారు, ఖండించారు,పూజలు చేశారు,కలిశారు అనే వార్తలు తప్ప ప్రజల సమస్యల మీద ఒక్క వార్త కనిపిస్తే ఒట్టు.... మరి అలాంటి వారు విలేకరిగా ఉండి ఉపయోగం దేనికోసం...??? మీ నియోజకవర్గాల్లో ఎన్ని సమస్యలు ఉన్నాయి తెలుసా..జాతీయ రహదారి రోడ్డు గుంతలమయం,మున్సిపాలిటీ పరిధిలో అనేక చోట్ల పైపులు లీకేజీ అయ్యి నీరు వృథాగా పోతున్నాయి, డ్రైనేజీ కాలువలు సరిగ్గా నిర్మించలేదు,కాలువలో ఎక్కడి చెత్త అక్కడే ఉంటుంది,చెరువు కట్ట నిర్మాణం పూర్తి కాలేదు,గ్రంథాలయం భవనం సరిగ్గా లేదు,సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తి కాలేదు,వాగులు చెక్ డ్యాంలు మరమత్తులు చేయలేదు, ప్రభుత్వ పాఠశాలలో బాత్రూం గతిలేదు,ప్లే గ్రౌండ్ సరిగ్గా లేదు,రోడ్లు గుంతలమయం ఇలాంటి ఎన్నో సమస్యలు ఎన్నో ఉన్నాయి. జర్నలిజంలో అహర్నిశలు సమస్యలను వెలుగు తీసే ప్రయత్నం చేసి ఎంతోమంది అసవులు భాషారు. ప్రస్తుతం దేశంలో మీడియా విప్లవం కొనసాగుతుంది. కానీ నాణ్యమైన వార్తలకు మాత్రం కొదవ ఏర్పడింది. ఈ జర్నలిజం విప్లవంలో నికారసైన జర్నలిస్టులు ఎందుకు మౌనం వహిస్తున్నారు. ఒకప్పటి ఇమ్రేజ్ పత్రిక నికారసైన జర్నలిస్టులకు అహర్నిశలు వెన్ను తట్టుతూనే ఉంటుంది. మరి ఈరోజు ఎవరు పడితే వారు జర్నలిస్టులం అంటూ ఓ విలువైన వ్యవస్థను శిథిలం చేస్తున్నారు. ఇకనైనా సీనియర్ జర్నలిస్టులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతో ఉంది.




# వాడవాడలా నవరాత్రోత్సవాలు





## - మండపాల్లో ప్రత్యేక పూజలు
## - పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ప్రముఖులు

పటాన్ చెరు సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం)వినాయక నవరాత్రోవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో గణపతి వివిధ రూపాల్లో దర్శనమిస్తున్నారు.శ్రీ వరసిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు.సాయంకాలం పూజానంతరం ప్రత్యేక దీపోత్సవం నిర్వహించారు. మహిళలు ప్రత్యేక భక్తి, శ్రద్ధలతో ఓంకార రూపం లో దీపాలు అమర్చి, దీపారాధన గావించారు.వినాయక మండపాల వద్దకుపటాన్ చెరు మాజీ జడ్పిటిసి గడీల శ్రీకాంత్ గౌడ్స్థానిక నాయకులతో కలిసి వెళ్లి గణపతి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని అదేవిధంగా ఇస్నాపూర్, ముత్తంగి, చిట్కుల్ గాని వరద నీటి నుంచి ప్రజలను కాపాడు దేవుడా.. రానున్న రోజుల్లో ప్రజలకు ఎలాంటి విపత్తులు రాకుండా చూడాలని ఆ గణపయ్యను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గడ్డం బాలమణి, మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ ధైర్య సాహసాలు భావితరాలకు స్ఫూర్తి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం) తెలంగాణ సాయుధ పోరాట వీరమహిళ చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలు భావితరాలకు స్ఫూర్తి అని మాజీ ఎమ్మెల్యే మైపాల్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంగళవారం పటాన్ చెరు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం లో ఐలమ్మ చూపిన తెగువ, ధైర్యసాహసాలు స్ఫూర్తిదాయకం అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని.. పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే జీఎంఆర్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు గతంలోనే శంకుస్థాపన చేయడం జరిగింది తెలిపారు. ఇందుకు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు



కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రజక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# వనవాసీ కళ్యాణ పరిషత్ కు వితరణ ఆదివాసీ విద్యార్థులకు భోజన ఏర్పాట్లు...

చర్ల, సెప్టెంబర్ 10(నిజంన్యూస్ ) చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థులకు జవ్వాది నరేంద్ర బాబు - సుజాత దంపతులు 50 కేజీల బియ్యం, పండ్లు, బిస్కట్స్, స్వీట్స్ లతో పాటు భోజనం ఏర్పాటు చేసారు. తన మనవరాలు పగడాల సంతోష్ - గీతాంజలి దంపతుల కుమార్తె ఆద్య జన్మదినం సందర్భంగా ఈ వితరణ అందచేసారు. మంగళవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో సీనియర్స్ ప్రెస్ క్లబ్ అద్యక్షుడు జవ్వాది మురళీకృష్ణ సంస్థ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ కు అందచేశారు. నరేంద్ర బాబు వితరణ పట్ల వనవాసీ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, కమిటి సభ్యులు కోరం సూర్యనారాయణ, తాటి పాపారావు, వేములపల్లి ప్రవీణ్, గోగికార్ రాం లక్ష్మణ్, గొంది ప్రసన్న ధన్యవాదములు తెలిపారు.



# గణేష్ నిమజ్జనం కోసం వాహనాలను ఏర్పాటు చేస్తాం: ఆర్టిఓ రవికుమార్



గండిపేట్, సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం): ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా గణేష్ నిమజ్జనం కోసం వాహనాలను ఏర్పాట్లను చేస్తున్నట్టు పశ్చిమ మండల ఆర్టీవో జి. రవికుమార్ తెలిపారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్వాన్ అసెంబ్లీ కన్వీనర్ గోపాల సంజయ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం పశ్చిమ మండల కార్యాలయం లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్టీవో రవికుమార్ మాట్లాడుతూ ఈ నెల 17న గణేష్ నిమజ్జనం కోసం, ప్రతి సంవత్సరం మాదిరిగానే గణేష్ మండప నిర్వాహకుల కోరిక మేరకు వాహనాలను ఏర్పాట్లను చేస్తున్నట్లు పేర్కొన్నారు. అందుకోసం 16వ తేదీన వాహనాలను గణేష్ మండప నిర్వాహకులకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వాహనాలను కేటాయిస్తున్నట్లు తెలిపారు. వాహనం కావలసినవారు 16వ తేదీన ఉదయం ఏడు గంటలకు వచ్చి టోకెన్లు తీసుకోవాలని వారు భాగ్యనగర్ ఉత్సవ సమితి సభ్యులకు తెలిపారు. ఎంవిఐ లు ఎస్. శ్రీనివాస్ రాజు, ఏ. వెంకట సురేష్, సి. శ్రీనివాసు, మహేష్, ఆనంద్ శ్యాం ప్రసాద్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చోరువాతో వరుద బాధ్యతగల కుటుంబానికి ఆర్థిక సాయం



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం చెప్పుతాం సెప్టెంబర్ 10 జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలంలోని కొడిచీర గ్రామానికి చెందిన సురేష్ అనే వ్యక్తి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మొండి వాగులో కొట్టుకుపోయి మరణించడం జరిగింది..విషయం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారి దృష్టికి తీసుకురాగా..ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించి స్థానిక మండల ఎమ్మార్వో, ఎస్సైలతో మాట్లాడి వివరాలు సేకరించి పై అధికారులకు పంపించారు..ప్రభుత్వం వరద బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం విడుదల చేసిన సందర్భంగా..ఈరోజు సురేష్ భార్య పోచవ్వకు డిప్యూటీ కలెక్టర్ 5 లక్షల రూపాయల చెక్కును అందించారు.

# వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ అవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10,( నిజం న్యూస్) రామాంతపూర్ డివిజన్,ధోబీ ఘాట్ రజక సంఘం వారు చాకలి ఐలమ్మ విగ్రహం ఎర్పాటు చేయాలని ఎమ్మెల్యే ను కొరగా తక్షణమే స్పందించి విగ్రహం ఎర్పాటు చెసారు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి చాకలి ఐలమ్మ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ: భూమికోసం బుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని తెలిపారు, ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ గంధం జొత్స్న నాగేశ్వరావు,బాబు యాదవ్ , రామసహాయం శ్రీనివాస్ రెడ్డి,సురం శంకర్ ,చాంద్ పాషా , జహంగీర్ , బోసాని పవన్ ,శంకర్ , మహేందర్ , మందపాటి శ్రీనివాస్ రెడ్డి ,మద్దురి శ్రీనివాస్ , మనీష్ ,ఆలే రమేష్ , రామచంద్రా చారీ,సాలార్ , మహేందర్, సాగర్ , కుర్న లక్ష్మి , మంజుల , లక్ష్మి , మారుతీ ,మున్న ఆపిల్ శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు,